ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 08.06.2025 | సంపుటి : 11 సంచిక : 320 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## రూ.500 నోట్లు రద్దుచేయం

**పుకార్లను కొట్టిపారేసిన కేంద్రం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** రూ.500 నోట్లు మరోసారి రద్దవుతాయంటూ సోషల్ మీడియాలో వదంతులు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో సామాన్యులు భయాందోళనకు గురవుతున్నారు. అయితే వచ్చే ఏడాది నాటికి రూ.500 నోటును రద్దు చేస్తారంటూ వచ్చిన వాదనలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. ప్రజల్లో మిగతా 2లో..





## సోనియాకు అస్వస్థత

**సిమ్లా ఆస్పత్రిలో చేరిక**

**సిమ్లా(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారం నాడు చేర్చారు. ప్రస్తుతం ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో సోనియాగాంధీ చేరిన విషయాన్ని మిగతా 2లో..



# మంత్రివర్గ విస్తరణకు కసరత్తు పూర్తి

### నేడో రేపో ప్రమాణం

- ప్రక్రియకు అధిష్టానం నుంచి గ్రీన్‌సిగ్నల్
- రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు
- ముగ్గురు లేదా నలుగురు ప్రమాణం
- ఏయే వర్గాలకు ఛాన్స్ దక్కేది సస్పెన్స్

**కేబినెట్‌లో మాదిగ సామాజికవర్గానికి అవకాశమివ్వండి** సీఎంను కలిసిన ఎమ్మెల్యేలు 3లో

**హైదరాబాద్(జనంసాక్షి):**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరగనుందని సమాచారం. మంత్రివర్గం లో కొత్త గా ముగ్గురికి చోటు- దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షీ నటరా జన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీని యర్ నేతలు తమకు అవకాశం మిగతా 2లో..



# ఆ ఎన్నికలు మ్యాచ్‌ఫిక్సింగ్

### మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది
### గెలుపు కోసం భాజపా అడ్డదారులు
### రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** మహారాష్ట్రలో భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కమలం పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని ఆరోపించారు. ప్రజాస్వామ్య రిగ్గింగ్‌కు ఆ ఎన్నికలు ఓ ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. బిహార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం అవుతుందని విమర్శించారు. దీనిపై భాజపా కౌంటర్ ఇచ్చింది. ఎన్నికల్లో అక్రమాలు ఎలా..? అంటూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ సుదీర్ఘ పోస్టు పెట్టారు. "ప్రజాస్వామ్య రిగ్గింగ్‌కు 2024లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు ఒక ఉదాహరణ. ఎన్నికల కమిషన్ నియామకం, నకిలీ ఓటర్ల నమోదు, పోలింగ్‌లో అవకతవకలు, ఆధారాలను దాయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. భాజపా ఎందుకు అలా ప్రవర్తించిందో అర్థం చేసుకోవడం పెద్దకష్టం కాదు. మిగతా 2లో..

**రాహుల్ ఆరోపణలు నిరాధారం: ఈసీ** 2లో

# ట్రంప్‌పై బాంబుపేల్చిన మస్క్

### సెక్స్ కుంభకోణం ఫైళ్లలో అమెరికా అధ్యక్షుడి పేరు ఉందంటూ పోస్టు
### ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు • ఆ వెంటనే ట్విట్ తొలగింపు



- తన కొత్త పార్టీ 'ది అమెరికా పార్టీ'గా ప్రకటన
- 80 శాతం మద్దతు పలికిన 'ఎక్' యూజర్లు

**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య బంధం బీటలు వారిన సంగతి తెలిసిందే. ఒకరిపై మరొకరు బహిరంగంగా విమర్శలు చేసుకున్నారు. ఇంకా వీరు మళ్లీ కలుస్తారా..? అనే స్థాయిలో ఆ వ్యాఖ్యలు ఉన్నాయి. ఇలాంటి సమయంలో ట్రంప్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ పెట్టిన పోస్టును మస్క్ తాజాగా తొలగించారు. అతిపెద్ద బాంబు పేల్చాల్సిన సమయం మిగతా 2లో..

**మస్క్ గురించి ఆలోచించట్లేదు: ట్రంప్** 2లో

## ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

**ఐదుగురు మావోయిస్టులు మృతి**

**చర్ల(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం గత కొన్ని రోజులుగా కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్‌లో జరుగుతున్న ఆపరేషన్‌లో మూడో రోజు మరో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీహైడ్రేషన్, పాముకాటు, తేనెటీగలు దాడి చేయడంతో కొందరు జవాన్లకు అస్వస్థత కలిగింది. గాలింపు సమయంలో మరికొందరు జవాన్లకు గాయాలయ్యాయి. గత మూడు రోజులుగా నేషనల్ పార్క్ లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆపరేషన్ మిగతా 2లో..





## కాళేశ్వరం విచారణను ఎదుర్కొంటా

- కమిషన్ ముందు వాస్తవాలు ఉంచుతా
- ఈ విషయంలో ఎవ్వరికీ భయపడేది లేదు
- రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ విషప్రచారం
- కాళేశ్వరంపై తప్పడు ప్రచారాల గందరగోళం
- నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన ఘనత కేసీఆర్‌ది
- హరీశ్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతానని కాళేశ్వరం కమిషన్ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్‌కు తాము భయపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డికి ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ ముందు వాస్తవాలను ఉంచుతామని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తామని తెలిపారు. బీజేపీకి ఎన్‌డీఎస్ఏ జేబు సంస్థలా మారిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం మిగతా 2లో..

## భవిష్యత్ గ్రీన్‌పవర్‌దే..

- 2030 నాటికి 20 వేల మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యం
- గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఇప్పటికే రూ. లక్ష కోట్ల పెట్టుబడికి ఎంవోయూలు
- పెరుగుతున్న డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**కర్నూలు(జనంసాక్షి):** భవిష్యత్తు అంతా గ్రీన్ పవర్ దే, ఆ మేరకు తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యరంగంగా గుర్తించి, ప్రణాళికలతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పిన్నాపురం గ్రామంలో గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం ఆయన స్థానికంగా మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి సంబంధించి రూ.లక్ష కోట్లు జరిగాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ రాష్ట్రం 20 25 న్యూ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చింది, 2029 - 30 నాటికి తెలంగాణ రాష్ట్రంలో 200 గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు వీడియో గాని దృష్టిలో పెట్టుకొని వివిధ మార్గాల్లో విద్యుత్ ఉత్పత్తికి అవకాశాలను అన్వేషిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిగులు విద్యుత్ దిశగా ముందుకు పోతుందని తెలిపారు. ఈ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అవసరం, ఉత్పత్తి పెరగాలంటే విద్యుత్తు సరఫరా పుష్కలంగా ఉండాలి, ఉత్పత్తులు పెరిగితే ఉపాధితో పాటు రాష్ట్ర జీడీపీ పెరుగుతుంది ఇదంతా ఒక చక్రంలా తిరుగుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతోంది కేవలం బొగ్గు ఆధారంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఖర్చు పెరగడంతో పాటు, కాలుష్యం పెరిగి వాతావరణ సవాతుల్యం దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో ప్రపంచం మొత్తం గ్రీన్ పవర్ వైపు పరుగులు మిగతా 2లో..

## ఈటల చెప్పింది అబద్ధం

- నేనే కమిషన్‌కు అన్నీ వివరిస్తా
- కావాలనే వివాదంలోకి లాగే యత్నం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- సుమోటోగా కమిషన్ ముందు హాజరవుతానని వెల్లడి



**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల అబద్ధాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని.. మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పాల్సిన అవసరమేంటి? ఈటల ఆనాలోచితంగా వాంగ్మూలం ఇచ్చారా? అలాంటి పరిస్థితులు వచ్చాయా? తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మిగతా 2లో..

## పాక్ కాళ్ల బేరానికి..

**'సింధు ఒప్పందం'పై వేడుకోలు**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కొన్నేళ్లుగా పాకిస్తాన్‌ను ఆర్థిక సంక్షోభం వెంటాడుతోంది. దీనికితోడు ఇటీవల భారత్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడుల అనంతరం ఆ దేశాన్ని మరిన్ని సమస్యలు చుట్టుముట్టాయి. ఈ ఉగ్రదాడి మిగతా 2లో..

## ఎన్డీఎస్ఏ నివేదికను ఎలా తప్పుపడతారు?

- బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు
- ఏపీ ప్రభుత్వం కేంద్రానికి డిపిఆర్ ఇచ్చింది
- సీఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్(జనంసాక్షి):** బనకచర్లప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశా రు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకో లేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జలవనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలం గాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలం గాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర మిగతా 2లో..

## 400 డ్రోన్లు, 40 క్షిపణులు..

## ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా



**కీవ్(జనంసాక్షి):** ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడికి దిగింది. ఏకంగా 400 డ్రోన్లు, 40 క్షిపణులను ప్రయోగించి, అతిపెద్ద దాడికి పాల్పడింది. ఈ దాడి దేశమంతటినీ ప్రభావితం చేసిందని, లెక్కలేనంత మంది గాయపడ్డారని, వందలాదిమంది శిథిలాల కింద చిక్కుకున్నారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రకటించారు. రష్యాకు చెందిన వ్యూహాత్మక క్రూయిజ్ క్షిపణి వాహక నౌకలను లక్ష్యంగా చేసుకుని, ఉక్రెయిన్ 'ఆపరేషన్ స్పైడర్‌వెబ్'ను నిర్వహించిన దరిమిలా, రష్యా తాజాగా ఉక్రెయిన్‌పై భీకరదాడి చేసింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారం 'ఎక్స్'లో 'ఈరోజు, మన దేశంలోని వివిధ ప్రాంతాలు, నగరాల్లో రెస్క్యూ ఆపరేషన్‌తో పాటు అత్యవసర కార్యకలాపాలు రోజంతా కొనసాగాయి. రష్యన్లు 400కు మించిన డ్రోన్లు, 40కిపైగా క్షిపణులను ప్రయోగించారు. ఈ దాడుల్లో 80 మంది గాయపడ్డారు. కొందరు ఇప్పటికీ శిథిలాల కింద విలవిలలాడుతున్నారు. ప్రపంచంలోని కొందరు ఇటువంటి దాడులను ఖండించరు. పుతిన్ ఈ కోవకు చెందిన వ్యక్తి. యుద్ధం కొనసాగిస్తూనే ఉన్నారు' అని పేర్కొన్నారు.

**ఐదురోజులపాటు వానలు** వాతావరణ శాఖ చల్లటి కబురు 2లో

## తీగ లాగితే డొంక కదులుతోంది



**యూట్యూబర్ల గూఢచర్యం వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పాకిస్థాన్‌కు గూఢచర్యం కేసులో యూట్యూబర్ జస్బీర్ సింగ్‌ను పంజాబ్ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా అధికారులు అతడిని విచారించి కీలక విషయాలు రాబట్టారు. గూఢచర్య నెట్‌వర్క్‌కు సూత్రధారి అయిన పాక్‌కు చెందిన మాజీ పోలీసు అధికారి గురించి జస్బీర్ పోలీసులకు తెలిపాడు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నాసిర్ ధిల్లాన్ పాక్‌కు చెందిన మాజీ సబ్ ఇన్‌స్పెక్టర్. ఇతడు గూఢచర్యం వ్యవహారాల్లో సూత్రధారిగా ఉన్నాడు. మిగతా 2లో..

### రైతుల ప్రయోజనాలు కాపాడేది

## కేవలం భారాసానే



- తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కేసీఆర్ శ్రీరామరక్ష
- కాంగ్రెస్, బీజేపీలు జల దోపిడీలపై మాట్లాడరు: కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
08.06.2025

## భవిష్యత్ అంతా గ్రీన్‌పవర్‌దే..

పెడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అన్ని దేశాలు సోలార్ తో పాటు విండ్, థర్మల్, అప్పుడు స్టోరేజ్, ఫ్లోటింగ్ సోలార్, హైడ్రోజన్ పవర్ వంటి మార్గాల ద్వారా విద్యుత్పత్తిని ప్రోత్సహిస్తూ ముందుకు పోతున్నాయని తెలిపారు.గ్రీన్ కో పవర్ ప్రాజెక్టు సందర్శనలో భాగంగా భాగంగా డిప్యూటీ సీఎం ప్రాజెక్ట్ సైట్‌పై హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. క్లోజ్డ్-లూప్ పంప్డ్ స్టోరేజ్ సిస్టమ్‌కు సంబంధించిన ఎగువన మరియు కింది రిజర్వాయర్లు, పవర్‌హౌస్ కాంప్లెక్స్, ఆధునిక సబ్ స్టేషన్ వంటి కీలక మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, జెన్ కో సీఎండీ హరీశ్, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈటల చెప్పింది అబద్ధం

మభ్యపెట్టలేరు. కాళేశ్వరంపై సబ్ కమిటీ- ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదు. వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తాను. నేను సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్తాను. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చాం. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే తెలంగాణ ప్రభుత్వం కమిషన్ వేసిందని తుమ్మల స్పష్టం చేశారు.ఈటల రాజేందర్ చేసిన ప్రకటన అవాస్తవమని.. కమిషన్ ముందు అబద్దాలు చెప్పాల్సిన అవసరం ఏంటని.. ప్రశ్నించారు. ఈటెల తన వాంగ్మూలాన్ని అనాలోచితంగా ఇచ్చారా లేక ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయా అని అడిగారు.తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని పేర్కొన్నారు. తాను సుమోటోగా కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తానని మంత్రి తెలిపారు. కాళేశ్వరంపై సబ్‌కమిటీ- ఎప్పుడూ నివేదిక ఇవ్వలేదని.. అందుకు సంబంధించిన వివరాలన్నీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ప్రాణహితపై మాత్రమే స్టేటస్ రిపోర్టు ఇచ్చామని.. పెండింగ్ ప్రాజెక్టులపై మాత్రమే కమిషన్ వేశారని పేర్కొన్నారు.కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఈటెల పొంతనలేని సమాధానం ఇచ్చారని, ఆయన చెప్పిన సబ్ కమిటీ-.. కాళేశ్వరం కోసం వేసింది కాదన్నారు. కాళేశ్వరంకు శాంక్షన్ ఇచ్చిన తర్వాత పెండింగ్ ప్రాజెక్టుల కోసం వేసిన సబ్ కమిటీ- అదని తుమ్మల క్లారిటీ- ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రాణహిత, దేవాదుల, కాంతలపల్లి, తుపాకుల గూడెం పనుల కోసం సబ్ కమిటీ- వేశారని మంత్రి తుమ్మల అప్పటి బీఆర్ఎస్ పాలనా సమయంలో జరిగిన విషయాల్ని గుర్తు చేసుకున్నారు. ఆ సబ్ కమిటీ కాళేశ్వరం బ్యారేజీలపై ఎలాంటి నివేదిక ఇవ్వలేదని.. కాళేశ్వరం నిర్మాణానికి సబ్ కమిటీ- ఆమోదం తెలిపిందనడం అబద్ధమని మంత్రి చెప్పారు. కాళేశ్వరం కేబినెట్ ఆమోదం పొందలేదని మంత్రి తుమ్మల తేల్చిచెప్పారు.

## ఎన్డీఎస్ఏ నివేదిక ఎలా తప్పుపడతారు?

ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ- వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు.ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

## డ్రగ్స్ కట్టడికి తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో కఠిన చర్యలు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో డ్రగ్స్ కట్టడికి యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. వివిధ కేసుల్లో నిందితుల నుంచి సేకరించిన వాంగ్మూలాల ఆధారంగా గోవాలోని పారా కేంద్రంగా ఎక్కువగా డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు గుర్తించిన పోలీసులు.. స్థానిక పోలీసులతో కలిసి సంయుక్తంగా ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 50 మంది నైజీరియన్లు డ్రగ్స్ దందా సాగిస్తున్నట్లు ఆధారాలు సేకరించారు. డ్రగ్స్ అమ్మకం ద్వారా వచ్చిన నగదును మనీలాండరింగ్ రూపంలో విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ఫలితాలు

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠంఆధ్వర్యంలో ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహించిన పది, ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఏప్రిల్‌లో నిర్వహించిన ఈ పరీక్షల ఫలితాలను అధికారులు శనివారం విడుదల చేశారు.ఏప్రిల్ 20 నుంచి 26వరకు ఈ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. విద్యార్థులు తమ అడ్మిషన్ నంబర్/రోల్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలు పొందొచ్చు.

## ఐదురోజులపాటు వానలు

**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో వర్షాలు కురిశాయి. ప్రస్తుతం వర్షాలు ముఖం చాటేయడంతో.. మళ్లీ ఎండలు దంచికొడు తున్నాయి. భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర ఇంటీ-రియర్ కర్నాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర వరకు సగటు- సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ద్రోణి బలపడిందని పేర్కొంది. ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో సగుట సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉంది. అన్ని జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. సోమవారం నాడు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కా జిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

# మంత్రివర్గ విస్తరణకు కసరత్తు పూర్తి

కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు-, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు- చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు- దక్కే అవకాశం ఉందని,అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు- తెలుస్తోంది. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గంలో కచ్చితంగా చోటు ఇవ్వాల్సిందేనని కొందరు నేతలు పట్టుబడుతున్నట్టు సమాచారం. ఈరోజు రాత్రికి లేదా రేపు ఉదయానికి మంత్రివర్గంలోకి తీసుకునేవారి పేర్లపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహ ణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు సమాచారం ఇచ్చి నట్లు- తెలుస్తోంది. రేపు నాలుగైదు ముహూర్తాలు ఖరారు చేసినట్లు- సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పేర్లు నిర్ధరణ అయ్యాక.. ఏ ముహూర్తంలో ప్రమాణస్వీకారం ఉంటుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు.

## ఆ ఎన్నికలు మ్యాచ్‌ఫిక్సింగ్

రిగ్గింగ్ అనేది మ్యాచ్ ఫిక్సింగ్ లాంటిది. మోసం చేసే పార్టీ ఆటలో గెలవొచ్చు. కానీ అలాంటి గెలుపు వ్యవస్థలను దెబ్బతీస్తుంది. ఎన్నికల ఫలితాలపై ప్రజల విశ్వాసాన్ని నాశనం చేస్తుంది. ప్రజలంతా ఆధారాలను గమనించి సమాధానాల కోసం డిమాండ్ చేయాలి. ఎందుకంటే మహారాష్ట్ర తర్వాత బిహార్ ఎన్నికలు ఉన్నాయి. ఆ తర్వాత భాజపాకు ఓటమి భయం ఎక్కడుంటుందో అక్కడ ఇవే పునరావృతం అవుతాయి. మ్యాచ్‌ఫిక్సింగ్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విషం లాంటివి" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.ఇవే అంశాలను ఆయన ఓ జాతీయ మీడియా కాలమ్‌లో ప్రస్తావించారు. ఈ ఆరోపణలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈసీ చాలాసార్లు వివరంగా చెప్పినా.. రాహుల్ గాంధీ మళ్లీ దేశంలోని వ్యవస్థలను బూచిగా చూపే పనిలో ఉన్నారని మండిపడింది. మహారాష్ట్ర శాసనసభకు 288 సీట్లు ఉన్నాయి. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో భాజపా, శివసేన(శిండే), ఎన్‌సీపీ(అజిత్ పవార్) కూటమి 235 సీట్లు గెల్చుకుంది. ఒక్క కమలం పార్టీకే 132 స్థానాలు దక్కాయి. మరోవైపు ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.

## రాహుల్ ఆరోపణలు నిరాధారం:ఈసీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. రాహుల్ వాదనలు నిరాధారమని, చట్ట నియమాలకు అవమానమని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ 2024 డిసెంబర్ 24న కాంగ్రెస్‌కు పంపిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తడం ద్వారా ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టంపై అగౌరవానికి సంకేతం మాత్రమే కాకుండా, వారి సొంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధుల ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఇది ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరాశ పరుస్తుంది. ఓటర్ల నుంచి ఏదైనా ప్రతికూల నిర్ణయం తర్వాత ఇలా చెప్పడం ద్వారా ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం అని పేర్కొంది. గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఇదే తరహాలో త్వరలో బిహార్‌లో జరుగనున్న ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరుగుతుందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన తన ఎక్స్‌లో షేర్ చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుందన్నారు. ఐదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని రాహుల్ పేర్కొన్నారు.

# కాళేశ్వరం విచారణను ఎదుర్కొంటా




ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీ-ఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీ-ఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే. తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహిత-చేవెళ్ల నీటి నిల్వ సామర్థం కేవలం 11 టీ-ఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థం 141 టీ-ఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు- కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు. అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు- ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు- పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700 కోట్లు- మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం అని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్..

కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. గడిచిన రెండు రోజుల్లో మావోయిస్టు అగ్రనేతలు సుధాకర్, భాస్కర్ మృతి చెందారు. సుధాకర్‌పై రూ.కోటి, భాస్కర్‌పై రూ.25లక్షల రివార్డ్ ఉంది. ప్రస్తుతం ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని భద్రతా బలగాలు వెల్లడించాయి.80 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న నేషనల్ పార్క్ అటవీ ప్రాంతాన్ని మావోయిస్టులు తమకు సురక్షిత ప్రాంతంగా భావించారు. ఈ విస్తీర్ణంలో ఒక్క పోలీస్ స్టేషన్ గానీ.. క్యాంప్ గానీ లేదు. దాన్ని మావోయిస్టులు అవకాశంగా తీసుకుని ఇక్కడ స్థావరం ఏర్పాటు చేసుకున్నారు. నిఘా వర్గాల పక్కా సమాచారంతో పోలీసులు ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు సమాచారం. ఈ ఆపరేషన్‌లో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా దళాలు పాల్గొన్నాయి.కర్రెగుట్టల నుంచి మొదలుకొని అబూజ్‌మడ్ పర్వతాలతోపాటు నేషన ల్ పార్కులో అణువణువూ జల్లెడ పడుతుం డటంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.

## పాక్ కాళ్ల బేరానికి..

వెనుక పాకిస్తాన్ హస్తం ఉందంటూ, భారత్ సింధు జలాల ఒప్పందాన్ని (ఐడబ్ల్యూటీ)నిలిపివేయాలని నిర్ణయించింది. దీంతో దిక్కుతోచని స్థితిలో పడిన పాకిస్తాన్ కాళ్లబేరానికి వచ్చి, భారత్‌కు ఈ విషయమై పునరాలోచించాలని కోరుతూ లేఖ రాసింది.ఇప్పటికే పాకిస్తాన్ నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో, భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపివేతపై నిర్ణయం తీసుకోవడంతో పాకిస్తాన్ మరింత ఆందోళనకు లోనయ్యింది. వెంటనే తేరుకున్న ఆ దేశ జల వనరుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా తాజాగా ఐడబ్ల్యూటీని పునరుద్ధరించాలని కోరుతూ, భారత జల్ శక్తి మంత్రిత్వ శాఖకు నాలుగు లేఖలు రాశారు. వీటిని విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) పరిశీలనకు పంపినట్లు జల్ శక్తి మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి.ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి ఉండలేవని, రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని పాకిస్తాన్‌కు భారతదేశం ఇప్పటికే స్పష్టం చేసింది. ఐడబ్ల్యూటీని పరస్పర నమ్మకం, స్నేహబంధం మేరకు రూపొందించినప్పటికీ, పాకిస్తాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ద్వారా ఈ స్ఫూర్తికి వ్యతిరేకంగా వ్యవహరించిందని భారత్ పేర్కొంది. భారత్ తన జాతీయ భద్రతా అధికారాన్ని ప్రయోగిస్తూ.. ఇస్లామాబాద్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ముగించే వరకు ఈ ఒప్పందం నిలిపివేయనున్నట్లు స్పష్టం చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ నిర్ణయాన్ని ఆమోదించింది.

### తీగ లాగితే డొంక కదులుతోంది

ప్రస్తుతం యూట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తున్న ధిల్లాన్‌కు ఐఎస్ఐతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఐఎస్ఐ అధికారులకు జస్బీర్‌ను పరిచయం చేసింది ధిల్లానే. పాక్‌కు గూఢచర్యం కేసులో ఇటీవల అరెస్టయిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా తో కలిసి 10 రోజులు లాహోర్‌లో ఉన్నట్లు జస్బీర్ విచారణలో పేర్కొన్నాడు. ఆ సమయంలో ధిల్లాన్ భారత్ యూట్యూబర్లను పాక్ రాయబార కార్యాలయ అధికారి ఎహసాన్ ఉర్ రహీం అలియాస్ డానిష్‌కు పరిచయం చేశాడు. అక్కడ డానిష్ గూఢచర్యం గురించి వారికి

# ట్రంప్‌పై బాంబుపేల్చిన మస్క్

ఆసన్నమైందంటూ కొన్నిగంటల క్రితం మస్క్ పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే. అందులో సెక్స్ కుంభకోణంలో నిందితుడైన ఎప్‌స్టైన్‌కు సంబంధించిన దర్యాప్తు ఫైళ్లలో ట్రంప్ పేరు కూడా ఉందని ఆరోపిం చారు. అందువల్లే దర్యాప్తులో వెల్లడైన విషయాలను ఇప్పటివరకు బహిరంగంగా బయటపెట్టలేదని విమర్శించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో దీనికి సంబంధించిన నిజానిజాలు బయటపడతాయన్నారు. అది తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ పోస్టును ఆయన తొలగించారు. వారిద్దరి మధ్య సంధికి ఇదొక సూచిక అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదిలా ఉంటే.. ట్రంప్‌తో శాంతి కుదుర్చుకోవాలని మస్క్‌ను అమెరికన్ ఫండ్ మేనేజర్ బిల్ అక్‌మాన్ కోరారు. ఈ ఇద్దరికి మద్దతుగా మాట్లాడిన ఆయన.. మనం విడిగా ఉండటం కంటే కలిసి ఉంటేనే బలంగా ఉంటామని పోస్ట్ పెట్టారు.

**మస్క్ కొత్త పార్టీ**

మస్క్ అమెరికాలో కొత్త రాజకీయ పార్టీ పెట్టబోతున్నారు. ఇటీవల మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారం 'ఎక్స్'లో యూఎస్‌లో కొత్త రాజకీయ పార్టీ కోసం పిలుపునిచ్చారు. అగ్రరాజ్యంలో కొత్త పార్టీకి సమయం ఆసన్నమయ్యిందా? అని మస్క్ 'ఎక్స్' యూజర్లను అడిగారు. దీనికి వచ్చిన ఆసక్తికర ఫలితాలను తాజాగా ఆయన వెల్లడించారు.మస్క్ తెలిపిన వివరాల ప్రకారం అమెరికాలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు 80 శాతం మంది యూజర్లు మద్దతు పలికారు. ఈ ఫలి తాల వెల్లడి తరువాత మస్క్ తన రాజకీయ పార్టీకి 'ది అమెరికా పార్టీ' అని పేరు పెడుతున్నట్లు తెలిపారు.

### మస్క్ గురించి ఆలోచించట్లేదు

**ట్రంప్ వ్యాఖ్యలు**

వాషింగ్టన్(జనంసాక్షి): డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ ఒకరు రాజకీయ వేత్త. మరొకరు వ్యాపార వేత్త. నిన్నమొన్నటి వరకు వాళ్లిద్దరూ ఆప్తమిత్రులు. కానీ ఇప్పుడు బద్ధ శత్రువులు.ట్రంప్ ఏ ముహూర్తాన బిగ్ బ్యూటిఫుల్ బిల్ తెచ్చారో నాటి నుంచి వాళ్లిద్దరి మధ్య సఖ్యత దెబ్బ తింది. ఒకరంటే ఒకరికి పడటం లేదు. ఆ పిచ్చోడితో నేను మాట్లాడేంది అని ట్రంప్ అంటుంటే.. జెఫ్రీ ఎప్స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరు కూడా ఉందంటూ మస్క్ బాంబు పేల్చారు. సంబంధిత ఆధారాల్ని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కొద్ది సేపటికే ఆ ట్వీట్‌ను డిలీట్ చేశారు. ఈ క్రమంలో ట్రంప్‌తో మస్క్ రాజీకి సిద్ధమయ్యారనే ప్రచారం జోరందుకుంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఢీ అంటే ఢీ అంటున్న టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ వెనక్కి తగ్గారా? ట్రంప్‌తో రాజీకి రెడీ అయ్యారా?. అంటే అవుననే అనిపిస్తున్నాయి మస్క్ చర్యలు.జెఫ్రీ ఎప్స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేసిన ఫైల్స్‌ను మస్క్ డిలీట్ చేశారు. జెఫ్రీ ఎప్స్టీన్ ఫైల్స్‌లో తన పేరు ఉండడం వల్లే ఆ డాక్యుమెంట్‌ను ట్రంప్ బహిర్గతం చేయడం లేదంటూ మొన్న సంచలన వ్యాఖ్యలు చేసిన మస్క్ కొద్ది సేపటిక్రితం ఆ పోస్టును డిలీట్ చేశారు. దీంతో మస్క్ వెనక్కి తగ్గారనే ప్రచారం మొదలైంది.టెస్లాలో భారీ నష్టాలు, స్పేస్ ఎక్స్‌లో ప్రాజెక్ట్‌లపై ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో ట్రంప్‌తో విభేదాల విషయంలో మస్క్ ఆలోచనలో పడ్డారనే వార్తలు వినిపిస్తున్నాయి. అంతకుముందు నేను లేకపోతే డొనాల్డ్ ట్రంప్ రెండో దఫా అమెరికాకు అధ్యక్షుడు అయ్యే వారు కాదు. కొత్త పార్టీ పెడతానంటూ మస్క్ చేసిన వ్యాఖ్యలపై ట్రంప్ స్పందించారు.మస్క్ చేసిన వ్యాఖ్యల్ని ఏబీసీ మీడియా ప్రతినిధులు ట్రంప్ వద్ద ప్రస్తావించారు. మీపై మస్క్ ఆరోపణలు గుప్పిస్తున్నారు కదా. మీరు మాట్లాడే ప్రయత్నం చేయడం లేదా? అన్న ప్రశ్నకు ట్రంప్ స్పందించారు. మీరు మాట్లాడేది ఆ పిచ్చోడి గురించేనా. ప్రత్యేకంగానే కాదు. అసలు మాట్లాడేందుకే నేనే ఇష్టపడడం లేదు. ఒకవేళ మస్క్ నాతో మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నా.. అందుకు నేను సుముఖంగా లేనన్నారు.ఈ క్రమంలో మస్క్- ట్రంప్ వార్ ఎటుకి దారి తీస్తుందోనని రాజకీయ వేత్తలు ఉత్కంఠగా ఎదురు చూస్తుంటే.. ఇన్వెస్టర్లు మాత్రం ట్రంప్,మస్క్‌లు మళ్లీ ఏం కొంపముంచుతారోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రైతుల ప్రయోజనాలు కాపాడేది భారాసానే

వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టు-ను ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు. గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్‌ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు. అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రి-టైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు- నష్టం జరిగితే ఎన్‌డీఎస్‌ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమిషన్ల కక్కుర్తితో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టు-కొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టు-కొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ- సంస్థ ఎన్‌డీఎస్‌ఏ నివేదికను తిరస్కరి స్తున్నా మని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాల యాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అం దరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు.

## రూ.500 నోట్లు రద్దుచేయం

నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు దీనిపై స్పష్టత ఇచ్చింది.2026 మార్చి నుంచి రూ.500 నోట్లను దశలవారీగా రద్దు చేస్తామని పేర్కొంటూ గత కొన్ని రోజులుగా యూట్యూబ్లో ఓ వీడియో వైరల్ కావడంతో కరెన్సీ నోట్ల భవిష్యత్తుపై భయాందోళనలు మొదలయ్యాయి. క్యాపిటల్ టీవీ అనే ఛానెల్లో అప్లోడ్ చేసిన 12 నిమిషాల నిడివిగల ఈ వీడియో జూన్ 2 నుంచి ఐదు లక్షలకు పైగా వ్యూస్ సాధించింది.ఈ నేపథ్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (%ూ×దీ%) ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈ వాదనలపై స్పందించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అటువంటి ప్రకటన చేయలేదు. ప్రజలు ఎటువంటి తప్పుడు సమాచారానికి గురికావద్దని భారత ప్రభుత్వ అధికారిక ఫ్యాక్ట్ చెకింగ్ ఏజెన్సీ సూచించింది. 'రూ.500 నోట్లను రద్దు చేయలేదు. చట్టబద్ధంగానే ఉన్నాయి. వార్తలను నమ్మి.. షేర్ చేసే ముందు అధికారిక సోర్స్‌లను ఎప్పటికప్పుడు సందర్శించి నిర్ధారించుకోండి' అని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పీఐబీ పోస్ట్ పేర్కొంది.

## సోనియాకు అస్వస్థత

సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రిన్సిపల్ అడ్వైజర్ నరేష్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్టు- చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్ఐ పరీక్షలు జరిపినట్టు- తెలుస్తోంది. 78 ఏళ్ల సోనియాగాంధీ చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లా నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కనిపించారు.

# నగరంలో కొత్తగా 65వేల ఆటోలకు అనుమతి



- ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు చోటు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, జూన్7 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభా కారణంగా వాహనాల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. దీంతో వాయు కాలుష్యం నుంచి నగరాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పెట్రోల్, డీజిల్ లేని 65 వేల కొత్త త్రీ వీలర్ ఆటో రిక్షాలకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలో కొంతకాలంగా కొత్త ఆటో రిక్షాలకు పరిమితి ఉంది. అయితే కొత్త ఆటో రిక్షాలకు పరిమిట్లు ఇవ్వడానికి లేదు. దీంతో ఆ పరిమితిని సడలిస్తూ జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ లోపల పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 263 విడుదల చేసింది. నగరంలో జనాభా అపారమైన పెరుగుదల కారణంగా ఆటో రిక్షా పర్మిట్లకు డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ వాహనాలకు సంబంధించిన ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్ చేసి వాటి ఇంజిన్ను ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ లాగా మార్చుకోవడానికి 25 వేల వాహనాలకు అనుమతి ఇచ్చింది. అయితే ఇప్పటివరకు ఉన్న డీజిల్, పెట్రోల్ ఆటో రిక్షాల ట్రాన్స్‌ఫర్, డీజిల్, పెట్రోల్తో నడిచే కొత్త ఆటో రిక్షాలకు ఓఆర్ఆర్ పరిధిలో అనుమతించబడవని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. డిమాండ్ కు తగ్గట్లుగా ప్రజా రవాణాను మెరుగు పరుస్తూనే నగర కాలుష్యాన్ని తగ్గించవచ్చు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాలతో 65 వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఓఆర్ఆర్ లోపల కొత్త ఆటోలకు పరిమిత సంఖ్యలో అనుమతిస్తూ రవాణాశాఖ ఆదేశాలు జారీ చేసిందని, ఈ మేరకు ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటోలకు అనుమతిస్తూ జీవో 263 విడుదల చేసినట్లు-గా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఓఆర్ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్, 10 వేల ఎల్పీజీ ఆటోలకు అనుమతిస్తున్నామని వివరించారు. 10 వేల సీఎన్జీ ఆటోలకు అనుమతిస్తున్నామని వెల్లడించారు. 25 వేల డీజిల్, పెట్రోల్ ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్ చేయడానికి అనుమతిస్తు ఇస్తున్నట్లు- తెలిపారు. 25 వేల ఆటోలను ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీలుగా మార్చడానికి అనుమతిచ్చామన్నారు.

# ఎఐజి ఆస్పత్రిలో స్వల్ప అగ్నిప్రమాదం

- అంబులెన్స్‌లో మంటలు చెలరేగి దగ్ధం



**హైదరాబాద్, జూన్ 7 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు. రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే మంటలు ఎలా వచ్చాయనే దానిపై ఆస్పత్రి సిబ్బందితో పాటు- ఫైర్ సిబ్బంది కూడా విచారణకు ఆదేశించారు. ఇదే ఆస్పత్రిలో గత కొద్దిరోజులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించేందుకు బీఆర్ఎస్‌కు చెందిన రాజకీయ నేతలు ఆస్పత్రికి వచ్చి వెళ్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఉదయం ఆస్పత్రికి వచ్చి మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు. మాగంటి గోపీనాథ్‌కు అందుతున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వచ్చి వెళ్లిన కాసేపటికే అగ్నిప్రమాదం చోటు చేసుకోవడం సంచలనంగా మారింది. మాగంటిని పరామర్శించేందుకు బీఆర్ఎస్ నేతలతో పాటు- కాంగ్రెస్ నేతలు కూడా ఆస్పత్రికి వస్తున్నారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. అయితే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉంది. అపస్మారస్థితిలో ఉన్న ఎమ్మెల్యేకు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందజేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆయనకు ఛాతినొప్పి రావడంతో కుటు-ంబసభ్యులు వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు సీపీఆర్ చేశారు. ఆ తరువాత వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందజేస్తున్నారు. నిన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడా ఆస్పత్రికి వచ్చి ఎమ్మెల్యే కుటుంబసభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.



# మాకూ కేబినేట్‌లో చోటివ్వండి

- సిఎంను కోరిన మాదిగ ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, జూన్7 (జనంసాక్షి) :** మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశంకల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని కోరారు. వీరు ఇంతకు ముందే ఢిల్లీలో ఏఐసీసీ నేతలను కూడా కలిసి మంత్రివర్గంలో ఎస్సీ మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని విన్నవించారు. అనంతరం ఆ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు తిరిగివచ్చి సీఎం రేవంత్‌రెడ్డిని కూడా కలిసి ఇదే అంశంపై విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉన్నారు.

# బీజాపూర్ పోలీస్ కస్టడీలోని మావోయిస్టు నాయకుల్ని కోర్టులో హాజరు పర్చాలి

- మావోయిస్టు మరణాలపై సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ చేపట్టాలి
- వామపక్ష పార్టీల డిమాండ్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** చత్తీష్‌ఘడ్ రాష్ట్రంలో కొనసాగుతున్న మావోయిస్టు అగ్రనాయకుల హత్యలు అత్యంత అమానుషంగా కొనసాగుతున్నాయి. బీజాపూర్ పోలీస్ కస్టడీలోని నాయకుల్ని ఒక్కొక్కర్ని కాల్చిచంపి, ఎన్‌కౌంటర్స్‌గా ప్రకటిస్తున్నారు. 2004 నాటి శాంతి చర్చల ప్రతినిధి సుధాకర్‌తోపాటు, సురేష్ తదితర ఐదుగురి మరణం అనేక ప్రశ్నల్ని లేవనెత్తుతున్నది. అంతేగాకుండా పది, ఇరవై మంది నాయకులు ఇంకా వాళ్ళ కస్టడీలో ఉన్నట్లు, వారందరినీ కూడా ఇదే రీతిలో కాల్చిచంపి ఎన్‌కౌంటర్ మరణాలుగా ప్రకటించే అవకాశం కన్పడుతున్నది. ఈ నేపథ్యంలో బీజాపూర్ పోలీస్ కస్టడీలో ఉన్నవారందర్నీ వెంటనే కోర్టుకు అప్పగించాలని, సుధాకర్, సురేష్ తదితరుల హత్యలపై సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపి వేసి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయమైన మఖ్దూం భవన్‌లో వామపక్ష పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సమావేశంలో పశ్య పద్మ (సిపిఐ) అధ్యక్షత వహించగా, సిపియం నుండి అబ్బాస్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ నుండి వేములపల్లి వెంకట్రామయ్య, కె. గోవర్ధన్, యంసిపిఐ(యు) నుండి వనం సుధాకర్, ఎస్‌యుసిఐ (సి) నుండి తేజ, ఆర్ఎస్‌పి నుండి జానకి రాములు పాల్గొన్నారు.

# జనంసాక్షి దినపత్రిక సంపాదకులు రహమాన్‌పై కేసు ఎత్తివేయాలి

- పెద్ద ధన్వాడ రైతులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలి
- పాలమూరు అధ్యయన వేదిక డిమాండ్

**హైదరాబాద్ (జనంసాక్షి) :** జనం సాక్షి దినపత్రిక సంపాదకులు రహమాన్‌పై కేసు ఎత్తివేయాలని, పెద్ద ధన్వాడ రైతులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని పాలమూరు అధ్యయన వేదిక డిమాండ్ చేసింది. కన్వీనర్ ఎం.రాఘవాచారి శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో రాజోలు మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటు కోసం 2023 లో అప్పటి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని, అప్పటి నుండి అక్కడి 12 గ్రామాల రైతులు, ప్రజలు ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేయ వద్దని అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులను కలిసి ప్రాతినిధ్యం చేశారని, సరియైన న్యాయం కోసం శాంతియుతంగా నిరసన దీక్షలు చేపట్టారని గుర్తు చేశారు. అప్పటికే ఇథనాల్ కంపెనీల ఏర్పాటుకు వ్యతిరేకంగా చిత్తనూరు, దిలావర్ పూర్ గ్రామాల్లో జరుగుతున్న ఉద్యమాలను పరిశీలించి వచ్చారని, చిత్తనూరు కంపెనీ వల్ల పెరిగిన కాలుష్య పరిస్థితిని అర్థం చేసుకున్నారని తెలిపారు. కంపెనీ రద్దు చేయకపోతే తాము, తమ పిల్లలు భవిష్యత్తు కోల్పోవాల్సి వస్తుందని ఆందోళనకు గురయ్యారని, దీక్ష శిబిరాన్ని సందర్శించిన అధికార రాజకీయ ప్రతినిధులు రైతుల కు విశ్వాసం కల్పించి కంపెనీ రాదు రానివ్వమని చెప్పారని, ఈ వార్తలను, రైతుల ఆందోళనను జనం సాక్షి సంపాదకులుగా రహమాన్ రాశారని, ఆయన ఆ ప్రాంతవాసి అని, ప్రస్తుతం పత్రిక నిర్వాహణ రీత్యా హైదరాబాద్‌లో ఆయన నివాసమని, పోలీసులు సీనియర్ జర్నలిస్టు రహమాన్ పై కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామని తెలిపారు. నిజానికి పెద్ద ధన్వాడ పరిసర గ్రామాల ప్రజలు, రైతులు ఇక తమ ప్రాంతంలో కంపెనీ ఏర్పాటు జరగదని ప్రశాంతంగా ఉన్నారు. ఇంతలో కంపెనీ వారు ఉరుము లేకుండా పిడుగు పడిన రీతిలో ఏకంగా అనేక ఏర్పాట్లు ప్రారంభం చేశారు. సమీప గ్రామాల పెద్ద మనుషులు కంపెనీ రాదన్నారు కదా ఈ ఏర్పాట్లు ఏమిటని అడిగితే అక్కడ ఉన్న బౌన్సర్‌లు బెదిరించారని తెలిపారు. ఈ విషయం తెలిసిన ప్రజలు కంపెనీకి వ్యతిరేకంగా వచ్చారని, అపుడు బౌన్సర్ లు ప్రజల మీద దాడికి పాల్పడ్డారని, మరియమ్మ అనే మహిళ తీవ్రంగా గాయపడ్డారని, ఈ పరిస్థితి ప్రజలను ఆగ్రహానికి గురి చేసిందని, పోలీసులు జోక్యం చేసుకొని కేసు నమోదు చేశారని తెలిపారు. కొంతమందిని నిర్బంధం లోకి తీసుకుని రిమాండ్ విధిస్తూ జైలు కు పంపించారని, కంపెనీ ఏర్పాటుకు యాజమాన్యం రాక పోయినా, బౌన్సర్ లతో దాడి కి దిగక పోయినా ఈ ఘటన జరిగేది కాదు. పోలీసులు కేసు నమోదు చేయవలసిన స్థాయి తీవ్రమైన విషయం కూడా కాదు. రైతులకు కంపెనీతో వైరుధ్యం ఉంది కానీ పోలీసులతో కాదని పేర్కొన్నారు.

కృష్ణా తుంగభద్ర నదుల మధ్య ఉన్న గద్వాల జిల్లా ప్రజలు ముఖ్యంగా ఆర్డీఎస్ కాలువ కింద రైతులు ఆ కాలువ నీరు రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణ వచ్చి పదకొండు ఏండ్లు గడిచినా ఆర్డీఎస్ కట్ట ను బాగు చేయలేదని, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు సుంకేసుల కట్టను వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి భారీ ప్రాజెక్టుగా నిర్మించారని, ఈ చర్య రైతులకు ఎన్నో బాధలు మిగిలాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు ఉన్న కాలువను ఎందుకు పట్టించుకోవడం లేదని, ఎందుకు మనవాటా ఆర్ డీ ఎస్ నీరు తీసుకు రాలేదని రైతులు అనేక ఉద్యమాలు చేస్తున్నారని, నీళ్ల అడిగితే ఇవ్వకుండా ప్రాణాలు తీసే కాలుష్య కారక కంపెనీలు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని రైతులు అడుగుతున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలు, నాయకులు చివరకు ప్రభుత్వాలు సొంత ప్రయోజనాల కోసం ప్రజల భవిష్యత్తును బలి చేస్తున్నారని తెలిపారు. ఈ 75 సంవత్సరాల కాలంలో జిల్లా భూములకు నీరు ఇచ్చి రైతుల రక్షణకు, పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకో లేదు. జిల్లారైతుల భూములను వివిధ వ్యాపారాలతో డబ్బు పోగు చేసుకున్న మాఫియాలు కొనుగోలు చేస్తున్నారు. భూములు కాపాడు కోవడం రైతులకు చాలా కష్టం అయింది. ఈ పరిస్థితుల్లో కంపెనీ లు అన్నా, అభివృద్ధి అన్నా రైతులు భయపడి పోతున్నారని, మహబూబ్ నగర్ జిల్లాను ఎందుకు ఇలా ప్రయోగశాలగా మార్చుకుని ప్రజా జీవితంతో ఆడుకుంటున్నారో ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్ద ధన్వాడ తదితర పన్నెండు గ్రామాల రైతుల మీద నమోదు చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇథనాల్ కంపెనీల ఏర్పాటు మానుకోవాలని, ఆర్డీఎస్ కాలువ చివరి భూముల దాకా సాగునీరు ఇవ్వాలి. కట్టను సుంకేసుల వలె ఆధునిక ప్రాజెక్టు గా నిర్మించాలని, జిల్లాలో ఎక్కడ ఇథనాల్ కంపెనీ లు ఏర్పాటు చేసినా రైతులు పోరాటాలు చేస్తారు అని ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

# త్యాగానికి ప్రతిరూపం బక్రీద్ పండుగ

- షేక్ జహంగీర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం భక్తిశ్రద్ధల మధ్య బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈదుగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ బక్రీద్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమితి మాజీ వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ వక్ఫ్ ఆస్తుల రక్షణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్ కు ప్రత్యేక శుభాకాంక్షలు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రంజాన్ పండుగ తర్వాత వచ్చే అతిపెద్ద పండుగగా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని ఈ పండుగ త్యాగానికి ప్రతిరూపకంగా ప్రవక్త ఆదేశం ప్రకారం ముస్లింలు ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ఈ పండుగ కుర్బానీ పేద ప్రజలకు ఆహారం అందిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ బక్రీద్ పండుగ సందర్భంగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# నేటినుంచి చేప ప్రసాదం మందు పంపిణీ

- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు




**హైదరాబాద్, జూన్7 (జనంసాక్షి) :** బత్తిన సోదరుల ఆధ్వర్యంలో నేటి నుంచి చేప మందును పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మృగశిరకార్తె సందర్భంగా ఈ కర్యక్రమం ఏటా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం, సోమవారం రెండురోజుల పాటు ఈ మందును పంపిణీ చేసేందుకు భారీగా ఏర్పాట్లు- చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి చేప ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు 32 కౌంటర్లను ఏర్పాటు చేశారు. మృగశిర కార్తె సందర్భంగా ఉబ్బసం వ్యాధిగ్రస్తుల కోసం ప్రతి యేటా బత్తిని కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించే చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించేందుకు జిహెచ్ఎంసి, మత్యశాఖ, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ తదితర శాఖ ల అధికారులు సమన్వయంతో చేప మందు కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు- పూర్తిచేశారు. చేపమందు కోసం వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే అస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేప మందు కోసం లక్షలాది గా తరలివచ్చే అవకాశం ఉన్నందున లా అండ్ ఆర్డర్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. చేప మందు పంపిణీ కోసం లక్షన్నర చేప పిల్లలను అందుబాటులో ఉంచనున్నట్లు- మత్యశాఖ అధికారులు పేర్కొన్నారు.అయితే, ఐదు లక్షల మంది చేపమందు చేసుకునేందుకు రావచ్చని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు- చేస్తున్నట్లు- బత్తిన సోదరులు,అధికారవర్గాలు పేర్కొంటున్నారు. వందలాది మంది ఉత్తర భారతీయులు చేప మందు కోసం 2 రోజుల ముందుగానే ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుని, చేపమందు కోసం ఏర్పాటు- చేసిన షెడ్లలో సేద తీరుతున్నారు. దీంతో వివిధ స్వచ్ఛంధ సంస్థలు ఇతర రాష్ట్రాల నుండి చేప మందు కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు తరలివచ్చిన అస్తమా రోగులు, వారి సహాయకులకు భోజన సదుపాయం కల్పిస్తున్నాయి. మొత్తం 32 కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి సన్నాహాలు చేస్తుండగా, మహిళలు, పురుషులకు వేర్వేరుగా క్యూ లైన్‌లు ఏర్పాటు- చేసి, వృద్దులు, వికలాంగులు, చిన్నారులతో పాటు- విఐపిలకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి ఏర్పాట్లు- చేస్తున్నారు. చేపమందు పంపిణీ సందర్భంగా ప్రజల సౌకర్యార్ధం మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు- చేయడంతో పాటు పారిశుద్ధ నిర్వహణ కోసం 3 షిఫ్టుల్లో 300 మంది పారిశుద్ధ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి షిఫ్టుకు 100 మంది పారిశుధ్య సిబ్బందితో నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించనుండగా, జలమండలి అ ధికారులు లక్షలాది మంచినీటి ప్యాకెట్ల పంపిణీ కోసం ఏర్పాట్లు చేశారు. అన్ని ప్రధాన ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు.

# అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల





**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఐవీఎఫ్ రంగారెడ్డి జిల్లా మహిళ విభాగ్ ఆధ్వర్యంలో మనికొండ మర్రిచెట్టు దగ్గర ఐవీఎఫ్ రంగారెడ్డి జిల్లా మహిళ విభాగ్ అధ్యక్షురాలు బండ సంయుక్త గారి ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఐవీఎఫ్ ప్రధమ మహిళ ఉప్పల స్వప్న ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం గొప్పది అని ఆయన అన్నారు. అన్నప్రసాద వితరణ ద్వారా అనేక మందికి ఆకలి తీర్చిన వారిని అవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ మహిళా విభాగ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ అనూష, కోశాధికారి శ్వేత, అడిషనల్ జనరల్ సెక్రెటరీ లావణ్య, మాధురి, చవత, స్వప్న, కటకం శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజుల, అర్చన, జూబ్లీ హిల్స్ ఐవీఎఫ్ మహిళ విభాగ్ అధ్యక్షురాలు స్వాతి, చింతల రజినీకాంత్ గుప్త, లోకేష్, శ్రీనివాస్ ఆర్య వైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం

- ఆదాయం కోసం సర్కార్ ఆమోదం

**హైదరాబాద్, జూన్7 (జనంసాక్షి) :** రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు-, స్థలాలు విక్రయంపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ఫ్లాట్లు బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈనెల 20వ తేదీ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు- చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయి, పాక్షికంగా పూర్తయిన అపార్ట్ మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు, ఖాళీ స్థలాలు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, మంచి అందుబాటులో ఉండే సరసమైన ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు, ఫ్లాట్లు కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతంవిజ్ఞప్తి చేశారు.


# మద్యం మత్తులో విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నకారు

- ఇద్దరు వ్యక్తులు స్పాట్‌లోనే మృతి

**హైదరాబాద్, జూన్7 (జనంసాక్షి) :** మద్యం మత్తులో విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదులాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ..సైనిక్‌పురికి చెందిన వర్షిత్, కుంట్లూరుకు చెందిన భార్గవ్ యాదవ్, ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ప్రవీణ్, వైజాగ్‌కు చెందిన దినేష్ మిత్రులు. వీరు ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనులు చేస్తున్నారు. శుక్రవారం ఎదులాబాద్ సమీపంలోని విహారి ఫామ్‌హౌస్‌లో విందు ఏర్పాటుచేసుకొని మరింత ఆహార పదార్థాల కోసం అర్ధరాత్రి సమయంలో నలుగురు ప్రయాణిస్తున్న కారు ఎదులాబాద్ నుండి మాదారం క్రాస్ వద్ద విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో వర్షిత్, భార్గవ్ యాదవ్ అక్కడికక్కడే మృతి చెందగా కారు నడుపుతున్న ప్రవీణ్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నామోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పరుశురాం తెలిపారు.

# రైతు జీవితాన్ని పద్యములో నిక్షిప్తం చేసిన కవి

*తెలుగు కవితా భాషలో ఉదయించిన అనేక శైలులలో, ఆత్మీయతను, అనుభూతి వేదనను వ్యక్తీకరించే ప్రధానమైన ధోరణి రైతు కవిత్వం. ఇది కాలం గడిచినా మారని చారిత్రిక వాస్తవాన్ని ప్రతిబింబిస్తుంది. పాలకులు మారినా, రాజకీయాలు పరిణామాలవైపు సాగినా, రైతు జీవితం మాత్రం శ్రమ-వేదనల సమాహారంగా మిగిలిపోతూనే ఉంది. రైతు కవిత్వం అంటే కేవలం పల్లె జీవిత చిత్రణ మాత్రమే కాదు. అది వ్యవసాయ ఆధారిత జీవన విధానాల్లోని మార్పులను, రైతు మనోగతాన్ని ప్రతిబింబిస్తుంది.ఈ ప్రక్రియను తెలుగులో "గోప కవిత్వం" అంటారు. ఆంగ్ల సాహిత్యంలో దీనికి సమానమైన పదంగా "Pastoral Poetry".*




తెలుగు సాహిత్యంలో రైతు జీవనాన్ని ఆత్మీయంగా, వేదనాత్మకంగా చిత్రించే "గోప కవిత్వం" ఒక విశిష్ట శైలి. ఇది రైతు జీవితంలోని శ్రమ, సంఘర్షణ, సామాజిక చైతన్యం, మరియు ప్రకృతితో మమేకమైన జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ ధోరణి ఆంగ్ల సాహిత్యంలో "%ఖుర్‌శీఖ్రీ రాశీవ్‌తీఎ%"కి సమానం. తెలుగు కవితా చరిత్రలో గోప కవిత్వానికి ఆద్యుడిగా దువ్వూరి రామిరెడ్డి "కర్షక కవి"గా పేరు పొందగా, గంగుల సాయిరెడ్డి తన "కాపు బిడ్డ" కావ్యంతో రైతు జీవన చిత్రణకు కొత్త ఒరవడిని సృష్టించారు. ఈ వ్యాసం సాయిరెడ్డి జీవితం, రచనలు, మరియు తెలంగాణ రైతు కవిత్వంలో ఆయన స్థానాన్ని విశ్లేషిస్తుంది.

**జీవన నేపథ్యం**

గంగుల సాయిరెడ్డి 1890 జూన్ 8న జనగామ జిల్లా జీడికల్లు గ్రామంలో జన్మించారు. బాల్యంలో రామచంద్రగూడెం గ్రామంలో దత్తతకు వెళ్లారు. ఆయన తల్లిదండ్రులు రామక్క, శివారెడ్డి. పల్లె జీవితం ఆయన రచనా శైలిని గాఢంగా ప్రభావితం చేసింది. చిన్నతనంలోనే రామాయణం, భారతం, రామదాసు కీర్తనలు, రాకమచర్ల వెంకటదాసు రచనలపై ఆసక్తి కలిగిన ఆయన, కవిత్వంతో పాటు సామాజిక సేవలోనూ నిమగ్నమయ్యారు.

1916 నుండి 1926 వరకు ఆలేరు, పెంబర్తి, కొలనుపాకలో వీధి బడులు స్థాపించి విద్యా సేవలు అందించారు. 1936-1939 మధ్య భువనగిరి, నెల్లుట్ల, గుమ్మడివెల్లిలో వసతి గృహాలు ఏర్పాటు చేశారు. 1956-1957లో జీడికల్లు శ్రీరామచంద్ర ఆలయంలో మేనేజర్‌గా, సంస్కృత పాఠశాల కార్యదర్శిగా సేవలందించారు. హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంలో గ్రామీణ కార్యక్రమాల సలహాదారుగా సామాజిక చైతన్యానికి వేదిక కల్పించారు. ఆయుర్వేదం, పశు వైద్యంలో ఉచిత సేవలు అందించి, "ప్రకృతి వైద్యాచార్య", "పశువైద్య ప్రవీణ" బిరుదులు పొందారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన ఆయన, రైతు సంక్షేమం కోసం రచనలు, ఉద్యమాల ద్వారా కృషి చేశారు. 1975 సెప్టెంబర్ 4న ఆయన మరణించారు.

**కాపు బిడ్డ: రైతు జీవన గాథ**

సాయిరెడ్డి రచనల్లో "కాపు బిడ్డ" (1937) ప్రముఖ పద్య కావ్యం. ఈ కావ్యంలో ఉత్పలమాల, ఆటవెలది, తేటగీతి ఛందస్సులతో సుమారు 150 పద్యాలు ఉన్నాయి. రైతు జీవన శైలి, కుటుంబం, పనిముట్లు, పంటలు, ప్రకృతి సౌందర్యం, సామాజిక జీవనం, ఆహార నియమాలు, అతిథి సత్కారాలు వంటి అంశాలను ఆవిష్కరించారు. ఈ కావ్యం రైతు కష్టాలు, సుఖదుఃఖాలు, సామాజిక సంఘర్షణలను సమన్వయంగా చిత్రించింది.

**ఒక పద్యంలో ఆయన ఇలా రాశారు:**

సీ. మండు వేసవి యేండ మంటలో గ్రాగుచు
బూనిన పని సేయు మౌనలెవ్వరు?
వానలో నానుచు వణుకుచు హేముని
చలియందు దున్నడి సాధులెవరు?
రాళ్ళల్లో నడివిలో రాతిరంబమున
తడబాటు లేనట్టి తపస్సులెవరు?
తక్రి యద చేయుడి గుఖ శిలపైన
వెతలేక నోరుగిన వేత్తలెవరు?
తే. గీ. కష్టసుఖము నొక రీతిగా గడుపువారు
శత్రుమిత్రు సమానముగా సైచు వారు
సైరికు దప్పనంతటిని శామతులె వరు?
కాన చేమోడ్చి వారినే గౌరవింతు

ఈ పద్యంలో రైతు మండుటెండలో, వానలో, చలిలో శ్రమించి, కష్టసుఖాలను సమానంగా భరిస్తూ, త్యాగశీల జీవనాన్ని గడిపే విధానాన్ని కవి కీర్తించారు. కావ్యం సాంప్రదాయ శైలిలో లక్ష్మీ, నాగలి, గొడ్డలిని స్తుతిస్తూ ప్రారంభమవుతుంది. నల్గొండ యాస, పోతన పద్య ధోరణులు, "వేచకామందనం", "మించా" వంటి నానుడులు, "పచ్చ జొన్న గటుక", "గిరిదాదారు" వంటి స్థానిక పదాలు ఈ కావ్యంలో కనిపిస్తాయి. రైతు జీవితంలోని చీడపీడల నుండి దళారుల దోపిడీ వరకు అన్ని అంశాలను కవి ఎండగట్టారు.

**ఇతర రచనలు**

సాయిరెడ్డి రచనలు రైతు కవిత్వానికి పరిమితం కాలేదు. "తెలుగు పలుకు" (1950, నాలుగు భాగాలు) బాలలకు అక్షరాభ్యాసం, సరళ వాక్య నిర్మాణ శిక్షణ కోసం రూపొందింది. "వర్షాయోగం" (1960) వ్యవసాయ జీవితంలో రుతుపవనాల ప్రభావాన్ని గణిత శాస్త్రంతో అనుసంధానం చేసింది. "గణిత రహస్యం" రైతులకు గణితాన్ని సరళంగా వివరిస్తుంది. "జర్పకుంటి మహాత్మ్యం" (1948) స్థానిక ధార్మిక చరిత్రను పద్య రూపంలో చిత్రించింది. "మా ఊరు" (1959) పల్లె బాల్య భావాలను, "ఆరోగ్య రహస్యం" ఆయుర్వేద చికిత్సను, "మజపాన నిరోధ పద్యములు" సామాజిక సందేశాలను అందించాయి. "వయోజనుల విద్యా వాచకాలు" విద్యా వ్యాప్తికి దోహదపడ్డాయి.

**సాహిత్య చరిత్రలో స్థానం**

"కాపు బిడ్డ" కావ్యం తెలంగాణ రైతు జీవన స్ఫూర్తిని కవిత్వ రూపంలో నిక్షిప్తం చేసింది. సురవరం ప్రతాపరెడ్డి "గోల్కొండ" సంచికలో ఈ కావ్యాన్ని మధ్యయుగ కవుల శైలితో పోల్చారు. గాడిచర్ల సర్వోత్తమరావు దీనిని "రాతి గుండెలను కరిగించే కావ్యం"గా కీర్తించారు. కట్టమంచి రామలింగారెడ్డి "మిక్కిలి ఆనందించాను" అని ప్రశంసించారు. సుంకిరెడ్డి నారాయణరెడ్డి పునర్ముద్రణల ద్వారా ఈ రచనలను వెలుగులోకి తెచ్చారు. అమ్మంగి వేణుగోపాల్ తాత్పర్యాత్మక వివరణ, సంగిశెట్టి శ్రీనివాస్ వ్యాసం ఈ కావ్యానికి సాహిత్య చరిత్రలో స్థానం కల్పించాయి. పొన్నాల లక్ష్మయ్య (తెలంగాణ యూనివర్సిటీ, 2012), వెంకటరమణ మూడేనేని (కాకతీయ విశ్వవిద్యాలయం, 2015), శివకుమార్ పాకనాటి (ఉస్మానియా యూనివర్సిటీ, 2018) వంటి పరిశోధకులు రైతు కవిత్వంపై చేసిన అధ్యయనాలు సాయిరెడ్డి సాహిత్యానికి మరింత గుర్తింపు తెచ్చాయి.

గంగుల సాయిరెడ్డి "కాపు బిడ్డ" ద్వారా తెలంగాణ రైతు జీవితాన్ని, వారి కష్టనష్టాలను, సామాజిక సంఘర్షణలను పద్య రూపంలో అమర్చారు. ఆయన రచనలు కవిత్వంతో పాటు విద్య, వైద్యం, సామాజిక చైతన్యం, ఉద్యమాల ద్వారా రైతు సంక్షేమానికి అంకితమయ్యాయి. తెలంగాణ సాహిత్యంలో రైతు గళాన్ని సజీవంగా నిలిపిన సాయిరెడ్డి కవిత్వం, ఆధునిక కవులకు స్ఫూర్తిదాయకం.



**డా. ఐ. చిదానందం**
తెలుగు అధ్యాపకులు,
వెల్దండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ
చరవాణి: 8801444335

---

## సంక్షోభంలో భారత
# ఆర్థిక వ్యవస్థ-సవాళ్లు




భారత ఆర్థికవ్యవస్థ కష్ట- నష్టాలతో కొట్టుమిట్టాడుతోంది. ఎగుమతుల మందగమనం, కార్పొరేట్ లాభాల పతనం, రూపాయి విలువ గణనీయమైన క్షీణత ఈ ఆర్థిక సంక్షోభానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ఆర్థికవేత్తలు ఈ పేలవమైన పనితీరుకు ఎగుమతుల స్తబ్దత, కొత్త ఉపాధి అవకాశాల కొరతను కారణాలుగా చెబుతున్నారు. 2025 ఆర్థిక సంవత్సరం లో భారత కార్పొరేట్ సంస్థల లాభాలు 9.9 శాతం తగ్గాయి. ఇది గత నాలుగేళ్లలో అత్యంత తీవ్రమైన పతనంగా కనిపిస్తుంది. ఖర్చులను తగ్గించేం దుకు కంపెనీలు ఎన్ని ప్రయత్నాలు చేసినా, లాభాల రేటు క్షీణతను నిలువరించలేకపోయాయి.ఇటీవల "ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ " నివేదిక ప్రకారం, దిగ్గజ కంపెనీలు కూడా 6.2 శాతం కంటే ఎక్కువ అమ్మకాల వృద్ధిని సాధించలేకపోయాయి.

3,035 కంపెనీలు, బ్యాంకులు, ఆర్థిక సంస్థల సగటు వృద్ధిరేటు 2025 ఆర్థిక సంవత్సరంలో కేవలం 4.9 శాతంగా నమోదైంది. ఇది ఇటీవలి సంవత్సరాల్లో అత్యల్పం. వేతన ఖర్చు కేవలం 7 శాతం మాత్రమే పెరిగింది. ఇది గత నాలుగేళ్లలో అతి తక్కువ పెరుగుదల. ఐటీ రంగంలో నియామకాలు గణనీయంగా తగ్గాయి. కంపెనీలు సిబ్బందిపై కోతలు విధిస్తున్నాయి. వ్యవసాయ రంగం మన ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభం. అనియత వర్షాలు, ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదలతో ఈ వ్యవసాయ రంగం పెను సవాళ్లను ఎదుర్కొంటోంది, ఈ 2025 ఆర్థిక సంవత్సరంలో కేవలం 2 శాతం వృద్ధిని మాత్రమే సాధించింది. పారిశ్రామిక రంగం, ముఖ్యంగా తయారీ రంగంలో 5.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. కానీ ప్రపంచ డిమాండ్ తగ్గడం దాన్ని అడ్డుకుంది. సేవల రంగంలో 7.2 శాతం వృద్ధి సాధించినప్పటికీ, వినియోగదారుల ఖర్చు తగ్గడంతో ఈ రంగం కూడా మందగించింది.

తాజా ద్రవ్య సమీక్షలో ఆర్బీఐ నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థ పట్ల ఆందోళనకరంగానే ఉన్నదనే సంకేతాలను ఇస్తూ ఉండటం గమనార్హం. ఇటీవల కేంద్ర ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరానికి (2024-25) గాను అధికారికంగా విడుదల చేసిన జీడీపీ గణాంకల్లో దేశ ఆర్థిక వృద్ధిరేటు నాలుగేళ్ల కనిష్టానికి పతనమైనట్టుగా తేలిన విషయం అందరికీ తెలిసిందే. ఈసారి 6.5 శాతం గానే నమోదయింది. 2020-21 తర్వాత ఈ స్థాయిలో జీడీపీ ఘణాంకాలు ఉండడం ఇదే ప్రథమం. ఈ నేపథ్యంలో దేశీయంగా వినిమయ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రజల చేతుల్లో మరింత నగదును ఉంచేందుకు కనుగుణంగా ఈ ద్రవ్య సమీక్షలో ఆర్బీఐ పలు నిర్ణయాలను తీసుకుంది. అందులో భాగంగానే ఏకంగా రైపో రేటును 50 బేసిక్ పాయింట్లు ఆర్బీఐ తగ్గించిందన్న అభిప్రాయాలు గట్టిగా వినపడుతున్నాయి. కరోనా విజృంభించిన 2020 లోనూ రేపో రేటును 75 బేసిక్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. రేపో రేటు తగ్గితే బ్యాంకు రుణాలపై వడ్డీ రేట్లు తగ్గి మార్కెట్ లో నీరసించిన కొనుగోళ్లు తిరిగి ఊపొందుకుంటాయి అన్నదే దీని వెనక ఉన్న అసలు ఉద్దేశం.

**వ్యవస్థలోకి పండింగ్ :**

ఆర్బీఐ తీసుకున్న మరో నిర్ణయం కూడా దేశ ఆర్థిక మందగమనాన్ని తేటతెల్లం చేస్తుంది. సుదీర్ఘ విరామం తర్వాత సీఆర్ఆర్ ని ఆర్బీఐ ఏకంగా 1 శాతం తగ్గించింది.తాజా ద్రవ్య సమీక్ష లో 4 శాతం నుంచి 3 శాతానికి తీసుకొచ్చింది. ఈ నిర్ణయం వల్ల బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.2.5 లక్షల కోట్లు అదనంగా వచ్చి చేరనున్నాయి. దీంతో లభ్యత మరింత పెరగనుంది. కరోనా పరిస్థితుల ప్రభావంతో దిగాలు పడిన దేశ ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచేందుకు 2020 మార్చి 27న కూడా ఇలాగే 100 బేసిక్ పాయింట్లు (ఒక శాతం) మేర సుఆర్ఆర్ ను ఆర్బీఐ తగ్గించింది. కొనుగోళ్ళకు, వివిధ రంగాల్లో ఉత్పత్తి పెంపునకు సీఆర్ఆర్ తగ్గింపు దోహదం చేయనుంది. ఇదే జరిగితే గాడి తప్పిన దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి గాడినపడి ... జీడీపీ వృద్ధిరేటు మళ్లీ పట్టాలెక్కి పరుగులు పెడుతుందన్న ఆశలు అటు ఆర్బీఐ ఇటు కేంద్ర ప్రభుత్వ వర్గాల్లో కనిపిస్తుంది.

**రికార్డ్ డివిడెండ్ తోనే సమస్యలు :**

అలాగే ఈ ఏడాది మార్చి 31 తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికిగాను గతంలో లేని విధంగా కేంద్రానికి ఆర్.బి.ఐ డివిడెంట్ ను అప్పజెప్పడం కూడా దేశ ఆర్థిక విపత్కర పరిస్థితికి అద్దం పడుతుందని చెప్పొచ్చు. 2024- 25 కు గాను రికార్డ్ స్థాయిలో రూ.2.69 లక్షల కోట్ల డివిడెంట్ ను ఆర్బీఐ ఈమధ్యనే ప్రకటించింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2023- 24 )తో పోలిస్తే ఇది 27 శాతం ఎక్కువ. నాడు 2.11 లక్షల కోట్లు ఖజానాకు చేర్చింది. దేశ ఆర్థిక వ్యవస్థ మంద గమనంతో సర్కారీ ఆదాయం పడిపోతూ ఉండడం, ఖర్చులు- రుణభారం పెరిగిపోతూ ఉండడంతో కేంద్ర ప్రభుత్వ సంస్థల డివిడెంగ్లే దిక్కువుతున్నది. ఈ క్రమంలోనే ఆర్బీఐ నుండి వీలున్నంతవరకు కేంద్ర ప్రభుత్వం పిండుకుంటున్నదన్న విమర్శలు ఉన్నాయి. నిజానికి మోడీ సర్కార్ వైఖరి, భారీ డివిడెండ్ల కోర్కెలు నచ్చకనే ఆర్బీఐ మాజీ గవర్నర్లు రాజన్ , పటేల్ లు తప్పుకున్నారు అన్న వార్తలు కూడా ఉన్నాయి. అయితే వీరి తర్వాత వచ్చిన శక్తికాంత దాస్ , ఇప్పుడున్న మల్హోత్రాలు మాత్రం ఆర్బీఐ మిగులు నగదు నిల్వలతో ఖజానాను నింపేస్తున్నారు. కానీ ఆర్బీఐ వద్ద నిధులు ఎక్కువగా ఉంటేనే దేశ ఆర్థిక వ్యవస్థ, బ్యాంకింగ్ వ్యవస్థ బాగుంటుందని, డివిడెండ్ లు ఈ లక్ష్యాలకు గండి కొడుతున్నాయి అన్న ఆందోళనలు ఆర్థిక నిపుణుల నుండి వ్యక్తం అవుతున్నాయి.

అలాగే...రూపాయి విలువ గత త్రైమాసికంలో ఆసియాలో అత్యంత వేగంగా క్షీణించిన కరెన్సీగా నిలిచింది. జూన్ 2025 నాటికి, ఒక డాలర్‌కు 85.2 రూపాయలుగా ఉంది. సెప్టెంబర్ 2024లో 83.5 నుండి తగ్గింది. "బ్లూమ్ బెర్గ్ నివేదిక" ప్రకారం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్.బీ.ఐ.) డాలర్ల కొనుగోలు ద్వారా కరెన్సీని స్థిరీకరించేందుకు ప్రయత్నిస్తోంది. కానీ... విదేశీ మారక నిల్వలు సెప్టెంబర్ 2024లో $705 బిలియన్ నుండి మే 2025 నాటికి $693 బిలియన్‌కు పడిపోయాయి. డిసెంబర్ 2025 నాటికి రూపాయి విలువ 86.5కి చేరవచ్చని "ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కంపెనీ" (ఐ.డీ.ఫ్.సీ.) ఫస్ట్ బ్యాంక్ అంచనా వేసింది. వాణిజ్య లోటు విస్తరించింది. 2025 ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు 1.2 శాతం తగ్గగా, దిగుమతులు 3.8 శాతం పెరిగాయి. లోటు $23.5 బిలియన్‌కు చేరింది.

నిరుద్యోగం తీవ్ర సమస్యగా ఉంది, నగర ప్రాంతాల్లో నిరుద్యోగ రేటు 8.1 శాతానికి చేరింది.సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) డేటా ప్రకారం. ఉపాధి అవకాశాల్లో లింగ వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తుంది. 22 శాతం మహిళలు మాత్రమే శ్రమశక్తిలో ఉన్నారు. పురుషులలో 67 శాతంతో పోలిస్తే. అనధికార రంగంలో మహిళలు ఎక్కువగా ఉద్యోగ నష్టాల ను ఎదుర్కొంటున్నారు. ఎగుమతి ప్రోత్సాహ కాలు, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చాలా అవసరం. కానీ, అమలు నెమ్మదిగా ఉంది. వ్యవసాయం, పరిశ్రమ, సేవల రంగాల్లో సంస్కరణలు, మహిళలకు సమాన ఉపాధి అవకాశాలతో కూడిన సమగ్ర విధానాలు ఆర్థిక స్థిరత్వానికి కీలకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిశగా అడుగులు వేయాలి.



**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.**
**9849328496.**

---

# రాజస్థాన్ కోటలో ఆత్మహత్యలు ఆపలేమా?

*రాజస్థాన్ నడిబొడ్డున ఉన్న కోట నగరం దశాబ్దాలుగా లక్షలాది యువత ఆశయాలకు నిలయంగా మారింది. భారతదేశ "కోచింగ్ రాజధాని"గా పేరొందిన ఇది ఐఐటి, ఎయిమ్స్ వంటి అత్యంత ప్రతిష్ఠాత్మక ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలల్లో ప్రవేశానికి సువర్ణ మార్గం అందిస్తుందని వాగ్దానం చేస్తుంది. అయితే ఈ విద్యాపరమైన ఆశల వెనుక భయంకరమైన వాస్తవం ఉంది. ఇక్కడ విద్యార్థుల ఆత్మహత్యల నిరంతర ప్రవాహంగా మారింది. 2023లో నగరం 26 విద్యార్థి ఆత్మహత్యలు, 2025లో ఇప్పటికే 14 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ భయంకర సంఖ్య జాతీయ స్థాయిలో ఆందోళన రేకెత్తించి, భారత సుప్రీంకోర్టు నుండి తీవ్ర విమర్శలకు దారితీసింది.*




**సుప్రీం కోర్టు తీవ్ర ప్రశ్న:**

ఇటీవల మే 23, 2025న, భారత సుప్రీంకోర్టు కోటలో విద్యార్థుల ఆత్మహత్యల ఆందోళనకర పెరుగుదలపై రాజస్థాన్ ప్రభుత్వాన్ని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రశ్నించింది. దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించిన అత్యున్నత న్యాయస్థానం ఆవేదనతో రాజస్థాన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. "ఈ పిల్లలు ఎందుకు చనిపోతున్నారు? రాష్ట్రంగా మీరు ఏం చేస్తున్నారు? ఈ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు ? కోటలో మాత్రమే ఎందుకు? మీరు దీని గురించి ఆలోచించలేదా?" వంటి అనేక ప్రాణాలను సంధించింది.

అనేక చర్యలు ప్రకటించినప్పటికీ, విద్యార్థుల మరణాలు నిరంతరంగా ఆమోదయోగ్యం కాని రీతిలో ఉండటం సుప్రీం కోర్టు జోక్యానికి దారితీసింది. ఇది తీవ్రమైన విద్యా పోటీలో చిక్కుకున్న బలహీన యువతను రక్షించడంలో వ్యవస్థాగత వైఫల్యాన్ని హైలైట్ చేస్తుంది. సుప్రీంకోర్టు ఉపరితల పరిష్కారాలకు మించి పటిష్టమైన సమర్థవంతమైన పరిష్కారాలను ఆశిస్తున్నట్లు వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.

**కోట ప్రత్యేక ఆకర్షణ - ఆశయాల కేంద్రం:**

"కోచింగ్ రాజధాని"గా కోట ప్రత్యేక గుర్తింపు ఐఐటి, ఎయిమ్స్ వంటి దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంపై దాని ఏకైక దృష్టి నుండి ఉద్భవించింది. సంప్రదాయ పాఠశాలలకు భిన్నంగా ఈ కేంద్రాలు ఈ నిర్దిష్ట పరీక్షలను ఛేదించడానికి రూపొందించబడిన అత్యంత ప్రత్యేకమైన, తీవ్రమైన శిక్షణను అందిస్తాయి. కోచింగ్ కేంద్రంగా కోట దృగ్విషయం 1980ల చివరలో 1990ల ప్రారంభంలో సంక్లిష్ట పరీక్షలను ఛేదించడానికి క్రమబద్ధమైన విధానాన్ని ప్రారంభించిన కొద్దిమంది దార్శనిక ఉపాధ్యాయులకు గుర్తించవచ్చు. మాజీ ఇంజనీర్ వి.కె. బన్సాల్‌ను కోట కోచింగ్ పరిశ్రమ పితామహుడిగా పరిగణిస్తారు. ఆయన విజయం బన్సాల్ క్లాసెస్ స్థాపనకు దారితీసింది. ఇది ఇతరులకు నమూనాగా మారింది. అలెన్ కెరీర్ ఇన్‌స్టిట్యూట్, రెజొనెన్స్, వైబ్రెంట్ అకాడమీ, కెరీర్ పాయింట్ వంటి ఇతర ప్రముఖ సంస్థలు విజయం, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు తమ పిల్లలకు ప్రయోజనం కోరుకునే తల్లిదండ్రుల డిమాండ్‌తో ఆకర్షించబడ్డాయి. మెట్రో నగరాలతో పోలిస్తే నగరంలోని ప్రశాంతమైన వాతావరణం, తక్కువ జీవన వ్యయం, తక్కువ అంతరాయాలు ప్రారంభంలో దాని ఆకర్షణకు దోహదపడ్డాయి.

**ఒత్తిడికి నిలయం - కోచింగ్ కేంద్రాలు సౌకర్యాలు:**

ఇటీవలి నివేదికల ప్రకారం, కోటలో 250కి పైగా నమోదిత కోచింగ్ సంస్థలు ఉన్నాయి. నమోదు కాని లేదా చిన్న కేంద్రాల సంఖ్య గణనీయంగా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. అగ్రశ్రేణి కోచింగ్ కేంద్రాలు ఆధునిక తరగతి గదులు, గ్రంథాలయాలు, కొన్నిసార్లు హాస్టల్ సౌకర్యాలు అందిస్తున్నప్పటికీ, చాలా మంది విద్యార్థుల జీవన పరిస్థితులు చాలా తేడా ఉంటాయి. చాలా మంది విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లలో లేదా పేయింగ్ గెస్ట్ వసతులలో నివసిస్తున్నారు. ఇవి ఇరుకుగా, వ్యక్తిత్వం లేనివిగా, తగిన భావోద్వేగ మానసిక ఆరోగ్య మద్దతు లేనివిగా ఉండవచ్చు. విద్యా విషయాలపై మాత్రమే దృష్టి ఉంటుంది. తరచుగా వినోద కార్యకలాపాలు, వ్యక్తిగత స్థలం, ఆరోగ్యకరమైన పని-జీవిత సమతుల్యతను నిర్లక్ష్యం చేస్తారు.

**విద్యార్థుల్లో ఒత్తిడి కారణాలు:**

కోట విద్యార్థులపై ఉన్న తీవ్ర ఒత్తిడి బహుముఖంగా ఉంటుంది. రోజుకు 12-18 గంటల తీవ్రమైన అధ్యయన షెడ్యూల్స్, వారపు పరీక్షలు, నిరంతర ర్యాంకింగ్, నిరంతర పోటీ, పనితీరు ఆందోళన వాతావరణాన్ని సృష్టిస్తాయి. చాలా మంది విద్యార్థులు మధ్యతరగతి కుటుంబాల నుండి వస్తారు. వారు కోట కోచింగ్‌లో తమ జీవితకాల పొదుపును పెట్టుబడిగా పెడతారు. వారి పిల్లలు విజయం సాధించి ఆర్థిక త్యాగాన్ని సమర్థించుకోవాలని అపారమైన ఒత్తిడి ఉంటుంది. ఇంజనీరింగ్ మెడిసిన్ భారతదేశంలో ఏకైక "విజయవంతమైన" వృత్తి మార్గాలుగా పరిగణించబడతాయి. ఇది ఈ పరీక్షలకు ముడిపడి ఉన్న తీవ్రమైన సామాజిక ధృవీకరణకు దారితీస్తుంది. మొదటిసారి ఇంటికి దూరంగా, కుటుంబం పరిచయస్తుల మద్దతు వ్యవస్థలకు దూరంగా ఉండటం తీవ్రమైన ఒంటరితనం, ఇంటిపై బెంగకు దారితీస్తుంది. కోచింగ్ పరిశ్రమ లాభాల ఆధారిత నమూనా తరచుగా ఫలితాల కోసం విద్యార్థుల శ్రేయస్సును విస్మరిస్తుంది. ఈ పరీక్షలలో వైఫల్యం జీవితంలో వైఫల్యానికి సమానమనే నమ్మకం నిరాశ నిస్సహాయ భావాలకు దారితీస్తుంది.

**విషాదానికి మూల కారణాలు:**

ఆత్మహత్యల రేట్లు పెరుగుదలకు కారణాలు సంక్లిష్టంగా ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. నిరంతర మూల్యాంకనాలు, ర్యాంకుల బహిరంగ ప్రదర్శనలు ప్రమాణాలను అందుకోలేకపోతామనే భయాన్ని పెంచుతాయి. కుటుంబ మద్దతు లేకపోవడం, అర్థవంతమైన సంబంధాలను ఏర్పరచుకోవడంలో ఇబ్బంది, గంటల తరబడి ఒంటరిగా చదువుకోవడం వల్ల ఏకాంతం ఒంటరితనం పెరుగుతాయి. మానసిక ఆరోగ్య సమస్యలకు సహాయం కోరడానికి సామాజిక కళంకం, తల్లిదండ్రుల అపార్థం కారణంగా సంకోచం ఉంటుంది. కఠినమైన షెడ్యూల్‌లు విశ్రాంతి, వినోదం, భావోద్వేగ ప్రక్రియకు చాలా తక్కువ సమయాన్ని ఇవ్వడం వల్ల బర్న్‌అవుట్ అలసట కలుగుతాయి. విద్యార్థులు తరచుగా భావోద్వేగ స్థితిస్థాపకత, ఒత్తిడి నిర్వహణ నైపుణ్యాలతో సిద్ధంగా ఉండరు. ఇటీవలి ఆదేశాలు ఉన్నప్పటికీ, అర్హత కలిగిన కౌన్సెలర్లు, చికిత్సకుల లభ్యత, ప్రాప్యత సరిపోదు. కోచింగ్ పరిశ్రమ లాభాల-ఆధారిత స్వభావం కొన్నిసార్లు ఫలితాల కోసం విద్యార్థుల శ్రేయస్సును విస్మరిస్తుంది.

**ఇప్పటివరకు తీసుకున్న చర్యలు:**

సంక్షోభానికి ప్రతిస్పందనగా, రాజస్థాన్ ప్రభుత్వం కోచింగ్ సంస్థలు వివిధ చర్యలను అమలు చేశాయి. కోచింగ్ కేంద్రాలకు కొత్త మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. వీటిలో తప్పనిసరి వారపు సెలవులు, పరీక్షల సమయ నియంత్రణ, పనితీరు ఆధారంగా విద్యార్థులను విభజించకపోవడం, తప్పనిసరి మానసిక కౌన్సెలింగ్, 120 రోజులలోపు సులభంగా నిష్క్రమించే రీఫండ్ విధానాలు ఉన్నాయి. మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, కోచింగ్ కేంద్రాలలో వృత్తిపరమైన మానసిక వైద్యులు, కౌన్సెలర్లను తప్పనిసరిగా నియమిస్తున్నారు. ప్రమాదంలో ఉన్న విద్యార్థులను గుర్తించడానికి సిబ్బందికి గేట్‌కీపర్ శిక్షణ నిర్వహిస్తున్నారు. హాస్టళ్లకు "ఆత్మహత్య-నిరోధక" సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇందులో సీలింగ్ ఫ్యాన్‌లకు స్ప్రింగ్-లోడెడ్ పరికరాలు, బాల్కనీలలో లాబీలలో ఆత్మహత్య ప్రయత్నాలను భౌతికంగా నిరోధించడానికి వలలను అమర్చడం వంటివి ఉన్నాయి. పర్యవేక్షణలో భాగంగా, హాస్టల్ వార్డెన్ల ద్వారా విద్యార్థులను తనిఖీ చేయడానికి "దర్వాజే పే దస్తక్" వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. మహిళా విద్యార్థుల భద్రత కోసం పోలీసుల "కాలికా స్క్వాడ్" కూడా పనిచేస్తుంది. ప్రభుత్వ చట్టం పరంగా, రాజస్థాన్ కోచింగ్ సెంటర్ల (నియంత్రణ) బిల్లు 2025 ఈ రంగాన్ని నియంత్రించడం, వాణిజ్యీకరణను అరికట్టడం, నమోదును తప్పనిసరి చేయడం, నిబంధనలను పాటించని వారికి జరిమానాలు విధించడం లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లా యంత్రాంగం ద్వారా "కలెక్టర్‌తో డిన్నర్", "సంవాద్" వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ చర్యలు ప్రశంసనీయం అయినప్పటికీ, చాలా మంది విమర్శకులు అవి ఎక్కువగా ప్రతిస్పందన "తాత్కాలిక పరిష్కారాలు" అని వాదిస్తున్నారు. అవి తీవ్రమైన పోటీ, అవాస్తవ అంచనాలు, ఒత్తిడిని నడిపించే వాణిజ్యీకరణ వంటి ప్రాథమిక వ్యవస్థాగత సమస్యలను పరిష్కరించవు.

ముందుకు వెళ్లే మార్గం: మానవీయ భవిష్యత్తు కోసం సమగ్ర పరిష్కారాలు కోటలో ఆత్మహత్యలను నిరోధించడానికి అన్ని వాటాదారుల భాగస్వామ్యంతో బహుముఖ, సానుభూతితో కూడిన నిరంతర విధానం అవసరం. వ్యవస్థాగత విద్యా సంస్కరణలు చేపట్టాలి. ఇందులో జేఈఈ, నీట్ వంటివాటి ఏకైక దృష్టిని తగ్గించడం, వృత్తి శిక్షణ, నైపుణ్య ఆధారిత విద్య, చిన్న వయస్సు నుండే ప్రత్యామ్నాయ వృత్తి మార్గాలను ప్రోత్సహించడం వంటివి ఉంటాయి. బట్టీ పట్టడం కాకుండా సామాజిక-భావోద్వేగ అభ్యాసం, విమర్శనాత్మక ఆలోచన, జీవిత నైపుణ్యాలను పాఠ్యప్రణాళికలో చేర్చడం ద్వారా సమగ్ర అభ్యాసాన్ని ప్రోత్సహించాలి. పరీక్షా నిర్మాణాలను, గ్రేడింగ్ విధానాలను తిరిగి మూల్యాంకనం చేసి విద్యార్థులపై భారాన్ని తగ్గించాలి.

తల్లిదండ్రులు, సమాజం ఆలోచనలను మార్చడం అత్యవసరం. తల్లిదండ్రులకు వాస్తవిక అంచనాలపై, విద్యా మార్కుల కంటే మానసిక శ్రేయస్సును పెంపొందించడంపై, మానసిక ఆరోగ్య కళంకాన్ని తొలగించడంపై తప్పనిసరి వర్క్‌షాప్‌లు, అవగాహన ప్రచారాలు నిర్వహించాలి. విజయం విస్తృత నిర్వచనాన్ని ప్రోత్సహించాలి, తద్వారా ప్రతి బిడ్డ వారి పరీక్ష ఫలితాలతో సంబంధం లేకుండా విలువైనదిగా భావించే సంస్కృతిని పెంపొందించవచ్చు.

పటిష్టమైన మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాలు అవగాహన కల్పించాలి. తగినంత సంఖ్యలో అర్హత కలిగిన మనస్తత్వవేత్తలు, మనోరోగ వైద్యులు, కౌన్సెలర్లు విద్యార్థులందరికీ సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలి. అన్ని కోచింగ్ సంస్థలు, పాఠశాలలలో తప్పనిసరి మానసిక ఆరోగ్య విద్య, ఒత్తిడి నిర్వహణ వర్క్‌షాప్‌లు అమలు చేయాలి. మానసిక ఆరోగ్య సమస్యలకు సహాయం కోరడాన్ని సాధారణీకరించాలి. బాగా ప్రచారం చేయబడిన, తగినంత సిబ్బందితో కూడిన ఇరవై నాలుగు గంటల సంక్షోభ హెల్ప్‌లైన్‌లు అందుబాటులో ఉన్నాయని నిర్ధారించుకోవాలి.

కోచింగ్ సంస్థలకు కఠిన నిబంధనలు జవాబుదారీతనం అవసరం. ప్రస్తుత కొత్త మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలి, నిబంధనలను పాటించని వారికి గణనీయమైన జరిమానాలు విధించాలి. హామీతో కూడిన విజయాన్ని వాగ్దానం చేసే తప్పుదారి పట్టించే ప్రకటనలను నిషేధించాలి. తరగతి పరిమాణాలను పరిమితం చేయాలి, ఆరోగ్యకరమైన విద్యార్థి-కౌన్సెలర్ నిష్పత్తిని తప్పనిసరి చేయాలి, శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే మరింత మానవీయ అభ్యాస వాతావరణాన్ని ప్రోత్సహించాలి. తమకు సరిపోదని భావించే విద్యార్థులకు సులభమైన నిష్క్రమణ ఎంపికలు, పూర్తి, సకాలంలో రీఫండ్‌లను నిర్ధారించాలి.

కమ్యూనిటీ మద్దతును పెంపొందించడం ద్వారా సానుకూల వాతావరణం సృష్టించవచ్చు. విద్యార్థుల నాయకత్వంలో మద్దతు సమూహాలు, మార్గదర్శక కార్యక్రమాలు, విద్యా విషయాలకు వెలుపల సామాజిక సంభాషణకు అవకాశాలను సులభతరం చేయాలి. విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకోవడానికి సమతుల్య జీవితాన్ని నిర్వహించడానికి క్రీడలు, కళలు ఇతర పాఠ్యేతర కార్యకలాపాలకు తగిన స్థలాలను అవకాశాలను అందించాలి. విద్యార్థులందరికీ ప్రామాణికమైన, సాధారణ, గోప్యమైన మానసిక ఆరోగ్య చెక్-ఇన్‌లను అమలు చేయాలి.

**విషాదకర నష్టం:**

కోట యువ ప్రాణాల విషాదకర నష్టం శక్తివంతమైన బాధాకర జ్ఞాపకం. మానసిక శ్రేయస్సుపై దృష్టి సారించకుండా విద్యా నైపుణ్యం కోసం ఏకైక అన్వేషణ వినాశకర సమీకరణం. అధిక-ఒత్తిడి, ఫలితాల-ఆధారిత పర్యావరణ వ్యవస్థలో ప్రాథమిక మార్పులు జరిగి, నిజంగా సహాయక వాతావరణం ఏర్పడే వరకు, కోట ఆశలు, తరచుగా, అవి పూర్తిగా వికసించకముందే క్రూరంగా అంతమైపోయే నగరంగానే కొనసాగే ప్రమాదం ఉంది.



**డి జె మోహన రావు**
**9440485824**

# నోవాటెల్‌లో ఘనంగా కర్టెన్ రైజర్ ఈవెంట్

**శేరిలింగంపల్లి, జూన్ 7 (జనంసాక్షి) :** భారతదేశంలో అతిపెద్ద జైన వ్యాపార సమ్మేళనానికి రంగం సిద్ధమైంది. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్(జితో) అధ్వర్యంలో 'జితో కనెక్ట్ 2025' పేరుతో హైటెక్స్, హెచ్ఐసీసీలో అక్టోబర్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఈ సమ్మేళనం జరగనుంది. అందులో భాగంగా శనివారం మాదాపూర్ లో గల నోవాటల్ లో కర్టెన్ రైజర్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాషన్ షోతో పాటు 'బ్రైడల్ స్టోరీ' నిర్వహించారు. ఫ్యాషన్ షోకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. మోడల్స్ ర్యాంప్‌పై చేసిన క్యాట్ వాక్ ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ వేడుకలో జితో బిజినెస్ నెట్‌వర్క్ కింద బిజ్ కనెక్ట్, జితో గోల్ఫ్ కప్, జైన్ పావిలియన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాళ్ల బుకింగ్‌లు, స్పాన్సర్‌షిప్ అవకాశాలను అధికారికంగా ప్రారంభించారు. జితో హైదరాబాద్ చాప్టర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్ట్ 'ది బ్రైడల్ స్టోరీ'ని ప్రారంభించారు. జితో లేడీస్ వింగ్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక వివాహ ప్రదర్శనను ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో పర్యటించి దీని పట్ల ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడానికి కృషి చేయనున్నట్లు తెలిసింది. ఇందులో డిజైనర్లు దీప్తి రెడ్డి, వ్రికీ అంగ్రిష్, రోజీ అహ్లువాలియా, పల్లవి జైపూర్ తమ డిజైన్‌లను ప్రదర్శిస్తున్నారు. జితో కనెక్ట్ గేమ్-చేంజింగ్ వేడుకగా నిలవనుంది. ఈ కార్యక్రమానికి హాలిడే బజార్ టైటిల్ స్పాన్సర్‌గా, శివరాజ్ లక్ష్మీచంద్ జువెల్లర్స్ జువెలర్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నాయి. ఈ సమ్మేళనం యువత, ఆవిష్కరణ, భవిష్యత్తు అనే థీమ్ ఆధారంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జితో అపెక్స్ చైర్మన్



పృథ్వీరాజ్ ఎస్ కొఠారి మాట్లాడుతూ ఎనిమిది లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ సమ్మేళనం జరగనుందన్నారు. వెయ్యికి పైగా వ్యాపార స్టాల్స్ ఉంటాయన్నారు. రెండు లక్షలకు పైగా సందర్శకులు విచ్చేయనున్నారన్నారు. యాభై వేలకు పైగా చేంజ్‌మేకర్స్ పాల్గొననున్నారని వివరించారు. అంతర్జాతీయ స్థాయి స్పీకర్లు, స్టార్టప్ ప్రదర్శనలు, నెట్‌వర్కింగ్ ఫోరమ్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సమ్మేళనాన్ని ప్రత్యేకంగా మలిచేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆర్థిక సుస్థిరత, విద్య, సేవ అనే మూడు విభాగాలపై దృష్టి సారిస్తున్నామన్నారు. వ్యాపార వృద్ధికి, ఆర్థిక బలోపేతానికి కొత్త ప్రమాణాలు సృష్టించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. పురుషులు, మహిళలు, యువత ఇలా ప్రతిభ కలిగిన అందరికి జితో నెట్‌వర్కింగ్ ద్వారా అవకాశాలు



కల్పిస్తున్నామని తెలిపారు. వ్యాపార విజయానికి కావల్సిన నూతన ఆవిష్కరణలు, సహకారం, చక్కటి ఫలితాల దిశగా పురోగమించేలా ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ ఈవెంట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్‌లు (జేఐఐఎఫ్, జేఐటీఈఎం), విభాగాలవారీగా ఫోకస్ జోన్లు ముఖ్య ఆకర్షణగా ఉండనున్నాయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జితో అపెక్స్ అధ్యక్షుడు విజయ్ బండారి, జనరల్ సెక్రటరీ లలిత కుమార్ డాంగీ, జితో హైదరాబాద్ చైర్మన్ రోహిత్ కొఠారి, కోశాధికారి విశాల్ అంచలియా, టీఎన్ఏపీటీఎస్ జోన్ వైస్ చైర్మన్, జితో కనెక్ట్ కన్వీనర్ బీఎల్ బండారి, జితో కనెక్ట్ కో కన్వీనర్ సుశీల్ సంచేతి, ఈవెంట్ కోఆర్డినేటర్లు రోనక్ సింఘీ, అన్కిత్ భుటోరియా పాల్గొన్నారు.

## భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసమే బక్రీద్ పండుగ

● ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు, జూన్ 7 (జనంసాక్షి) :** బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని ఖాంజపూర్, చెన్ గేష్ పూర్ రోడ్డు సమీపంలో గల ఈద్గాలో జరిగిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ముస్లిం మత పెద్దలకు, ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పవిత్ర ఈద్ మీ మనసులో వెలుగును నింపి, ప్రతీ చీకటిని దూరం చేయాలని కోరుకున్నారు. నియోజకవర్గ ముస్లిం సోదరి సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తంరావు, బీసీ కమీషన్ మాజీ మెంబర్ శుభప్రద్ పటేల్, సీనీయర్ నాయకులు అబ్దుల్ రవూఫ్. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పూ నయూం, ఈద్గాకమిటి చైర్మన్ యూసుఫ్ ఖాన్, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు ఉన్నారు.



## సొంతింటి కల సకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**కీసర, జూన్ 7 (జనం సాక్షి) :** సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజక వర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పేద ప్రజల అవసరాలను గుర్తించి వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చిర్యాల గ్రామంలో 41 మంది లబ్ధిదారులకు గతంలో ఇళ్ల పట్టాలు అందజేయ్యగా, వారు



శనివారం రోజున మేడ్చల్ నియోజక వర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ను తన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలా కృష్ణ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వేణుగోపాల్, మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలా నవీన్, ఏలూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**శేరిలింగంపల్లి, జూన్ 7 (జనంసాక్షి) :** ముస్లింల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మరి ప్రభుత్వ హయాంలో అమలు చేయనన్ని సంక్షేమ పథకాలు ప్రస్తుత ప్రజాపాలనతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాళిదాసు జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ముస్లింలకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హాఫీజ్పేట్ డివిజన్ పరిధి సాయినగర్ ఈద్గాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో వాలిదాసు పాల్గొని నమాజ్ చదివారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలోని ప్రస్తుత ప్రభుత్వం ముస్లిం సోదరుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ముస్లిం సోదరులు ఎంతో ఘనంగా నిర్వహించుకునే పండుగలలో 'ఈద్



అల్ అదా' ఎంతో విశిష్టమైందని, ఇందులో భాగంగానే ప్రజలందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుందన్నారు. పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఈద్గా, మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానామేట్, భిక్షపతి నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ తదితర ప్రాంతాలలో నిర్వహించిన ప్రార్థనలలో పాల్గొని స్థానిక ప్రజలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వరాష్ట్రంలో పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, అన్ని కులాలు, మతాలను సమానభావంతో చూస్తున్న సిసలైన ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఈద్గా నందు ప్రభుత్వం తరపున నమాజ్ పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని వాలిదాసు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్, సయ్యద్ తహెర్, లాలూ పటేల్, ముజీబ్, నుమాన్ బీన్ సయ్యద్, ఎస్.కె యూసుఫ్, సయ్యద్ పాషా, ఎం.డి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రాందేవరావ్ ఆసుపత్రికి ప్రపంచ పర్యావరణ హరిత పురస్కారం



**కూకట్‌పల్లి, జూన్ 7 (జనంసాక్షి) :** ప్రకృతిని రక్షించే దిశగా అంకితభావంతో చేసిన కృషికి గుర్తింపుగా మా సంస్థ రాందేవ్ రావ్ ఆసుపత్రి కి ఈ సంవత్సరం యశోద హాస్పిటల్ మరియు హెల్ప్ ఆర్గనైజషన్ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మన ఆసుపత్రి కి హరిత పురస్కారం లభించిందని తెలియజేయడంలో మేము ఎంతో గర్విస్తున్నాము. కూకట్పల్లి లో రాందేవ్ ఆసుపత్రి ని కూకట్పల్లి ఊపిరితిత్తులుగా అభివర్ణించడం జరిగింది. ఈ పురస్కారం పచ్చదనం పరిరక్షణ గురించే కాకుండా సేఫ్ బయో మెడికల్ వాడకం, ఎస్టిపి మరియు సోలార్ వాడకం గురించి కూడా పరిణలోకి తీసుకొని ఇవ్వడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాట్లు, ఆకుపచ్చ పరిసరాల ఏర్పాటులో మా సంస్థ చేసిన నిరంతర శ్రమకు ఈ పురస్కారం ఒక ప్రేరణగా నిలుస్తుంది. ఈ గౌరవం మాకు లభించినందుకు అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ మనఃపూర్వక కృతజ్ఞతలు. భవిష్యత్తులో కూడా మరింత ఉత్సాహంగా పర్యావరణ హిత కార్యకలాపాలు కొనసాగిస్తామని, ఆసుపత్రి సి ఇ ఓ డాక్టర్ ఎన్ యోబు తెలిపారు. రాందేవ్ రావ్ ఆసుపత్రి తరుపున ఈ అవార్డు ని సీఈఓ డాక్టర్. ఎన్ యోబు , డాక్టర్. స్వాతి రెడ్డి స్వీకరించడం జరిగింది.

## ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి

● విద్యావేత్త, ప్రపంచ ఆర్థికవేత్త డాక్టర్ వికాస్ సింగ్

**మొయినాబాద్, జూన్ 7 (జనం సాక్షి) :** ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకున్నప్పుడే వారికి ఆనందాన్ని, సంతోషాన్ని ఇస్తాయని విద్యావేత్త, ప్రపంచ ఆర్థికవేత్త డాక్టర్ వికాస్ సింగ్ పేర్కొన్నారు. రాత్రి మున్సిపల్ పరిధిలోని ఎన్కెపల్లి రెవెన్యూ పరిధిలో గల జేబీఐఈటీ ఇంజనీరింగ్ విద్యా సంస్థలో ప్లేస్మెంట్ డే 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆ విద్యాసంస్థల కార్యదర్శి జే.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంబరాలలో ముఖ్యఅతిథిగా దేశ విద్యావేత్త, ఆర్థికవేత్త డాక్టర్ వికాస్ సింగ్ పాల్గొని జ్యోతిప్రజ్వాలన చేసి ప్రారంభించారు. 2020-25 జేబీ ఐఈటీ ప్లేస్మెంట్ డేలో సంవత్సరానికి 15 లక్షలు ప్యాకేజీ సాధించిన బిటెక్ విద్యార్థి ఓంవర్మను ఘనంగా సన్మానించారు. ఓంవర్మ తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ వికాస్ సింగ్ తో పాటు టెక్ మహేంద్ర జనరల్ మేనేజర్ రవిచంద్ర టాటా మాట్లాడుతూ నేటి ఉద్యోగ మార్కెట్ అభివృద్ధిలో అనేక డిమాండ్లు, ఆవిష్కరణలు జరుగుతున్నాయని సూచించారు. క్రమ శిక్షణ, పట్టుదల కలిగి ఉన్న విద్యార్థులకు అవి అభివర్ణిస్థాయని తెలియజేశారు. ఇలాంటి సమయంలో విద్యార్థులు ప్రాముఖ్యత నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగాలు రావడం వారిని అభినందించారు. ప్లేస్మెంట్ డే కార్యక్రమాన్ని జేబిఐఈటీ విద్యా కళాశాలలో నిర్వహించిన సంస్థల కార్యదర్శి జే.వి.కృష్ణారావును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జేబీ గ్రూప్ విద్యాసంస్థల కార్యదర్శిశ జె.వి. కృష్ణారావు, జెన్సార్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రాయుడు, టెక్ మహేంద్ర జనరల్ మేనేజర్ రవిచంద్ర టాటా, జేబీఈసీ డైరెక్టర్ ప్రొఫెసర్ సంజయ్, జేబీఐఈటీ ప్రిన్సిపల్ కృష్ణమాచారి, సుమగ్నపట్నాయక్, ఆయా విద్యా సంస్థల ప్రిన్సిపల్, అద్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## కలెక్టర్ కార్యాలయ ముట్టడికి కదలిరండి

● జిల్లా వ్యవసాయ కార్మిక కార్యదర్శి ఎంఅంజనేయులు



**వీపనగండ్ల, జూన్ 7 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో మత్స్య కార్మికుల సమస్యల పైన జూన్ 10వ తేదీన కలెక్టర్ కార్యాలయం దగ్గర నిర్వహిస్తున్న ధర్నాకు ప్రతి ఒక్కరూ రావాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎం. ఆంజనేయులు అన్నారు. మత్స్య కార్మికుల సమస్యల పైన ధర్నా చేయడానికి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్య కార్మికుల సమస్యల పైన ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. మత్స్య కార్మిక జిల్లా ఉపాధ్యక్షులు బి దర్గేష్ మాట్లాడుతూ మత్స్య కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న చేపలకు బదులు నగదు ఇవ్వాలని అన్నారు. మత్స్య కార్మికుల చనిపోతే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, భూ కబ్జాకారులు చెరువులను కబ్జా చేస్తున్న వారిని గుర్తించి తిరిగి చెరువులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు భరోసా కింద నగదు 15వేల రూపాయలు ఇవ్వాలని, వ్యవసాయం మార్కెట్ మాదిరిగానే గ్రామాలలో మండలాలలో జిల్లా కేంద్రాలలో చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జూన్ 10వ తేదీన జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు మత్స్య కార్మికులు కలిసి రావాలని మేకల ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మత్స్య సంఘం కార్యదర్శి జి మహేష్, కోశాధికారి పడిగెన్న, జిల్లా నాయకులు ఎం. ఆంజనేయులు, గుంటి బుచ్చన్న, గుంటి బాలస్వామి, బొలమోని బొజ్జన్న, బండకాడి రాజు, బొలమోని రవి ,మేకల శ్రీను, బండకాడి కిషోర్, బోలమోని నరసింహ, మేకల వెంకటేశ్వర్లు, కొలగారి గణేష్, మేకల ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం



**కీసర, జూన్ 7 (జనం సాక్షి) :** సంక్షేమ పథకాలను అందించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు అన్నారు. శనివారం రోజున దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్ గూడ లో గల ఇస్తారి కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన కవిత, మహేందర్, పోలే యాదయ్య, కనక లక్ష్మి ఇళ్ళ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిదులుగా పాల్గొన్న ముప్ప రామారావు మాట్లాడుతూ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, తెలంగాణ రాష్ట్రంలో పేదలకు సొంతింటి కల నెరవేర్చడం జరుగుతుందని దానికోసం మన సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశాలు కష్టపడుతున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి, అహ్మద్ గూడ మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్, మహిళా అధ్యక్షురాలు శోభారాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దిలీప్ కుమార్, గోవింద్ సింగ్, ఆనంద్, భారత్, మునీశ్వరి, బాలమణి మొదలగు వారు పాల్గొన్నారు.

# పేద ప్రజల భూములు లాక్కుంటే ఎలా బతుకుతారు..?

● ఎన్కేపల్లి మరో అగుచర్ల ఏర్పడే అవకాశం
● ప్రభుత్వం పునరాలోచించాలి
● తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మొయినాబాద్, జూన్ 7 (జనం సాక్షి) :** ఎన్కేపల్లి గ్రామంలో రైతులు సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వం ఎలాంటి సమాచారం లేకుండా లాక్కోవడం ఇది ఏ చట్టంలో ఉందని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అన్నారు. ఎన్కేపల్లి మరో ఆగుచర్ల సంఘటన ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. పేద రైతులు కుటుంబంలో సాగు చేసుకుంటున్న భూములను అధికారులు ఎలాంటి సమాచారం, నోటీసులు లేకుండా ఈ భూములు ప్రభుత్వంది మీకు ఎలాంటి సంబంధం లేదని తెలపడం ఎంత వరకు సమంజసం అన్నారు. 1950 సంవత్సరం నుంచి 1996 వరకు భూములకు సంబంధించిన పన్నులు చెల్లిస్తూ వస్తున్నారన్నారు. అధికారులు మాత్రం ఈ భూములకు ఎలాంటి అధికారం లేదని తెలపడం సోచనీయమన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఆర్డీవో చంద్రకళతో ఆమె ఫోన్లో మాట్లాడారు. ఈ భూములకు సంబంధించి గత పూర్వకాలం నుంచి 70 సంవత్సరాలుగా తాతలు, ముత్తాతలు సాగు చేస్తున్నారని వాటికి కొన్ని సంవత్సరాలుగా పన్నులు



చెల్లించారని తెలుపుతూ సూచించారు. పై అధికారుల సూచనల మేరకు భూములు ప్రభుత్వంది అని తెలుపుతున్నామని ఆర్డీవో తెలపడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు లేకుండా ప్రభుత్వ భూములు అని ఎలా అంటారని ప్రశ్నించారు. అనంతరం రైతులు పంటలు వేసిన భూములను అమే పరిశీలించారు. కంది పంట, గోంగుర పంటలను పరిశీలించి రైతుల బాధలను వెల్లబుచ్చుకున్నారు. రైతు కన్నీరు పెడితే రాష్ట్రమే కన్నీరు పెడుతుందన్నారు. ఇలాంటి ప్రభుత్వంలో రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న మీకు అండగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉంటారని ఆయన పిలువుమేరకే పేదల భూములను లాక్కోవద్దని తెలుపుతున్నారని ఆమె రైతులతో వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో చూసిన భూములు లాక్కోవడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమన్నారు. గండిపేట మండలం కోకాపేట్ లో ఉన్నగోశాల 200 ఎకరాలు ఉందని అందులో వంద ఎకరాలు ప్రభుత్వం అమ్మేందుకు సిద్దంగా ఉందని దానికి బదులుగా ఎన్కేపల్లి ఈ గ్రామంలో ఉన్న 99 ఎకరాల 14 గుంటలను గోశాలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందని రైతులతో వివరించారు. లక్ష్యంగా ఉంటే అనుకున్నది సాధించగలమని ఆమె వివరించారు. ప్రభుత్వం ద్వారా అధికారులు ఎన్కేపల్లి లో ఉన్న రైతులను అందరిని ఏకంకాకుండా కొంతమందిని సమీకరిస్తు సంతకాలు తీసుకుంటున్నారని అలాంటప్పుడు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. మీ భూములు మీకు కావాలంటే ఐక్యమత్యంగా ఉండాల్సిందే అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి అనంతరెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు కోట్ల నరోత్తంరెడ్డి, ముదిగొండ రవియాదవ్, కొత్త మాణిక్ రెడ్డి, కొత్త నర్సింహ్మారెడ్డి, దేశముల్ల ఆంజనేయులు, సుధకర్ యాదవ్, నరేందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు కుమ్మరి రాము, చాకలి శ్రీనివాస్ , అంజయ్యగౌడ్, కొత్తపల్లి తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఎన్కేపల్లిని సందర్శించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
08 జూన్ 2025

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

- నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు కూచుకూల రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి, జూన్ 7 (జనం సాక్షి) :** నాగర్‌కర్నూల్ నియోజకవర్గం అర్హులైన నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచిపూడి రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల ఎంజేఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఉచిత సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర హామీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో పూరి గుడిసె గాని, మట్టి ఇల్లు ఉండకూడదనే దృఢ సంకల్పంతో ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ప్రజా పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించామని అదేవిధంగా పేదలకు అందవలసిన సంక్షేమ పథకాలను అందే విధంగా కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో డబల్ బెడ్ రూమ్ అని మాయ మాటలు చెప్పి కాలయాపన చేశారని గుర్తు చేశారు. గ్రామాలలో ఇప్పటికీ గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు తప్ప ఏవి కూడా లేవని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో ఎవరికి కూడా లంచాలు ఇవ్వకూడదని, ఎవరైనా అట్టి విషయాలకు పూనుకుంటే మా దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు తెలిపారు. గత ఎన్నికల్లో బిజినేపల్లి మండలం నన్ను ఆశీర్వదించినందుకు అత్యధికంగా 685 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇండ్లు మంజూరు కానీ పేదలు ఎవరు కూడా ధైర్య పడవద్దు అని రెండో విడతలు అందరికీ మంజూర ఏవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజులలో అనేక సంక్షేమ పథకాలు రాబోతున్నాయి కాబట్టి నియోజకవర్గం న్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకొని ముందుకు సాగుదామని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రజలకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ. ఎంపీడీవో కథలప్ప, ఏఈలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు, బంగారి పర్వతాలు, అమృత్ రెడ్డి, సైదులు, తిరుపతయ్య, పండ్ల పాషా, ఖలీల్, నజీర్, ముక్తార్, వెంకటస్వామి, అంజి, శ్రీనివాస్ గౌడ్, తిరుపతయ్య, భగవంతు గౌడు, నాగేష్, వీరేందర్, శ్రీకాంత్, రామచందర్, ఎల్ వెంకట్, బాల్రాజ్, ప్రేమ్లాల్, మాన్య నాయక్, ఈశ్వర్, మిద్దె సూరి, మహేందర్, వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత స్వయం ఉపాధిలో రాణించాలి

- ఎస్సై కే. శ్రీనివాసులు



**బిజినపల్లి, జూన్ 7 (జనంసాక్షి) :** ఉన్నత విద్యాభ్యాసం ఉద్యోగాలు లభించలేదు నిరాశ చందకుండా స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాణించాలని ఎస్ఐ కె శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో రవీందర్ అనే యువకుడు ఆన్లైన్ నెట్ జిరాక్స్ సెంటర్ ను నూతనంగా ఏర్పాటు చేసుకోవడంతో ఎస్సై శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఎన్నో టెక్నికల్ కోర్సులు, వ్యాపార రంగాలలో ప్రతిభ కనబరిచి జీవితంలో ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అలాగే ఎందరికో ఉపాధి కల్పించవచ్చని సూచించారు. కేవలం ఉద్యోగాల కోసమే చదవడం కాకుండా స్వయంగా ఉపాధి పొందుతూ ఇతరులకు కూడా ఉపాధి కల్పించడం ద్వారా సమాజంలో మంచి గుర్తింపు పొందవచ్చు అని సూచించారు.

## బక్రీద్‌కు పటిష్ట బందోబస్తు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 7 (జనం సాక్షి) :** బక్రీద్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలో ఈద్గాల వద్ద, మసీదుల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు సిబ్బంది డిఎస్పి నల్లపు లింగయ్య నారాయణపేట జిల్లా కేంద్రంలోని బువ్వమ్మ గుట్ట ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శాంతియుతంగా తమ పండుగలు జరుపుకోవాలని డీఎస్పీ తెలిపారు. డిఎస్పీ తో పాటు నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు తది తరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 7 (జనం సాక్షి) :** విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యంఅని రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా క్రీడల అధికారి శెట్టి వెంకటేష్ అన్నారు. శనివారం నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నెల రోజులపాటు వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర జాతీయస్థాయిలో మన నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలనిఅన్నారు. క్రీడలు ఆడడం వల్ల చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉంటారని ప్రతిని త్యం విద్యార్థులు పిల్లలకు వేసవి శిక్షణ శిబిరానికి పంపిస్తే వాళ్లు క్రీడల్లో మంచి ప్రతిభను కనబరుస్తారని అన్నారు. నిజమైన ఆరోగ్య వంతులు క్రీడాకారులు లేని క్రీడా స్ఫూర్తిని చాటి నారాయణపేట జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రమేష్ పిటిలు రమణ సాయినాథ్ క్రీడాకారులు కనకప్పలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**వనపర్తి బ్యూరో, జూన్ 7 (జనంసాక్షి) :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి వి.రజని గారి ఆదేశానుసారం అప్పాయిపల్లి, కాశీంనగర్ గ్రామాల్లో జూన్ 14 వ తేదీన జరుగబోయే జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల కు సంబంధించి రాజీ మార్గం ద్వారా కేసుల ను పరిష్కరించుకోవచ్చునని, లోక్ అదాలత్ కర పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారా లీగల్ వాలంటీర్‌లు ప్రతాప్ రెడ్డి, రవీందర్, కొమ్ము వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోదరభావంతో కలిసిమెలిసి ముందుకు సాగాలి



**నాగర్‌కర్నూల్ ఆర్సీ, జూన్ 7 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ ఇస్లాం మతానికి మూల స్తంభాలైన ఈమాన్ నమాజ్ రోజా జకాత్ హజ్ సూత్రాలను పాటిస్తూ ముస్లింలు సోదర భావంతో ముందుకు సాగుతూ పండగలను జరుపుకోవడం హర్షనీయమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మానవాళిని జాగృతపరిచి, మనలోని త్యాగనిరతిని చాటిచెప్పే పవిత్రమైన ఈ వేడుకను సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్



**పటాన్‌చెరు, జూన్ 7 (జనంసాక్షి) :** ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ జయలక్ష్మి నగర్ కాలనీకి చెందిన కె. పున్నయ్యగత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన వైద్య కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వైద్యం కోసం మంజూరైన రెండు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఎంఎల్ఏ జిఎంఆర్ చేతుల మీదుగా పున్నయ్య కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టీసీ యాత్రా ప్యాకేజీని సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 7 (జనం సాక్షి) :** వివిధ యాత్రా స్థలాలకు ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజీతో నడిపించే బస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో ఆర్టీసి మార్కెటింగ్ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్యాకేజీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి యానగుంది మేడలు కొని అరుణాచలం వరకు ప్రత్యేక రాయితీతో బస్సులు నడపడం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉందని అన్నారు. యాత్రలకు సామూహికంగా వెళ్లే కుటుంబాలు, విద్యార్థిలు, వివిధ సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి మార్కెట్ కమిటీ సభ్యులు హన్మంతు, ఎల్.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారికి మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి



**మక్తల్, జూన్ 7 (జనంసాక్షి) :** మండల పరిధిలోని జక్లేర్ గ్రామ చెరువు కట్టపై రహదారి అధ్వానంగా ఉందని తక్షణమే రహదారికి మరమ్మతులు చేపట్టాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ జక్లేర్ చెరువు కట్టపై గల రహదారిపై నిరంతరం అనేక వందల వాహనాలు తిరుగుతుంటాయని రహదారి కంకరమయమై ప్రయాణికుల ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో దొరోల్ల కృష్ణయ్య, కిష్టప్ప ఉన్నారు.

# భూ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- రైతు దువ్వాల లింగయ్య ఆరోపణ
- ఎన్నిసార్లు పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు





**నంగునూర్, జూన్ 7 (జనం సాక్షి) :** తనకు సంబంధించిన భూమిలో లక్ష్మీ మెగా టౌన్ షిప్ అక్రమంగా కబ్జా చేసి వెంచర్ వేశారని సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామానికి చెందిన రైతు దువ్వల లింగయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా దువ్వల లింగయ్య, అతని కుమారుడు దువ్వల రాజు మీడియాతో మాట్లాడుతూ ముండ్రాయి గ్రామంలోని సర్వే నంబర్ 170లో తమకు సంబంధించిన ఒక ఎకరా ఒక గుంట(41 గుంటలు)కబ్జాకు గురైందని వాపోయాడు. అక్రమంగా తన భూమిలో నాంచార్ల పరిపూర్ణ చారి, మాధవ శెట్టి బలరాములు, శేఖర్ కమ్మగొని, నాంచార్ల బ్రహ్మచారి, తోట బాబు, తోటరామ్ కలిసి హైదరాబాద్ డిటిసిపి అప్లికేషన్ తోవెంచర్ చేశారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. వెంచర్ చేసిన ప్లాన్ ప్రకారం 13 ఎకరాల 404 సెంట్లు మాత్రమేనని, అక్రమంగా వెంచర్ వేసిన దానితో కలుపుకుని 14 ఎకరాల 10 గుంటలు ఉందని చెప్పారు. ఒక ఎకరం భూమి కబ్జా చేశారని, తమ భూమి ఉందని అడుగగా మాట్లాడుదాం నీ భూమి ఎటు పోదని అన్నారని తెలిపారు. పలు మార్లు సిద్దిపేట డీ టీ సీ పీ లో పిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు నిబంధనల ప్రకారం 12 అడుగుల గోడ నిర్మించకూడదని తాను వేసిన ఆర్టిఐ సమాచారం లో ఉన్నదని తెలిపారు. గోడ నిర్మించకూడదని అడిగితే ఏం చేస్తావో చేసుకో అన్నారని తెలిపారు. ఇదివరకు ఉన్న పానాది నక్ష బాటలను పూర్తిగా లేకుండా చేశారని అన్నారు. తమ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని తమకు రావలసిన భూమి ఇప్పించాలని అధికారులను కోరారు.

# రైతుల ఆర్థిక అభ్యున్నతికి కృషి

- రుద్రారంలో పిఎసిఎస్ దుకాణాల సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్‌చెరు, జూన్ 7 (జనంసాక్షి) :** వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునికతను జోడించి అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రైతుల ఆర్థిక అభ్యున్నతికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు దన్నుగా నిలవాలని ఆయన కోరారు. పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని పిఎసిఎస్ ఆవరణలో 40 లక్షల రూపాయలతో నిర్మించిన దుకాణాల సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని రైతులు పండించిన పంటల నిలువ కోసం ఆధునిక గోదాములు నిర్మించడం జరిగిందని తెలిపారు. దుకాణాల సముదాయాలు ద్వారా పిఎసిఎస్ లకు ఆర్థిక లభ్యత పెరుగుతుందని తెలిపారు. రానున్న వర్షాకాలంలో అర్హులైన రైతులకు. రుణాలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు ఆర్థిక అభ్యున్నతిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజరైన పిఎసిఎస్ చైర్మన్ పాండు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు హరిప్రసాద్ రెడ్డి, రాజు, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, పాలక మండలి డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై కార్యకర్తలకు అవగాహన



**చిలప్‌చేడ్, జూన్ 7 (జనంసాక్షి) :** మండల కేంద్రమైన చిలప్ చేడ్ లో శనివారం నాడు బిజెపి పార్టీ మెదక్ జిల్లా వన్ నేషన్ వన్ ఎలక్షన్ కో కన్వీనర్ చిలప్ చేడ్ మండల ఇన్చార్జి వెల్కన్నె రాజేందర్ మండల బిజెపి నాయకులకు కార్యకర్తలకు వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమంపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలతో మీటింగ్ నిర్వహించడం జరిగింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంటే కొంతమందికి అవగాహన లేకపోవడంతో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంటే ఏమిటో అని అనుకుంటున్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అంటే మన భారత దేశంలో ఏ రాష్ట్రంలో అయినా అసెంబ్లీ ఎన్నికలు గాని పార్లమెంట్ ఎన్నికలు గాని భారతదేశం మొత్తంలో ఒకేసారి జరిగే విధానాన్ని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిపాదించడం జరిగింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలలో విడతలవారీగా కాకుండా ఒకేసారి ఎన్నికలు జరిగితే లక్షల కోట్ల ఆదాయం మన ప్రజలకు మిగులుతుందని భావించి మన ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెడుతున్నారు దీనికి అనుకూలంగా వన్నేషన్ వన్ ఎలక్షన్ కొరకు బిజెపి పార్టీ తరఫున ప్రతి కార్యకర్త ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా ప్రతి గ్రామ బూతు స్థాయిలో ప్రతి ఒక్కరూ చెట్లను నాటాలని మొక్కలను నాటడం జరిగింది. చిలప్ చెడ్ మండల బిజెపి అధ్యక్షుడు అజ్జమర్రి నగేష్ మాట్లాడుతూ శ్రీ గౌరవనీయులు దేశ ప్రధానమంత్రి మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చాడు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా వన్ నేషనల్ వన్ ఎలక్షన్ కోకన్వీనర్ చిలిపి చెడ్ మండల ఇంచార్జి వెల్మకన్న రాజేందర్ చిలిపిచెడ్ మండల వన్ నేషనల్ వన్ ఎలక్షన్ కన్వీనర్ శ్రీకాంత్ గౌడ్ కోకన్వీనర్ రామకృష్ణ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు చంద్ర రెడ్డి రాజ గౌడ్ శేఖర్ మండల సీనియర్ నాయకులు యాదగిరి మల్లేశం ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పాఠశాల భవనం కూలింది

- జిల్లా విద్యాధికారిని సస్పెండ్ చేయాలి
- ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి
- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ముధోల్, జూన్ 08 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని అంతర్నీ పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న భవనం కూలడంతో ముగ్గురు విద్యార్థులు గాయాల పాలు కాగా వారిని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ బైంసా ఏరియా ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరావ్ పటేల్ మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న భవనాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే ఈ ఘటన జరిగిందని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని అందుకు బాధ్యులైన జిల్లా విద్యాధికారిని తక్షణమే సస్పెండ్ చేసి, పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని పాఠశాలలో ఉన్న సమస్యల పట్ల పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న తరుణంలో అధికారులు పాఠశాలల ను సరి చేసుకోవాల్సింది పోయి నిర్లక్ష్యం గా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ ఘటన విషయంలో ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా తక్షణమే ఆయా గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను కూల్చివేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల కు వచ్చే చిన్నారుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందన్నారు. మండల విద్యాధికారులతో మాట్లాడి నియోజకవర్గంలో శిథిల భవనాలు ఎక్కడెక్కడ ఉన్నాయో, తెలుసుకొని నివేదికను ప్రభుత్వానికి అందించడం జరుగుతుందన్నారు. ఈ సంఘటన జరగడం దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు.

## న్యాయం చేయాలని దివ్యాంగుడి ఆందోళన



**పాలకుర్తి, జూన్ 07(జనంసాక్షి) :** 16 సంవత్సరాల క్రితం మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు రూపాని సాలయ్య కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేశారని తనకు న్యాయం చేయాలని మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మండుటెండలో బైటాయించి, ఆంధోళన చేశాడు. ఈ సందర్భంగా సాలయ్య మాట్లాడుతూ గ్రామానికి చెందిన చింతం మహేందర్ వద్ద 5, 20 ఎకరాలు వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి తన భార్య యాదమ్మ పేర రిజిస్ట్రేషన్ కూడా చేయించానని తెలిపారు. ఇప్పుడు అదే గ్రామానికి చెందిన చింతం వెంకన్న అనే వ్యక్తి తాను కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేసి సాగు చేసుకుంటున్నాడని తనకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ను కోరారు.

## భూ వివాదంలో ఒకరిపై కేసు

**బెల్లంపల్లి, జూన్ 7, (జనంసాక్షి) :** భూ వివాదంలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల ఎస్సై కే ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నెన్నెల మండలం నందులపల్లి గ్రామంలో దుర్గం చంద్రయ్య ఇంటికి పక్కన ఉండే బోర్లకుంట రవి అనే వ్యక్తి చంద్రయ్య ఇంటి సరిహద్దులోకి వచ్చి హద్దులు జరుపగా ఎందుకు హద్దులు జరుపుతున్నావని చంద్రయ్య ప్రశ్నించగా రవి ఇష్టం వచ్చినట్లు తిట్టి కర్రతో దాడి చేయడంతో గాయాలు అయ్యాయని, బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ వివరించారు.

## శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**భూపాలపల్లి, జూన్ 7 (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం నాగారం,మోరంచ పల్లి గ్రామంలో శిలాఫలకం ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు.గ్రామంలో మంజూరైన తొమ్మిది ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శుక్రవారం రోజున శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.వేసిన కొద్ది గంటల వ్యవధిలోనే శుక్రవారం రాత్రి శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు.కాంగ్రెస్ ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంతటి పనులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఘాటుగా వ్యాఖ్యానించారు.ఏదైనా ఉంటే వ్యక్తిగత విషయాలు ఉంటే ఉండనివ్వండి కానీ.అభివృద్ధికి అడ్డుపడద్దని.శిలాఫలకాన్ని ధ్వంసం నికి పాల్పడి న దుండగులను అదుపులోకి తీసుకొని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని మాజీ సర్పంచ్ దాసరి రవి తీవ్రంగా ఖండించారు దోషులను కఠినంగా శిక్షించాలని వారు కోరుతున్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

- ఏఎస్పి రాజేష్ మీనా



**ఖానాపూర్ జూన్ 07 (జనం సాక్షి) :** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే శాఖా పరమైన కఠిన చర్యలు తప్పవని నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా హెచ్చరించారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు గుర్తింపు ఉన్న విత్తన విక్రయ కేంద్రాలలోనే కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన వెంటనే విత్తనాలకు సంబంధించి రసీదు పొందాలని సూచించారు. అలాగే విత్తన విక్రయదారులు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని నాసిరకమైన నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఎస్పీ వెంట సిఐ సిహెచ్.అజయ్, రాహుల్ గైక్వాడ్ ఉన్నారు.

## శితిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల కూల్చివేత



**నిర్మల్ బ్యూరో, జూన్ 07,(జనంసాక్షి)** జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల భవనాల కూల్చివేతకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కుభీర్ మండలంలోని అంతర్ని గ్రామంలో ప్రభుత్వ పాఠశాల భవనం కూలిన ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. కూల్చివేతకు అనుమతులు తీసుకున్నప్పటికీ, ఇటీవలి వర్షాల కారణంగా ఆలస్యమైందని వెల్లడించారు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారని, వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని, ప్రమాదం లేకుండా క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని పలు పాఠశాలల శిథిల భవనాల కూల్చివేతకు రోడ్లు, భవనాల శాఖ నుంచి అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తీసుకొని తక్షణమే కూల్చివేత ప్రక్రియ చేపట్టనున్నామని తెలిపారు. విద్యార్థులు భద్రతాయుత వాతావరణంలో చదివేలా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు.

## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలి

- శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్



**నస్పూర్, జూన్ 7, (జనంసాక్షి):** సింగరేణి ఉద్యోగులు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ అన్నారు.శనివారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పి 3 గనిలో "ఫాటల్ ఫ్రీ జూన్" పేరుతో ఉద్యోగులకు రక్షణ పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రతి సంవత్సరం జూన్ మాసంలో సింగరేణి సంస్థలో ఏదో ఒకచోట గనిలో ప్రమాదాలు జరిగి కార్మికులు మరణిస్తున్న నేపథ్యంలో ప్రతి ఏటా జూన్ మాసంలో "ఫాటల్ ఫ్రీ జూన్" అనే పేరుతో ఉద్యోగులకు ప్రత్యేక భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణతో పని చేయాలని,ఉద్యోగుల రక్షణ పై వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని,రక్షణ అనేది వారి ఇంటి నుండే ప్రారంభం కావాలని సూచించారు. ఉద్యోగులందరూ భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి 1,3 గనుల గ్రూప్ ఏజెంట్ చిప్ప వెంకటేశ్వర్లు,ఏరియా రక్షణాధికారి విజయ్ కుమార్, గని మేనేజర్ వెంకట్రావు,గ్రూప్ ఇంజనీర్ సాంబశివరావు,గని రక్షణాధికారి మహేందర్,సంక్షేమ అధికారి ఎస్.సాధన్,గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ మురళి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ



**బెల్లంపల్లి, జూన్ 7 (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామంలో శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇళ్ళు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కారుకూరి రాంచందర్ మాట్లాడుతూ పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయని బిఆర్ఎస్ పార్టీకి ఇందిరమ్మ ఇళ్ల విషయంలో మాట్లాడే అర్హత లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను దోచుకున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించి వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈకార్యక్రమాల్లో దుగ్నేపల్లి తాజా మాజీ సర్పంచ్ డోలే సురేష్, నాయకులు కాసిపాక విజయ్, కారోబార్ మల్లికార్జున్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదలకు సొంతింటి కల సాకారం

- చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి



**చెన్నారావుపేట, జూన్ 7(జనం సాక్షి):** కాంగ్రెస్ తోనే సొంతింటి కల సాకారం అవుతుందని చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి అన్నారు. శనివారం జల్లి గ్రామంలో మర్రి సురేష్, దారావత్ విజయలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గులు పోయించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు లేని ఊరు ఒక్క గ్రామం కూడా లేదని, పదేళ్లలో పరిపాలించిన బి ఆర్ఎస్ పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ సిద్దన రమేష్, తప్పెట రమేష్, చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, గ్రామ అధ్యక్షులు బాదావత్ బాలు నాయక్, జరుపుల బిక్షం, జరుపుల ప్రవీణ్, కిషన్, రాజు, మంద శంకర్, శివ, జరుపుల సురేష్, శ్రీనివాస్, మెండె విజేందర్, అంబాల రంజిత్ కూమార్, మహమ్మద్ ఆసిఫ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


## క్రీడల ద్వారా స్నేహభావాన్ని పెంపొందించుకోవాలి

- ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సింగపురం దయాకర్




**స్టేషన్ ఘన్పూర్, జూన్ 07 ( జనం సాక్షి ) :** క్రీడల ద్వారా స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సింగపు రం దయాకర్ అన్నారు. జనగాం జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ బి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు విద్యా జ్యోతి కళాశాల,ఫాదర్ కొలంబో స్కూల్ మైదానంలో ఫుట్బా ల్ వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని పిడి ఫుట్బాల్ కోచ్ సింగపురం మహేష్ ఆధ్వర్యంలో మే 1 నుడి జూన్ 6 వ తేదీ వరకు నిర్వహించారు. ఈ శిక్షణ శుక్రవారంతో ముగిసింది.ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథి గావిచ్చేసినటువంటి ఫాదర్ కొలంబో స్కూల్ హెచ్ఎం, కరస్పాండెంట్ రేవ్ ఫాదర్ వై థామస్ కిరణ్ కుమార్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫుట్బాల్ ఆట కేరాఫ్ గా మహేష్ ఫుట్బాల్ అకాడమీ నిలిచిందన్నా రు.క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు చెడు అలవాటు లకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడాకారు లు నెలరోజుల పాటు ఉచిత ఫుట్బాల్ శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసినటువంటి ఫిజికల్ డైరెక్టర్ కోచ్ సింగపురం మహేష్ ని, క్రీడాకారులను అభినందిం చి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.ముఖ్యఅతిథి మాజీ ఎంపీటిసీలపోరం అధ్యక్షుడు సింగపురం దయా కర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు నేర్చుకున్న ఆటను ఇక్కడికే పరిమితి కాకుండా గ్రామా నికి మంచి పేరు తీసుకొస్తూ గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు.

## తొలకరికి పులకరించిన బెబ్బులి పులి



**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి):** కొద్ది రోజుల నుంచి ఎండలు దంచి కొడుతుండడంతో అడవిలోని వన్యప్రాణులన్నీ ఎండకు విల విల లాడిపోయాయి. ఉన్నట్టుండి వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు రావడంతో ఆకాశంలో మబ్బులు కమ్ముకుని తొలకరి వర్షాలు కురుస్తుండడంతో ఆడవులన్ని పచ్చగా మారి కొత్త శోభను సంతరించుకున్నాయి. దీంతో అడవి జంతువులన్నిటికి ఉపశమనం లభించినట్టయింది. తొలకరికి కురుస్తున్న వర్షాలకు ఓ బెబ్బులి పులి పులకరించి పోతూ గంభీరంగా అడవిలోంచి నడుచుకుంటూ వస్తున్న దృశ్యం మహారాష్ట్రలోని యావత్ మాల్ జిల్లా తిప్పేశ్వర్ పులుల అభయారణ్యంలో కనువిందు చేసింది. ఈ ఫోటోను ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ తన కెమెరాలో బంధించాడు.

## దేశహితం కోసం ప్రధాని మోదీ ఎన్నో మార్పులు

- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**నిర్మల్ బ్యూరో, జూన్ 06 (జనంసాక్షి) :** దేశహితం కోసం ప్రధాని నరేంద్ర మోదీ తన 11సంవత్సరాల పాలన లో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్అన్నారు.శనివారం భైంసా పట్టణం లోని ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో మోదీ 11 సంవత్సరాల పాలన పై ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. నోట్ల రద్దు చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ నిర్ణయంతో పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ను చిన్నభిన్నాం చేసిన ఘనత మోదీ దే నన్నారు. ఆపరేషన్ సింధూర్ తో శత్రు దేశాన్ని గజ గజలాడించమన్నారు. ఒకే చట్టం ఒకే దేశం నినాదం తో 370 ఆర్టికల్‌ను రద్దు చేశామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అయ్యాయన్నారు. కేంద్రం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజల్లో తీసుకెళ్లాలని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం గా ముందుకు సాగాలన్నారు. అనంతరం 11సంవత్సరాల పాలన ప్రోగ్రాం కన్వీనర్ గా ఎన్నికైనా ముల్లవార్ అనిల్, కో కన్వీనర్ బండారి దిలీప్ ను శాలువ తో సత్కరించారు. కార్యక్రమం లో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, పట్టణ అధ్యక్షులు రావుల రాము, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుపోతుల మల్లేష్,నాయకులు గాలి రవి,తుమొల్ల దత్తాత్రి తదితరులు ఉన్నారు.

## మోయలేని భారంగా మారిన ప్రయివేట్ చదువులు


- ఫీజుల నియంత్రణ ఎలా ?
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్



**ములుగు ప్రతినిధి, జూన్ 07(జనంసాక్షి) :** విద్యా సంవత్సరం ప్రారంభంతో విద్యార్థులు పాఠశాలల్లో చేరుతున్నారు. పిల్లల్ని ప్రైవేటు స్కూల్స్‌కు పంపేందుకు పేరెంట్స్ ఇష్టపడుతున్నారు. వారి నమ్మకాన్ని అవకాశంగా మలుచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలు భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని శ్రీకాంత్ కోరారు. పోటీ పరీక్షల్లో నెగ్గుకురావాలంటే ప్రైవేట్ స్కూళ్లలో చదవాలన్న భావన వల్ల తల్లిదండ్రులు ప్రైవేట్ చదువులపై మొగ్గు చూపుతున్నారు. దీంతో తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి పనిచేసిన డబ్బంతా పిల్లల ఫీజుల కోసం ఖర్చు చేస్తున్నారు. ప్లే స్కూల్స్, టెక్నో, ఇంటర్నేషనల్, ఈ–టెక్నో, ఒలింపియాడ్ వంటి పేర్లతో నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రుల నుండి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. పేరెంట్స్ నమ్మకాన్ని అవి అవకాశంగా మలుచుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలనీ కోరారు.

## అంగన్వాడీ నూతనభవనాలకు నిధులు మంజూరు

- ఐటీ శాఖ మంత్రికు కృతజ్ఞతలు



**మహదేవపూర్, జూన్ 7 (జనంసాక్షి) :** మహదేవపూర్ మండలంలో అంగన్వాడీ నూతన భవన నిర్మాణాలకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులను మంజూరు ఇచ్చిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు. సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి. మండలకాంగ్రెస్ అధ్యక్షులు అక్బర్ ఖాన్ మాట్లాడుతూ. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మహదేవపూర్ మండలం పలుగుల అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి రూ.12 లక్షలు మద్దులపల్లి, రూ 12 లక్షలు అంబటిపల్లి రూ12 లక్షలు బెగులురు రూ.12 లక్షలు. పలిమెల మండలం లేంకలగడ్డ గ్రామం అంగన్వాడి నూతన భవనాలు నిర్మాణానికి రూ.20 లక్షల నిధులను మంజూరు చేసినందుకు మంత్రి శ్రీధర్ బాబుకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి. మాజీ ఎంపీపీ రాణి భాయి. మాజీ జడ్పిటిసి గుడాల అరుణ. మాజీ సింగిల్ విండోచైర్మన్ వామన్ రావు. యూత్ అధ్యక్షులు కటకం అశోక్ . కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

జనంసాక్షి www.janamsakshi.org | ఆదివారం 08 జూన్ 2025

# జనంసాక్షి ఎడిటర్ రెహమాన్‌పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలి

**కరీంనగర్ బ్యూరో, జూన్ 7 (జనంసాక్షి) :** జనంసాక్షి పత్రిక ఎడిటర్ ముజీబుర్ రెహమాన్ పై కేసు నమోదు చేయడం అప్రజాస్వామికమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తక్షణమే అక్రమ కేసు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతులను నొక్కడంలో భాగంగానే అక్రమకేసుల బనాయింపు అని అన్నారు. కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతాంగం జరుపుతున్న పోరాటంలో రెహమాన్ ను బాధ్యుడిగా పేర్కొంటూ ఆయనపై అక్రమ కేసు బనాయించడం సరైంది కాదన్నారు. ఇది ముమ్మాటికీ ప్రశ్నించేవారి గొంతునొక్కడమేనని, బాధ్యతాయుతమైన పత్రిక ఎడిటర్ పై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమన్నారు. ప్రజలతో పాటు ఆందోళనలో పాల్గొనకపోయినప్పటికీ, రైతుల ఆందోళనకు సంబంధించిన వార్తలు ప్రచురించినందుకు జర్నలిస్టు రెహమాన్ ను ప్రధాన



నిందితుల్లో చేర్చడం దుర్మార్గమని అన్నారు. వ్యతిరేక వార్తలపై ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయాలి తప్ప అక్రమంగా కేసులు నమోదు చేయటం సరికాదని సూచించారు. పెద్ద ధన్వాడలో ఇథనాలు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన నిరసనలో ప్రత్యక్షంగా రెహమాన్ ఘటనాస్థలిలో లేకపోయినా ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజోలి పోలీసులు కేసు నమోదు చేయడం కక్ష సాధింపు చర్యలో భాగమన్నారు. ఇది ముమ్మాటికి పత్రిక స్వేచ్ఛపై దాడి చేయడమే అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల నిరసన, వ్యతిరేకతను కళ్లకు కట్టినట్లు ప్రచురించడంతోనే ఫ్యాక్టరీ యాజమాన్యం తట్టుకోలేకపోకనే ఇటువంటి కక్ష కట్టి అక్రమ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. పర్యావరణానికి, జల కాలుష్యానికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపించి జనం సాక్షి సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 7 (జనం సాక్షి) :** కామారెడ్డి పట్టణంలోని కోర్ట్ ఆవరణలో గల ఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం నమాజ్ చేసి త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని అందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగని త్యాగాల ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు సమస్త జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని బక్రీద్ పండుగ విశ్వమానవాళికి అందిస్తున్నదని తెలిపారు. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని అన్నారు. సకల మతవిశ్వాసాలను, సంప్రదాయాలను గౌరవిస్తూ రాష్ట్రంలో దేశంలో పాలన కొనసాగాలని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు శాంతియుతంగా కలిసిమెలసి జీవించేలా, గంగా జమునా తహజీబ్‌ను కాపాడుకుంటూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాతో ప్రార్థించానని అన్నారు. తెలంగాణ ఆధ్యాత్మిక పరంపరను కొనసాగాలని అల్లా దయ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## జ్వరం సిరప్ తాగి చిన్నారి మృతి

- మరో నలుగురు చిన్నారులకు అస్వస్థత



**అల్లాదుర్గం, జూన్ 7 (జనంసాక్షి) :** జ్వరం సిరఫ్ తాగి ఐదేళ్ల చిన్నారి మృతిచెందగా, మరో నలుగురు చిన్నారులు అస్వస్థత గురైన సంఘటన అల్లాదుర్గంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల బంధువుల కథనం ప్రకారం, అల్లాదుర్గం గ్రామానికి చెందిన సిద్ధప్ప, సాయమ్మ దంపతులకు ఐదుగురు సంతానం, ఇద్దరు కుమారులు, ముగ్గురు ఆడపిల్లలు, ఈ చిన్నారులకు జ్వరం రావడంతో శుక్రవారం రోజు ఇంట్లో ఉన్న జ్వరం సిరప్, పిల్లలకు వేయమని భార్యకు చెప్పి భర్త బయటకు వెళ్లినట్లు బంధువులు తెలిపారు. భార్య సాయమ్మ ఐదుగురు పిల్లలకు జ్వరం మందు వేయడంతో చిన్నారులు అస్వస్థతకు గురి కాగా, ఐదు సంవత్సరాల చిన్నారి ప్రియ మృతిచెందగా, మిగతా నలుగురిని చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారి మృతి పట్ల బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్థానిక పోలీసులు విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు.

## ఘనంగా పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- రోహితన్న యువసేన సభ్యులు రక్త దానం
- జిల్లా ఆస్పత్రి మాతా శిశు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి పండ్ల పంపిణీ
- కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**తాండూరు, జూన్ 7 (జనంసాక్షి) :** మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం తాండూరులో ఘనంగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోహిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని ఆయన నివాసంలో కేక్ కట్ చేసి జనహృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్వీ, రోహితన్న యువసేన ఆధ్వర్యంలో పట్టణంలోని శివాజీ చౌక్ లో నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. రోహిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని ఆయన నివాసంలో



పండుగ వాతావరణం నెలకొంది. బిఆర్ ఎస్ పా ర్టీ నాయకులు, అభిమానులు కలిసి రోహిత్ రెడ్డి చేత భారీ కేక్ లు కట్ చేయించి అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా నాయకులు అభిమానులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## తప్పుడు ప్రచారాన్ని ఖండించిన ది సిటిజన్ కౌన్సిల్

- ది సిటిజన్ కౌన్సిల్ సంయుక్త కార్యదర్శి బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి



**రాజేంద్రనగర్, జూలై 7 (జనం సాక్షి) :** ది సిటిజన్ కౌన్సిల్ సంస్థ ఓ బిల్డర్ ఇంటిపై వెళ్లి డబ్బులు వసూలుకు పాల్పడుతుందంటూ నిన్న జరిగిన తప్పుడు ప్రచారానికి ది సిటిజెన్ కౌన్సిల్ కు ఎలాంటి సంబంధం లేదని ది సిటిజన్ కౌన్సిల్ సంయుక్త కార్యదర్శి బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం డాలర్ హిల్స్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ది సిటిజెన్ కౌన్సిల్ సంస్థ కేవలం ప్రజల సమస్యలు వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని ఇందులో ని సభ్యులంతా స్వచ్ఛందంగా సమస్యలపై పరిష్కారం కోరేవారేనని అలాంటి ది సిటిజెన్ కౌన్సిల్ సభ్యులు ఒకవేళ బ్లాక్ మెయిల్ కు పాల్పడినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుని వారి సభ్యత్వం రద్దు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ది సిటిజన్ కౌన్సిల్ సభ్యులు అందె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి చెరువు నుండి తీవ్ర దుర్గంధం

- వాసనను తట్టుకోలేకపోతున్న కాలనీ ప్రజలు



**సంగారెడ్డి, జూన్ 7 (జనం సాక్షి) :** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి శిల్పా వెంచర్ సమీపంలో గల చెరువు నుండి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండడంతో కాలనీ ప్రజలు భరించలేకపోతున్నారు. ముక్కుపుటాలు పలికి పోయేంత వాసన వస్తుండడంతో చెరువును పరిశీలించగా తెల్ల రంగు ఉన్న నీళ్లు రంగు మారడంతో నీళ్లలో ఏవైనా కెమికల్ వేశారా, లేదంటే కోళ్ల వ్యర్థాలు చెరువులో పడవేశారా అన్న అనుమానాలు వస్తున్నాయి. మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వగా చెరువులో బ్లీచింగ్ పౌడర్ వేసి వెళ్ళిపోయారు. వాసన మాత్రం తగ్గకపోవడంతో శిల్పా వెంచర్ లోని ప్రజలు దుర్వాసనకు ఇండ్ల నుండి బయటకు రావడానికి భయపడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి చెరువులో నుండి వస్తున్న దుర్వాసన రాకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## అవినీతి లేని పాలన ప్రధాని మోడీకే సాధ్యం

- ప్రజల సంక్షేమమం, దేశ రక్షణ కోసం ప్రధాని కృషి
- బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే

**సంగారెడ్డి, జూన్ 7 (జనం సాక్షి) :** దేశంలో అవినీతి లేని పాలన కేవలం దేశ ప్రధాని నరేంద్ర మోడీకే సాధ్యమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్ పాండే అన్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ పట్టణ, మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో ఎక్కడ కూడా అవినీతి లేకుండా పాలన కొనసాగించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బిజెపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పర్యావరణ సంరక్షణ పేరుతో 45 రోజులు ప్రతి వార్డులలో ఐదు మొక్కలను నాటాలనే కార్యక్రమాన్ని అలాగే 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎమర్జెన్సీ సంబంధించిన అంశాలను పట్టణ వర్క్ షాప్‌లో



వివరించడం జరుగుతుందన్నారు. నిర్వహించడం జరిగింది. అనంతరం ముదిరాజ్ సంగం భవన్ శివాజీ నగర్ లో మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దోమల విజయకుమార్, కసినివాసు, పట్టణ ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్ రెడ్డి, ద్వారక శివ, తులసి ప్రకాష్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మీనా గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మందుల నాగరాజ్, కడమంచి దుర్గయ్య, బాల మురళి, గుర్నాథ్, తేజస్విని, రాజు ప్రవీణ్, సునీల్ , మనీ మంజరి, రామచందర్,లింగమూర్తి, సాయి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భాజపా మరింత బలోపేతం దిశగా కృషి చేయాలి



**రాజేంద్రనగర్, జూన్ 7 (జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీనీ మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త నడుం బిగించి ముందుకు వెళ్లాలని డివిజన్ ప్రబరీ రంగారెడ్డి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డి. లక్ష్మి నారాయణ పేర్కొన్నారు. శనివారం మైలార్ దేవ్పల్లి డివిజన్ 2 ముఖ్య నాయకుల సమావేశం డివిజన్ ప్రెసిడెంట్ సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. డివిజన్ ప్రబరీ రంగారెడ్డి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మాట్లాడుతూ డివిజన్ ఏర్పడిన తర్వాత మొదటి సమావేశం నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ డివిజన్ కమిటీ పూర్తిచేయాలని, అలాగే వివిధ మోర్చా కమిటీ కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ కె. మల్లేష్ యాదవ్, పార్లమెంట్ కన్వీనర్ ఎస్సిమోర్చా అధ్యక్షుడు జోగు రవి, ఓబీసీ స్టేట్ ఎక్సైట్ మెంబెర్ అడికే రాజు, వై. నర్సి రెడ్డి, అడికే మహేందర్, వల్లూరి శ్రీనివాస్, జె. ఎం శ్రీను, గూడూరి అంజి, గొడుగు కొండల, బల్ల శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



**జడ్చర్ల, జూన్ 7 (జనం సాక్షి) :** బక్రీద్ పండుగ త్యాగనిరతికి నిదర్శనమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బక్రీద్ పర్వదిన వేడుకలను జడ్చర్ల పట్టణంతో పాటు నియోజకవర్గంలో ముస్లిం సోదరులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ సందర్భంగా పట్టణంలోని పలు మసీదుల లతోపాటు ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక నమాజులు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కాంగ్రెస్‌కు హటావో..తెలంగాణకు బచావో...


**ఎడపల్లి, జూన్ 7 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పాలనలో ప్రజలు అంధకారంలో జీవించాల్సి వస్తుందని తరచూ కరెంటు కష్టాలతో ప్రజలు, రైతులు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని అందువల్ల కాంగ్రెస్ కు హటావో తెలంగాణకు బచావో అని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. శనివారం ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామ మాజీ మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బక్రీద్ పండుగను పురస్కరించుకొని మైనార్టీ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగాలకు ప్రతీకగా పిలిచే బక్రీద్ పండుగను మైనారిటీ సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని ఆమె స్పష్టం చేశారు. కాగా, దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్ ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో ఒక్కసారిగా ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ కు హటావో తెలంగాణకు బచావో అంటూ నినాదాలు చేశారు. ఈ మేరకు దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్ మనుమడిని ఎత్తుకొని లాలించడంతో పాటు అనంతరం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ



డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డి, ఎడపల్లి మాజీ ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, నాయకులు దుబ్బాక రవీందర్ గౌడ్, ఆకుల సురేష్, క్రాంతి, సురేష్, నర్సయ్య, రాచర్ల శేఖర్ రాజు, విఠల్ గౌడ్, తెలంగాణ శంకర్, రవిశంకర్ గౌడ్, అల్తాఫ్, ముబీన్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పించిన కేంద్రం ప్రభుత్వం

- బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**మల్దకల్, జూన్ 7 (జనంసాక్షి) :** మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లాభారతీయ జనతా కిసాన్ మోర్చాఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించిన సందర్భంగా శనివారం గాందిచౌక్ లో నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రామంజనేయులు మాట్లాడుతూ రైతుల పక్షపాతి ఆపద్బాంధవుడు నరేంద్ర మోడీ అన్నారు. ఎం ఎస్ పిరెట్లను పెంచి ప్రతి సంవత్సరం క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపి రైతులకు మీరు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అన్ని పంటలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది కిసాన్ సమాన్ నిధి ద్వారా రైతులను నరేంద్ర మోడీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎగ్బోటి, మండల అధ్యక్షులు బి తిరుపతి రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎ వి రెడ్డప్ప, మాజీ సర్పంచ్ దామ నాగరాజు, దామ వెంకటేష్, రాజశేఖర్, దర్శిల్లి, వీరన్న గౌడ్, బిజెవైఎంఅధ్యక్షుడు శివప్రసాద్, నాయికి ప్రబాకర్, తిమ్మప్ప, మున్నెప్ప, కడియాల తిమ్మన్న, చాకలి నాగరాజు, పూజరి శంకరన్న, తాటికుంట నర్శంహులు, నర్శింహులు గౌడ్, విజయ్ బాస్కర్ గౌడ్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రథమ కర్తవ్యం

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు
- విజయవంతంగా జరిగిన మెగా మెడికల్ క్యాంపు

**ఖమ్మం, జూన్ 7 (జనం సాక్షి) :** మనిషి తన జీవితంలో ఆనందంగా జీవితం కొనసాగించడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రథమ కర్తవ్యంగా ఉండాల్సిన అవసరం వుంది అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మంచికంటి భవన్ లో సీపీఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ( బీవీకే) ఆధ్వర్యంలో జరిగిన బిపి, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక కాలంలో మానవుడు తన అవసరాల కోసం సంపాదన ధ్యాసలో పడి తన ఆరోగ్య



విషయంలో నిర్లక్ష్యంగా వుండటం వల్ల చిన్న వయసులోనే చాలా పెద్ద అనారోగ్య సమస్యలతో బారిన పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం వచ్చిన తర్వాత ఎంత డబ్బులు పెట్టినా ఒకసారి ప్రాణం దక్కదని, చిన్నప్పుడు నుంచి ప్రతి మనిషి వ్యాయామం చేయడంతో పాటు రెగ్యులర్‌గా వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు. ప్రతి నెల నెలా తప్పకుండా నిర్వహిస్తున్న ఈ మెడికల్ క్యాంపు జిల్లా ప్రజలకు బాగా ఉపయోగకరంగా వుంది అని కొనియాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బిపి షుగర్ పేషెంట్లకు ఉచిత సేవలు అందించడం గొప్ప విషయం అని తన వంతు సహకారం అందిస్తామని చెప్పారు. రాబోయే కాలంలో ఈ మెడికల్ క్యాంపు సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్లు అళనే ప్రవీణ్ కుమార్, యాలమూడి వినిషా, యాలమూడి వినోద్, సి భారవి, కొల్లి అనుదీప్, జి రాజేష్, జెట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, ఎం. శివనారయణ, షేక్ అఫ్జల్, రామారావు, పి.వాసు, వాసిరెడ్డి వీరభద్రం , నాగేశ్వరరావు, భద్రం, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## షైన్స్‌ను విడుదల చేసిన ఐటీసీ సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్

**ఖైరతాబాద్, జూన్ 7 (జనం సాక్షి) :** ప్రముఖ ఫుడ్ విభాగ ఉత్పత్తుల సంస్థ ఐటీసీ సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్, తమ మామ్స్ మ్యాజిక్ షైన్స్ షైనీ బటర్(వెన్న) కుకీని విడుదల చేసినట్లు ఐటీసీ లిమిటెడ్ బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరే టింగ్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది బటర్ కుకీ ప్రియులకు ఆనంద కరమైన కొత్త అనుభవాన్ని అందిస్తామనే వాగ్దానం చేస్తోందన్నారు. ఒక తల్లి తన బిడ్డలో ప్రతిభను బయటకు తీసుకువచ్చి నట్లే, ఈ కరకరలాడే, వెన్నతో కూడిన కుకీని సున్నితమైన చక్కెర గ్లేజింగ్ ద్వారా ప్రత్యేకంగా తయారు చేశారని పేర్కొన్నారు. ఇది కుకీ యొక్క మెరుపును సజీవంగా తెస్తుంద న్నారు. దీని కోసం, మామ్స్ మ్యాజిక్ నదియా మొయిదుతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కొత్త టీవీసీని విడుదల చేసినట్లు తెలిపారు. రుచి, ఆకృతిని పెంచే ప్రత్యేకమైన మెరిసే చక్కెర గ్లేజింగ్‌తో రూపొందించబడిన, ఈ కుకీలో నోరూరించే వెన్న నింపబడిందని, కుకీ కొరికిన ప్రతిసారీ మహోన్న తమైన, సంతృప్తికరమైన రుచిని అందిస్తుందన్నారు.




## యాపిల్ కొత్త ఓఎస్

**జనంసాక్షి:**ప్రపంచ టెక్ దిగ్గజం యాపిల్ డబ్ల్యూడబ్ల్యూడీసీ 2025లో 'హోమ్‌ఓఎస్' పేరుతో సరికొత్త స్మార్ట్ హోమ్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను ప్రారంభించనున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.ఐఫోన్ కోసం ఐఓఎస్, యాపిల్ వాచ్ కోసం వాచ్‌ఓఎస్, ఐప్యాడ్ కోసం ఐప్యాడ్‌ఓఎస్ వంటి ఎకోసిస్టమ్ పరికరాలకు ప్రత్యేకంగా యాపిల్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను రూపొందించింది. ఇదే తరహాలో ఈ కొత్త ఆపరేటింగ్ సిస్టం యాపిల్ స్మార్ట్ హోమ్ డివైజ్‌లకు ఉపయోగకరంగా మారనుందని చెబుతున్నారు.

**హోమ్‌ఓఎస్‌లోని ఫీచర్లు ఇలా..:**కస్టమైజబుల్ హోమ్ స్క్రీన్: ఐఓఎస్ మాదిరిగానే వినియోగదారులు వాతావరణం, స్టాక్స్, రిమైండర్లు.. వంటివాటి కోసం విడ్జెట్లను జోడించవచ్చు.స్మార్ట్ హోమ్ కంట్రోల్స్: హోమ్ యాప్ ద్వారా లైట్లు, సెక్యూరిటీ, క్లైమేట్ ఇతర యాక్సెసరీలను సులభంగా నిర్వహించవచ్చు.సందర్భానికి తగినట్లు లోతైన అవగాహనతో మెరుగైన వాయిస్ కంట్రోల్‌తో చర్యలు తీసుకోవడానికి సిరిని అనుమతిస్తుంది. నిద్రపోతున్న సమయంలో తలుపులకు తాళం వేయడం, సాయంత్రం అయితే లైట్లు ఆన్ చేయడం లేదా ఇంట్లోకి వచ్చే ముందు మీ ఇంట్లోని ఏసీ, వాషింగ్ మిషన్.. ఇతరత్రా ఎలక్ట్రానిక్ వస్తువులను రిమోట్‌గా నిర్వహించడం.సిస్టమ్ యూజర్ ప్రాక్సిమిటీ ఆధారంగా పని చేసేలా ఏర్పాటు చేస్తున్నారు. అంటే ఇంటి?కి దూరంగా ఉన్నప్పుడు విడ్జెట్‌లు లేదా ఫొటోలను ప్రదర్శించడం ద్వారా వాటిని రిమోట్‌గానే నిర్వహించవచ్చు. సమీపంలో ఉన్నప్పుడు హోమ్ స్క్రీన్‌ను ఉపయోగించవచ్చు.

### ఇన్ఫోసిస్‌కు ఊరట..

**రూ.32 వేల కోట్ల జీఎస్‌టీ నోటీసు నుంచి క్లీన్ చిట్**

**జనంసాక్షి:**దేశీయ రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్‌కు భారీ ఊరట లభించింది. రూ.32,403 కోట్ల జీఎస్‌టీ నోటీసుకు సంబంధించి డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ నుంచి క్లీన్ చిట్ వచ్చింది.ఈ విషయాన్ని ఇన్ఫోసిస్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. 2018-19 నుంచి 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ప్రీ-షో కాజ్ నోటీసు ప్రొసీడింగ్స్‌ను మూసివేస్తున్నట్లు డీజీజీఐ నుంచి తమకు సమాచారం అందినట్లు పేర్కొంది.

**బంగారు రుణాలపై ఆర్‌బీఐ కొత్త మార్గదర్శకాలు విడుదల**

2017 నుంచి 2022 మధ్య ఇన్ఫోసిస్ విదేశీ శాఖల్లో జరిగిన వ్యయాలకు సంబంధించి రూ.32,403 కోట్ల జీఎస్‌టీ నోటీసు 2024 జులైలో ఇన్ఫోసిస్ అందుకుంది. ఈ ప్రీ-షోకాజ్ నోటీసును కర్ణాటక రాష్ట్ర జీఎస్‌టీ అధికారులు జారీ చేశారు. విదేశీ శాఖల నుంచి దిగుమతి చేసుకున్న సేవలపై రివర్స్ ఛార్జ్ మెకానిజం కింద ఈ నోటీసు పంపారు. ఈ మొత్తం 2025 జూన్ 30తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయంలో 85 శాతానికి సమానం. డీజీజీఐ జారీ చేసిన నోటీసులపై ఇన్ఫోసిస్ అప్పట్లోనే స్పందించింది. గతంలో తమపై ఉన్న అన్ని జీఎస్‌టీ బాకీలను చెల్లించామని, కేంద్ర, రాష్ట్ర నిబంధనలను పూర్తిగా పాటిస్తున్నట్లు తెలిపింది. తాజాగా ఈ నోటీసుకు సంబంధించి ప్రొసీడింగ్స్‌ను మూసివేసినట్లు డీజీజీఐ వెల్లడించడంతో ఆ మేర ఇన్ఫోసిస్‌కు ఊరట లభించింది.

## ఏడిపించే ఏడు ఆర్థిక సమస్యలు

### వాటిని అధిగమించేదెలా?




**ఆర్థిక స్వాతంత్ర్యం చాలా మంది యువకుల కల. కానీ సమర్థమైన డబ్బు నిర్వహణ అలవాట్లు కొరవడడంతో సంపాదన మొదలుపెట్టిన ప్రాథమిక దశలోనే యువతకు ఆర్థిక కష్టాలు తప్పడంలేదు.అయితే సరైన ప్రణాళికతో ఈ ఇబ్బందులను గట్టెకవచ్చని నిపుణులు చెబుతున్నారు. సురక్షితమైన, సంపన్నమైన భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని సూచిస్తున్నారు. యువత సాధారణంగా ఎలా ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుపోతున్నారో.. దాని నుంచి ఎలా బయటపడవచ్చో కింది ఏడు సమస్యలు-పరిష్కారాల ద్వారా తెలుసుకుందాం.**

ఆర్థిక అక్షరాస్యత లేకపోవడం:చాలా మంది యువతకు బడ్జెట్, రుణ నిర్వహణ, పెట్టుబడి వంటి ముఖ్యమైన ఆర్థిక నైపుణ్యాలు ఉండవు. అవకాశం ఉన్నా వాటిని నేర్చుకోవాలనే స్పృహ ఉండదు. పాఠశాలలు, కళాశాలల్లోనూ నిజ జీవితంలోని ఆర్థిక పరమైన సమస్యలపై అరుదుగా బోధిస్తారు. దానికితోడు యువత స్థిరమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడానికి సిద్ధంగా ఉండకపోవడం కూడా సమస్యలకు కారణం అవుతుంది.

పరిష్కారం: టెక్నాలజీ పెరుగుతున్న తరుణంలో వివిధ మాధ్యమాల ద్వారా ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలి. రిచ్ డాడ్ పూర్ డాడ్, ది రిచెస్ట్ మ్యాన్ ఇన్ బాబిలోన్, ఆలోచించండి ఐశ్వర్యవంతులు కండి... వంటి చాలా పుస్తకాలు మార్కెట్‌లో ఉన్నాయి. వాటిలో మంచి పుస్తకాన్ని ఎంచుకొని ప్రాథమికంగా అందులోని అంశాలను నేర్చుకోవాలి.అధిక వ్యయం, జీవనశైలి ద్రవ్యోల్బణం సామాజిక మాధ్యమాలతో లాభాలున్నట్లే నష్టాలున్నాయి. యువత ప్రధానంగా ప్రస్తుతం అనుసరిస్తున్న సోషల్ మీడియా అకౌంట్‌ల్లో తోటివారిలాగా తమ లైఫ్‌స్టైల్‌ను మార్చుకోవాలనే ఉద్దేశంతో ఆర్థిక స్థోమత లేకపోయినా అప్పుచేసి బట్టలు, ఫోన్లు, ఇతర గ్యాడ్జెట్లు.. వంటివి కొనుగోలు చేస్తున్నారు. తోటివారి నుంచి ఏర్పడే పరోక్ష ఒత్తిడి ద్వారా శక్తికి మించి ఖర్చు చేయడానికి సోషల్ మీడియా అవకాశం కల్పిస్తుంది.

ఉదా: రూ.30,000 సంపాదించే వ్యక్తి సోషల్‌మీడియా ప్రభావం ద్వారా రూ.25,000 ఖర్చు చేసే అవకాశం ఉంది. దాంతో పొదుపునకు పరిమిత అవకాశం ఉంటుంది.పరిష్కారం: 50/30/20 నియమాన్ని అనుసరించాలి. అంటే అవసరాలకు 50%, కోరికలకు 30%, పొదుపునకు 20% ఖర్చులతో బడ్జెట్ రూపొందించుకోవాలి.

**3. నియంత్రించలేని రుణం, క్రెడిట్ కార్డు దుర్వినియోగం:**క్రెడిట్ కార్డులు ఆర్థిక సౌలభ్యాన్ని అందిస్తాయి. కానీ వాటి దుర్వినియోగం అధిక వడ్డీలకు కారణం అవుతుంది. సులభంగా ఉన్నట్లు కనిపించే 'బై నౌ, పే లేటర్ (బీఎన్‌పీఎల్)' పథకాలు యువతను ఖర్చుల వైపు లాగేస్తున్నాయి. నెలల తరబడి చెల్లించని రూ.50,000 క్రెడిట్ కార్డు బిల్లు అధిక వడ్డీ కారణంగా రూ.70,000 అయ్యేందుకు అవకాశం ఉంటుంది.

**పరిష్కారం:** ప్రణాళికాబద్ధమైన ఖర్చులకు మాత్రమే క్రెడిట్ కార్డులను ఉపయోగించాలి. వడ్డీ ఛార్జీల నుంచి తప్పించుకోవడానికి ప్రతి నెలా బిల్లులను పూర్తిగా చెల్లించాలి. అత్యవసరమైతే తప్ప బీఎన్‌పీఎల్‌కు దూరంగా ఉండాలి.

**4. పొదుపు చేయకపోవడం:**అత్యవసర నిధి లేకుండా యువకులు వైద్య బిల్లులు, ఉద్యోగం కోల్పోవడం లేదా అత్యవసర ప్రయాణం వంటి ఊహించని ఖర్చులతో ఇబ్బంది పడుతున్నారు. వాటిని పూడ్చేందుకు చాలా మంది అప్పులు చేయడం లేదా ఖరీదైన రుణాలు తీసుకోవడం చేస్తుంటారు.

పరిష్కారం: కనీసం 3-6 నెలల సరిపడా ఖర్చులను ప్రత్యేక అత్యవసర నిధిగా ఏర్పాటు చేసుకోవాలి. అవసరం లేని కొనుగోళ్ల కోసం అప్పుల్లో మునిగిపోవద్దు.

**ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీ లేకపోవడం:**చాలా మంది యువత మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, రియల్ ఎస్టేట్ వంటి సంపదను పెంచే అవకాశాల్లో పెట్టుబడి పెట్టడానికి బదులు డబ్బును పొదుపు ఖాతాలు, ఇతర సాధనాల్లో ఉంచుతారు. ఆలస్యంగా పెట్టుబడి పెట్టడం వల్ల కాలక్రమేణా కాంపౌండింగ్ ప్రయోజనాలు తగ్గుతాయి.

**పరిష్కారం:** దీర్ఘకాలిక వృద్ధి కోసం మ్యూచువల్ ఫండ్స్‌లో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) ప్రారంభించాలి. స్టాక్స్, ఈటీఎఫ్‌లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడులను వైవిధ్యపరచాలి. పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ముందు రిస్క్, రిటర్న్‌లపై స్పష్టత ఉండాలి.


**స్కామ్‌ల బారిన పడడం:**వేగంగా డబ్బు సంపాదించాలనే ఆశతో యువ పెట్టుబడిదారులు తరచుగా పోంజీ పథకాలు(మోసపూరిత స్కీమ్‌లు), క్రిప్టో స్కామ్‌లు, నకిలీ స్టాక్ చిట్కాలకు మొగ్గుచూపుతారు. సరైన పరిశోధన లేకుండా కష్టపడి సంపాదించిన పొదుపును కోల్పోతున్నారు.

పరిష్కారం: పెట్టుబడి పెట్టేముందు ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లను సరిచూసుకోవాలి. ఆథరైజ్డ్ ఆర్థిక నిపుణుల సలహాలు పాటించి సొంతంగా నిర్ణయం తీసుకోవాలి.

**పన్ను ప్రణాళికలు విస్మరించడం:**

చాలా మంది ఈఎల్ఎస్ఎస్, పీపీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి పన్ను ఆదా పథకాలను ఉపయోగించకపోవడం వల్ల అధిక పన్ను చెల్లించాల్సి వస్తుంది. దీనివల్ల ఆదాయం తగ్గుతుంది.

పరిష్కారం: పొదుపు, పెట్టుబడులకు పన్ను మినహాయింపులు ఎలా పనిచేస్తాయో తెలుసుకోవాలి. పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించడానికి సెక్షన్ 80 సీ ఆప్షన్లను ఉపయోగించాలి. పన్నులను కచ్చితంగా సమయానికి దాఖలు చేయాలి.




## 3 సబ్‌స్క్రిప్షన్లు.. ఒక్కటే లిస్టింగ్

**• ఐపీఓ క్యాలెండర్**

స్టాక్ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు వచ్చే వారంలో మూడు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వస్తున్నాయి. ఈ మూడు సంస్థలు ఎస్ఎంఈ విభాగం నుంచే రానున్నాయి.ఇక ఇప్పటికే సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న ఓ కంపెనీ వచ్చే వారంలో లిస్ట్ కానుంది. గత నెలలో ఏడు కంపెనీలు మెయిన్‌బోర్డ్ లిస్టింగ్‌లు రాగా.. వచ్చే వారంలో ప్రధాన బోర్డు నుంచి ఒక్క ఐపీఓ కూడా లేదు.ఎస్ఎంఈ విభాగం నుంచి సచీరోమ్ లిమిటెడ్ ఐపీఓకు వస్తోంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా మొత్తం రూ.61.62 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 9న ప్రారంభమై 11న ముగియనుంది. ఈ ప్రక్రియ మొత్తం తాజా షేర్ల జారీ ద్వారా




నిర్వహించనుంది. 60.41 లక్షల షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.96-102గా నిర్ణయించారు.అల్యూమినియం వైర్ రాడ్స్ తయారీ సంస్థ జైనిక్ పవర్ అండ్ కేబుల్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.51.30 కోట్లు సమీకరించేందుకు సిద్ధమవుతోంది. ధరల శ్రేణి రూ.100- 110గా ఉంది. ఈ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ జూన్ 10న ప్రారంభమై 12తో ముగుస్తుంది. ఇష్యూలో భాగంగా 46.63 లక్షల తాజా షేర్లు జారీ చేయనున్నారు. ఈ ప్రక్రియ పూర్తిగా తాజా షేర్లు జారీ ద్వారా జరగనుంది.రూ.82.02 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఎస్ఎంఈ విభాగం నుంచి మోనోలిథిష్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఐపీఓలో భాగంగా 57.36 లక్షల షేర్లు జారీ చేయనుంది. సబ్‌స్క్రిప్షన్ జూన్ 12న ప్రారంభమై 16న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.135- 143గా కంపెనీ నిర్ణయించింది.ఇప్పటికే మార్కెట్ నుంచి నిధుల సమీకరణ పూర్తి చేసుకున్న గంగా బాత్ ఫిట్టింగ్ కంపెనీ షేర్లు జూన్ 11న స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి.

## ఏటా రూ.20 లక్షలు సంపాదన..

### అయినా ఇల్లు కొనలేని స్థితి



**జనంసాక్షి:**ఏడాదికి రూ.20 లక్షలు సంపాదించే ఓ వ్యక్తి ఇప్పటికీ అపార్ట్‌మెంట్ కొనలేని స్థితిలో ఉన్నాడని చేసిన పోస్ట్ దేశంలోని వివిధ నగరాల్లో రియల్ ఎస్టేట్ ధరలపై చర్చకు దారితీసింది.నెలకు అన్ని ఖర్చులు పోను రూ.1.2 లక్షలు మిగులుతున్నా తన మిత్రుడు తాను ఉంటున్న నగంలో ఒక ఇంటిని కొనులేని పరిస్థితిలో ఉన్నాడని ఒక వక్తి చేసిన పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.ఎక్స్ వేదికగా అఖిలేశ్ అనే వ్యక్తి పోస్ట్ చేస్తూ..'గురగావ్‌లోని నా స్నేహితుడు ఏటా రూ.20 లక్షల సీటీసీ వేతనంతో ప్రముఖ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. పన్నులు, ఈపీఎఫ్, మినహాయింపులు తర్వాత నెలకు రూ.1.2 లక్షలు మిగులు ఉంటుంది. తాను వస్తువుల కొనుగోళ్లలో ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోడు. కారు లేదు. పిల్లలు లేరు. తాను, తన భార్య మాత్రమే ఉంటున్నారు. ఇల్లు కొందామని ప్రయత్నిస్తున్నాడు. కానీ తాను వెళ్తున్న ప్రతి ప్రాజెక్టులో అపార్ట్‌మెంట్ విలువ రూ.2.5 కోట్లతో ప్రారంభమవుతుంది. ఇన్ఫినిటీ పూల్స్, జెన్ గార్డెన్స్, ఇటాలియన్ మార్బుల్, బయోమెట్రిక్ లిఫ్టుల గురించి బ్రోచర్లలో ఊదరగొడుతున్నారు. దీన్ని కొనుగోలు చేస్తే కేవలం జీతం కోసం బతకాల్సి ఉంటుంది. బఫర్ మనీ ఉండదు. సెలవులు ఉండవు. ఎమర్జెన్సీ ఉండదు' అని పేర్కొన్నారు.'నా స్నేహితుడు దేశంలో చాలామంది ఉద్యోగులు సంపాదించే దానికంటే కొంత మెరుగ్గానే సంపాదిస్తున్నాడు. కానీ ఇప్పటికీ తాను నివసిస్తున్న నగరంలో ఇల్లు కొనలేని పరిస్థితులు ఉన్నాయి. రియల్టీ మార్కెట్ వేరే వారికోసం సరిగ్గా డిజైన్ చేసిన విధంగానే పనిచేస్తోంది' అని తెలిపారు. దీనిపై నెటిజన్లు విభిన్నంగా స్పందిస్తున్నారు. 'రియల్టీ వ్యాపారం పెరుగుతోందా..? జీతాలు తగ్గుతున్నాయో అర్థం కావడం లేదు' అని ఒకరు రిప్లై ఇచ్చారు. గుర్‌గావ్ పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా ఉందని మరొకరు వ్యాఖ్యానించారు.

## రష్యాకు వచ్చేయండి..

### ట్రంప్‌తో విభేదాల వేళ..మస్క్‌కు రష్యా బంపరాఫర్

మాస్కో: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ల మధ్య విభేదాలు కొనసాగుతున్న వేళ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.ఎలాన్ మస్క్‌ను రష్యా బంపర్ ఆఫర్ ఇచ్చింది. మస్క్ తమ దేశానికి రావాలని.. రాజకీయ శరణార్థిగా ఉండేందుకు మస్క్‌కు అవకాశం కల్పిస్తామని రష్యా తెలిపింది. ఈ మేరకు దిమిత్రి నోవికోవ్ చెప్పుకొచ్చారు.డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య స్నేహ బంధం బీటలు వారింది. ఈ నేపథ్యంలో మస్క్‌ను మచ్చిక చేసుకునేందుకు రష్యా రంగంలోకి దిగింది. తాజాగా రష్యాకు చెందిన స్టేట్ డూమా ఫెడరేషన్ కమిటీ ఛైర్మన్ దిమిత్రి నోవికోవ్ ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ.. ఎలాన్ మస్క్? భిన్నమైన వ్యక్తి. ఆయన ఆలోచనా విధానం వేరుగా ఉంటుంది. మస్క్ పూర్తిగా భిన్నమైన ఆట ఆడతారని నేను అనుకుంటున్నా. ఆయనకు రాజకీయ శరణార్థిగా ఉండాల్సిన అవసరం లేదు. ఒకవేళ ఆయన అలా చేయాలనుకుంటే రష్యా సహకరిస్తోంది. అమెరికాకు చెందిన ఎడ్వర్డ్ స్నోడెన్ లాగానే మస్క్‌కు కూడా రష్యాలో ఉండేందుకు అవకాశం కల్పిస్తాం అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో అమెరికాలో తర్వాత జరిగే ఎన్నికల్లో డెమోక్రట్లు రావాలని మస్క్ కోరుకోవడం లేదని తాను అనుకుంటున్నానని దిమిత్రి తెలిపారు.మరోవైపు.. ట్రంప్, మస్క్‌ల మధ్య నెలకొన్న వివాదంపై జోక్యం చేసుకునేందుకు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ నిరాకరించారు. ఇది యూఎస్ సమస్య అని, తమకు ఇందులో జోక్యం చేసుకొనే ఉద్దేశం లేదని వ్యాఖ్యానించారు. అధ్యక్షుడే స్వయంగా ఈ సమస్యను పరిష్కరించుకుంటారని తాము అనుకుంటున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. నిజానికి ట్రంప్, మస్క్ సంబంధాలు కొంతకాలంగా ఒడిదొడుకులమయంగానే సాగుతున్నాయి. ప్రభుత్వ పనితీరుపై మస్క్



పెత్తనం మరీ మితిమీరుతోందని ట్రంప్ బృందం ఆక్షేపిస్తూ వస్తోంది. ఆ క్రమంలో ట్రంప్ గద్దెనెక్కిన ఒకట్రెండు రోజుల నుంచే ఆయన సన్నిహితులతో మస్క్ తరచూ గొడవ పడుతూ వస్తున్నారు. వ్యవహారం శ్రుతి మించుతోందని భావించిన ట్రంప్ కూడా క్రమంగా ఆయనను దూరం పెడుతూ వచ్చారు. డోజ్ సారథిగా కేవలం 130 రోజుల కోసం జరిగిన తన నియామకాన్ని పొడిగిస్తారని మస్క్ ఆశించారని కూడా అంటారు. అలాంటి సూచనలు కన్పించకపోవడంతో ఇటీవల ఆయనే తప్పుకున్నారు. ట్రంప్ ఇటీవల తెరపైకి తెచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్'ను తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వ వ్యయానికి కత్తెర వేస్తానని గొప్పలు చెప్పుకున్న పెద్దమనిషి చివరికిలా భారీ దుబారాకు వీలు కల్పించే బిల్లుకు రూపమిచ్చారంటూ నిప్పులు చెరిగారు. దాంతో అప్పటిదాకా సంయమనం

## 'ఇండిగో' దిగజారుతోంది

### విమాన సిబ్బంది తీరుపై ప్రయాణికుడి అసహనం




ఎయిర్‌పోర్ట్‌లో విమాన ప్రయాణ సంస్థ సిబ్బంది సరిగా వ్యవహరించకపోవడంతో దాదాపు రూ.2.65 లక్షల విలువైన క్లయింట్ డీల్‌ను కోల్పోయినట్లు లింక్డ్‌ఇన్‌లో ఓ ప్రయాణికుడు ఫిర్యాదు చేశాడు.ఈ ఘటన జైపూర్ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. పోస్ట్‌లోని వివరాల ప్రకారం.. ఇండిగో సిబ్బంది సరిగా వ్యవహరించకపోవడం వల్ల తాను ప్రయాణించాలనుకున్న విమానాన్ని మిస్సయ్యానని ఓ వ్యక్తి తెలిపారు.చయాన్ గార్గ్ అనే ప్రయాణికుడు 'ఇండిగో, మీరు దిగజారుతున్నారు' అనే శీర్షికతో ఓ పోస్ట్ చేశారు. 'నేను జైపూర్ నుంచి ముంబయి వెళ్లాలనుకున్నాను. దాంతో తెల్లవారుజామున 4:40 గంటలకు జైపూర్ విమానాశ్రయానికి చేరుకున్నాను. 5:10 గంటలకు సెక్యూరిటీ క్లియర్ చేశాను. 10-15 నిమిషాల్లో బోర్డింగ్ ప్రారంభమవుతుందని ఇండిగో ఎగ్జిక్యూటివ్ చెప్పారు. బోర్డింగ్ గేటు రద్దీగా ఉండటాన్ని గమనించి బోర్డింగ్ ప్రారంభానికి ముందు వాష్ రూమ్ వెళ్లాలని నిర్ణయించుకున్నాను. నేను 12 నిమిషాల్లో తిరిగి వచ్చాను. అంతలోనే బోర్డింగ్ మూసివేశారు. ఆ సమయానికి బోర్డింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా, మూసివేతపై ఆశ్చర్యపోయాను. గేటు మూసివేస్తున్నారని ఎలాంటి ప్రకటనలు చేయలేదు' అని చెప్పారు.ఎయిర్‌పోర్ట్ సిబ్బందిని ప్రశ్నించగా జైపూర్ విమానాశ్రయంలో బహిరంగ ప్రకటన అవకాశాలు పరిమితంగా ఉన్నాయని తెలియజేసినట్లు గార్గ్ చెప్పారు. ఫ్లైట్ సిబ్బందిని వేడుకున్నప్పటికీ, తాను వెళ్లాల్సిన క్లయింట్ సమావేశం ఎంత అత్యవసరమో వివరించినప్పటికీ బోర్డింగ్ క్లియర్ చేయలేదని తెలిపారు. ప్రయాణానికి ప్రత్యామ్నాయం చూపలేదని చెప్పారు. టికెట్‌ఫేర్ రీఫండ్ ఇవ్వలేదన్నారు. కనీసం సిబ్బంది తనపై సానుభూతి చూపలేదని వాపోయారు. ఈ వ్యవహారం వల్ల తాను క్లయింట్‌ను కోల్పోయానని చెప్పారు. దీని విలువ రూ.2.65 లక్షలు, నెల రోజుల శ్రమ క్షణాల్లో వృథా అయిందని తెలిపారు.

**ఇండిగో స్పందన**

గార్గ్ లింక్డ్‌ఇన్ పోస్ట్‌కు ప్రతిస్పందనగా ఇండిగో ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రామాణిక విధానాలను అనుసరించామని పేర్కొంటూ ప్రయాణికుడి నిరాశను అంగీకరించింది. 'డియర్ మిస్టర్ గార్గ్, ఫ్లైట్ మిస్ అవ్వడం ఎంత నిరాశ కలిగిస్తుందో మాకు తెలుసు. మేము జాగ్రత్తగా ప్లాన్ చేసిన సమయానికి ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేయాలనుకుంటున్నాం. మా సమీక్ష ప్రకారం ప్రామాణిక ప్రక్రియకు అనుగుణంగా బయలుదేరడానికి 25 నిమిషాల ముందు బోర్డింగ్ గేట్ మూసివేశారు. దురదృష్టవశాత్తూ గేటు మూసివేసిన తరువాత మీరు వచ్చారు. అప్పటికి టేకాఫ్ కోసం తుది సన్నాహాలు జరుగుతున్నాయి. మా ఎయిర్‌పోర్ట్ సిబ్బంది తదుపరి అందుబాటులో ఉన్న విమానాన్ని మీకు సూచించారు. అందులో ప్రయాణించకూడదనే మీ నిర్ణయాన్ని మేము గౌరవిస్తున్నాం. ఇండిగో వినియోగదారులందరికీ అంతరాయం లేని ప్రయాణాల కోసం నిరంతరం పనిచేస్తోంది' అని తెలిపింది.

## చంద్రుడిపై కుప్పకూలిన జపాన్ లాండర్

### విఫలమైన ఆ దేశ ప్రైవేట్ సంస్థ ప్రయోగం

టోక్యో: జపాన్‌కు చెందిన ప్రైవేట్ సంస్థ చంద్రుడిపైకి చేపట్టిన ప్రయోగం విఫలమైంది. ఐస్పేస్ సంస్థ పంపిన లూనార్ ల్యాండర్ కుప్పకూలింది.మరో రెండు నిమిషాల్లో చంద్రుడిపైన మినీ రోవర్ ల్యాండవుతుందనగా మిషన్‌తో సంబంధాలు తెగిపోయాయని ఐస్పేస్ సీఈవో టకేషి హకామడ తెలిపారు. రెండేళ్ల క్రితం ఐస్పేస్ చేపట్టిన మొట్ట మొదటి ప్రయోగం విఫలమైంది. దీంతో, ఈసారి 'రిసైలెన్స్' పేరుతో పక్కాగా ఈ ప్రయోగం చేపట్టినట్లు అంతకుముందు టకేషి చెప్పారు.ఈ ప్రయోగానికి సుమారు రూ.815 కోట్లు ఖర్చయిందని ఐస్పేస్ సీఈవో టకేషి చెప్పారు. అయితే, 2027లో నాసాతో కలిసి భారీ ల్యాండర్‌ను ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. చంద్రుని ఉపరితలంపై ఉంచడానికి స్వీడన్ కళాకారుడు



తయారు చేసిన బొమ్మ పరిమాణంలోని ఎర్రటి ఇంటిని, చంద్రుని మట్టిని సేకరించడానికి పారతో కూడిన రోవర్ రిసైలెన్స్‌లో ఉన్నాయి. రిసైలెన్స్‌లో ఉన్న లేజర్ వ్యవస్థ నిర్దేశించిన ప్రకారం ఎత్తును సరిగ్గా అంచనా వేయలేకపోవడంతో ల్యాండర్ అత్యంత వేగంగా చంద్రుడి ఉపరితలాన్ని ఢీకొట్టి, ధ్వంసమైనట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చామని ఐస్పేస్ ఒక ప్రకటనలో తెలిపింది.

## డిన్నర్‌కి వెళ్తూ కోటీశ్వరులయ్యారు!




- అమెరికా దంపతులకు రూ.12.86 కోట్ల లాటరీ

వాషింగ్టన్: అదృష్టం అంటే నిజంగా ఇదేనేమో! డిన్నర్ చేద్దామని సరదాగా హోటల్‌కు వెళ్తూ మధ్యలో ఆగి కొన్న లాటరీ టికెట్‌కు ఏకంగా 1.5 మిలియన్ డాలర్ల (రూ.12.86 కోట్లు) సొమ్ము లభించింది.అమెరికాలోనూ న్యూజెర్సీలో ఈ సంఘటన జరిగింది. న్యూజెర్సీ దంపతులు డిన్నర్ కోసం హోటల్‌కు బయలుదేరారు. మధ్యలో ఓ దుకాణం వద్ద ఆగి 3 డాలర్లు(రూ.257) పెట్టి లాటరీ టికెట్ కొనేశారు. నిజానికి వారిద్దరిలో ఒకరికి ఇదే దుకాణంలో కొనడం ఇష్టంలేదు. మరోచోట చూద్దామని చెప్పారు. కాసేపు ఇద్దరూ చర్చించుకొని చివరికి ఇక్కడే కొనాలని నిర్ణయించుకున్నారు.టికెట్ కొన్న తర్వాత స్క్రాచ్ చేసి చూడగా, ఏకంగా 1.5 మిలియన్ డాలర్ల సొమ్ము గెలుచుకున్నట్లు తెలిసిపోయింది. దంపతులు ఒక్కసారిగా కోటీశ్వరులుగా మారిపోయారు. తమ కష్టాలన్నీ తీరిపోయినట్లేనని వారు ఆనందం వ్యక్తంచేశారు. బిల్లులు చెల్లించడానికి ఇన్నాళ్లూ చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇకపై ఆ పరిస్థితి ఉండదని చెప్పారు. తమ జీవితం ఇక సుఖమయం అవుతుందని సంతోషపడ్డారు. 1.5 మిలియన్ డాలర్ల సొమ్మును 25 ఏళ్లపాటు విడతలవారీగా తీసుకొనేలా లాటరీ నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకున్నారు.

## ముంబయి ఐసీటీకీ ముకేశ్ అంబానీ భారీ విరాళం

ముంబయి: రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముకేశ్ అంబానీ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. తాను చదువుకున్న ముంబయిలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి రూ.151 కోట్ల భారీ విరాళాన్ని ప్రకటించారు. ప్రముఖ రసాయన శాస్త్రవేత్త, ప్రొఫెసర్ ఎంఎం శర్మ జీవిత చరిత్ర 'డివైన్ సైంటిస్ట్' పుస్తకావిష్కరణ సభకు హాజరైన సందర్భంగా ఈ ప్రకటన చేశారు. ఈ మొత్తాన్ని దేనికైనా వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. 1970లో ఐసీటీ నుంచి ముకేశ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నారు. గతంలో దీన్ని యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీగా వ్యవహరించేవారు.ఐసీటీలో మూడు గంటలకు పైగా గడిపిన ముకేశ్ అంబానీ.. తన ప్రసంగంలో యూడీసీటీలో తాను చదువుకున్న రోజులను గుర్తు



చేసుకున్నారు. ప్రొఫెసర్ శర్మతో అనుబంధం, తర్వాతి కాలంలో ఆయన భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలకు ఎలా శ్రీకారం చుట్టిందీ వెల్లడించారు. భారత పరిశ్రమను లైసెన్స్ పర్మిట్ రాజ్ నుంచి విముక్తి కలిగిస్తేనే భారతదేశం పారిశ్రామిక దేశంగా వృద్ధి చెందుతుందని, ప్రపంచంలోని ఇతర దేశాలతో పోటీపడడం సాధ్యమవుతుందని శర్మ చెప్పేవారన్నారు. ఇదే విషయాన్ని పాలకులకు వివరించడంలో సఫలీకృతులయ్యారని పేర్కొన్నారు. తన తండ్రి ధీరూబాయ్ అంబానీలానే దేశాన్ని పారిశ్రామికంగా ఉన్నతంగా తీర్చిదిద్దాలని తపించేవారని పేర్కొన్నారు. ఆయనను 'గురు ఆఫ్ భారత్'గా కొనియాడారు. ఆయనకు గురుదక్షిణగా ఐసీటీకి రూ.151 కోట్లు విరాళం ఇస్తున్నట్లు అంబానీ ప్రకటించారు.

# 7 లక్షల 21 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

## టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి

**శివ్వంపేట జూన్ 7 జనంసాక్షి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనరంజకమైన పాలన అందిస్తుందని, ప్రతి ఒక్కరి సంక్షేమానికి ఈ ప్రజా ప్రభుత్వం పాటుపడుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి స్పష్టం చేశారు. శివ్వంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.7,21,000 విలువైన చెక్కులను మండల కేంద్రమైన శివంపేటలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా నివాసంలో లబ్ధిదారులకు శనివారం రాజిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడమే మా లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు అండగా నిలవడం నా కర్తవ్యంగా భావిస్తున్నానని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం నా ధర్మ బాధ్యత అన్నారు. ఇలాంటి సహాయ, సహకార కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని రాజిరెడ్డి గుర్తు చేశారు. ఆ తర్వాత ఆర్థిక సహాయాన్ని స్వీకరించిన లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు.



అనంతరం వారు రాష్ట్ర ప్రభుత్వానికి, ఆవుల రాజిరెడ్డి లకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, నాయకులు గడ్డమీద కృష్ణగౌడ్, వరాల గణేష్, వేణుగోపాల్ రెడ్డి, కాముని శ్రీనివాస్, పుట్ట మహేందర్, సారా శివరామగౌడ్, కాంలేగారి వెంకటేష్, ఈసారి శ్రీనివాస్ గౌడ్ లతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ చదువులో అంతరాయం పోవాలి

**ఇంగ్లీష్ మీడియం ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలి.**
**తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు నర్సిరెడ్డి**

**తూప్రాన్ జూన్ 7 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలు నిలబడాలంటే చదువులో అంతరాయం తొలగాలని, విద్యా విధానంలో సంస్కరణలు తప్పనిసరని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ప్రీ-ప్రైమరీ నుంచే ఇంగ్లీష్ మీడియం బోధన తప్పనిసరి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌర స్పందన వేదిక ప్రచార యాత్ర రెండో విడతలో భాగంగా తూప్రాన్‌లో ఆయన మాట్లాడారు. ధనవంతులు, పేదల పిల్లలు ఒకే పాఠశాలలో, ఒకే కళాశాలలో, ఒకే విశ్వవిద్యాలయంలో చదువుకునేలా విద్యా విధానం మారాలని ఆయన అన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల ప్రజల్లో ప్రభుత్వ బడులపై నమ్మకం సన్నగిల్లిందని, దీనికి అనుగుణంగా ప్రభుత్వం స్పందించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలు అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన చేస్తూ, భారీ ఫీజులు వసూలు చేస్తున్నాయని, దీనివల్ల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా విధానం వల్ల బీటెక్ చదివిన విద్యార్థుల్లో 10-20% మందికి మాత్రమే ఉద్యోగాలు వస్తున్నాయని, మిగతా 80% మంది నిరుద్యోగులుగా రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన విద్యా విధానం, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగ యువత సంఖ్య ఏటా పెరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్




అధికారి ఆకునూరు మురళితో తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేశారని, దానిని వెంటనే అమలు చేయాలని నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించాలని, ఒకే తరగతికి ఒక డిజిటల్ గది ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో ప్రీ-ప్రైమరీ స్కూలు ఏర్పాటు చేసి, ప్రైవేట్ పాఠశాలలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. విద్యా బడ్జెట్‌లో 10% కేటాయించాలని, పాఠశాలలకు 5000 కోట్ల గ్రాంట్ ఇవ్వాలని, ధార్మిక సంస్థలు ఏర్పాటు చేసిన పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పౌర స్పందన వేదిక ఉపాధ్యక్షులు దక్షిణామూర్తి, కోశాధికారి లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షులు పద్మారావు, కవిత, భీమ్లా నాయక్, సుధాకర్, కనకరాజు, యేసయ్య, భూషణం, శ్రీనివాస్, దాక్య వాసురం, కేవీఆర్ నాయుడు, యాదయ్య, నర్సింలు, గణేష్, ప్రేమ్ కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.



# తొలకరి పలకరించే పుడమి చల్లబడే

## ముల్లోకాలను చల్లబరిచే మృగశిర కార్తె

- నేడు మృగశిర కార్తె
- మృగశిర కార్తెకు పురాణాల్లోనూ విశిష్టత
- కార్తె రోజున చేపలు, నాటుకోడి తినాల్సిందే

*తొలకరి వర్షపు జల్లులు కురియడంతో ప్రజలు పులకించిపోయారు. యాచారం మండలంలో మూడు రోజుల క్రితం అత్యధికంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. శుక్రవారం మధ్యాహ్నం వరకు ఎండ తీవ్ర ఎక్కువగా ఉండగా.. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడి దాదాపు అరగంట పాటు మోస్తరు వర్షం కురిసింది. దాంతో ఎండల నుంచి జనాలకు కాస్త ఉపశమనం కలిగింది. అయితే, భారీ వర్షం కురిస్తే బాగుండని రైతులు వరుణ దేవుడిని వేడుకున్నారు.*
- యాచారం

**జడ్చర్ల, జూన్ 7 (జనం సాక్షి):** ముల్లోకాలను చల్లబరిచే మృగశిర కార్తె, మృగశిర కురిస్తే ముసలి ఎద్దు కూడా రంకె వేస్తుంది. నేటి నుండి (జూన్ 8) ప్రారంభం కానున్న మృగశిర కార్తె పండుగ ఆగమనం విశిష్టత..

సూర్యుడు మృగశిర నక్షత్రంలో ప్రవేశించిన నాటి నుంచే మృగశిర కార్తె మొదలవుతుంది. మృగం అంటే లేడీ, శిరం అంటే తల, లేడి తల లాగా ఉండే నక్షత్రం కాబట్టి మృగశిర. మృగశిర్ష అనే నామాలు ఉన్నాయి. మృగశిర వెనుక పురాణ గాథ ఒకటి ఉంది. మృగవ్యాధుడు అనే రాక్షసుడు దైవవరంతో మరణం లేకుండా లోకంలో బీభత్సాలు సృష్టిస్తూ వర్షాలు పడకుండా అడ్డుపడుతూ ఉండేవాడని, అతను పొందిన వరాల్లో లేని సముద్ర అలల నురుగు ఆయుధంగా ఇంద్రుడు అతన్ని సంహరించడంతో మొదలైందే మృగశిర కార్తె.

భారతీయ జ్యోతిష్య సంప్రదాయం ప్రకారం ఒక్కో నక్షత్రం, కార్తె, రాశికి ప్రత్యేకత ఉంటుంది. అందులో మృగశిరానికి మ రింత విశిష్టత ఉన్నది. రోహిణి కార్తెతో రోళ్లు పగిలే ఎండలతో సతమతమైన జీవకోటికి మృగశిరం చల్లని కబురును చెబుతుంది. ఈ కార్తెలోనే రుతుపవనాల ఆగమనం జరుగుతుంది. అందువల్ల ఈ కార్తెను రైతులు ఏరువాకసాగే కాలం అంటూ సాగు పనులు చేపడుతారు. అదేవిధంగా ఈ కార్తెలో చేప లు విరివిగా తినడం వల్ల చాలా రోగాలు నయమవు తాయనే నమ్మకంతో అదే రోజున చేపమందును తీసుకోవడం కూడా ఆనవాయితీగా వస్తోంది. మృగశిర కార్తెకు పురాణాల్లో కూడా ఎంతో విశిష్టత ఉన్నది. ఈ కార్తె గురించి భగవద్గీత, పురాణాల్లో ప్రత్యేక స్థానం ఉండడం విశేషం.. మృగశిర కార్తెను ప్రతి ఏడాది జూన్ మాసంలో జరుపుకొంటారు. సూర్యుడు మృగశిరంలోకి ప్రవేశంచడంతో ఆ కార్తెను మృగశిరకార్తెగా పిలుస్తారు. అదేవిధంగా మృగశిర నక్షత్రానికి చంద్రుడు 14 రోజుల సమీపంలో ఉంటాడు. అందుకు గానూ మృగశిర అనే పేరు వచ్చింది. ఈ కార్తెలోనే నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశిస్తాయి. రోహిణి కార్తెలో ఎండలతో సతమతమైన జీవకోటికి ఈ కార్తె చల్లని వాతావరణాన్ని అందిస్తుంది.

తొలకరి జల్లులు కురిసి పుడమి చల్లబడి సాగుకు అనుకూలంగా మారుతుంది. దీంతో రైతన్నలు ఏరువాక సాగు పండగను ప్రారంభిస్తారు. వానలు ముందు గా కురవడంతో కాలం కలిసొచ్చినట్లే నంటూ రైతులు సాగును సంతోషంగా ప్రారంభిస్తారు. మృగశిర కార్తె మొదటి రోజును దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మృగశిర, మృగం, మిరుగు, మిర్గం అనే పేర్లతో పిలుస్తారు. ఈ రోజు బెల్లంలో ఇంగువను కలుపుకుని తింటారు. ఇది శరీరంలో ఉష్ణోగ్రతను ప్రేరేపించి వర్షాకాలంలో సోకే వ్యాధులను అడ్డుకుంటుందని పెద్దల నమ్మకం. మృగశిర నక్షత్రం దేవగణానికి చెందినది. అధిపతి కుజుడు. రాశి అధిపతులు శుక్రుడు, బుధుడు. ఈ నక్షత్రంలో జన్మించినవారు మంచి అదృష్టం కలిగివుంటారు.





# రసాయణ ఎరువులు వద్దు సేంద్రియ ఎరువులే ముద్దు

## గోమారంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో శాస్త్రవేత్తల వెల్లడి

**శివ్వంపేట జూన్ 7 జనంసాక్షి:** వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పుల దిశగా రైతులు ముందుకు సాగాలని పలువురు శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని గోమారం గ్రామంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమన్ని కృషి విజ్ఞాన కేంద్రం, తునికి శాస్రవేత్త ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో, అలాగే రామేశ్వరం చండి రైతు ఉత్పత్తిదారుల సంస్థ పర్యవేక్షణలో రైతులకు నేల యొక్క ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ తదితర విషయాలపై శనివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎన్బిపిజిఆర్ ప్రధాన శాస్త్రవేత్త శరవణన్, జాతీయ వరి పరిశోధన సంస్థ పాపారావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్ లు మాట్లాడుతూ సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా రైతులకు అనేక రకాల లాభాలు ఉన్నాయన్నారు. అలాగే ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన జీవ ఎరువులను ఉపయోగించాలని సూచించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఎఫ్పీవో స్థాపన వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. అలాగే వరిలో యంత్రాలను, డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన రైతులకు అవగాహన కల్పించారు. రామేశ్వరం చండి రైతు ఉత్పత్తిదారుల సంస్థ గోమారంలో దొడ్డు రకాలైన JGL 24423, KNM 118, ఎంటీయూ 1010, కే ఎస్ ఎం 1638, అలాగే సన్న రకమైన ఆర్ఎన్ఆర్ 15048, జేజేలు 25673 రకాలు, వీటితోపాటు 400 బస్తాల జీలుగ రైతులకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇవి కావలసిన రైతులు వారి యొక్క పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను సమర్పించి, తీసుకువెళ్లాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో లావణ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసింహా రెడ్డి, రామేశ్వరం చండి రైతు ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్యనిర్వాహణాధికారి నందనం రాజేందర్, అకౌంటెంట్ అనిల్, రైతు సంఘం డైరెక్టర్లు మాధవరెడ్డి, మాణిక్య రెడ్డి, నర్సారెడ్డి, ఏ వెంకటరెడ్డి, జైపాల్ రెడ్డి, సురేష్ గౌడ్, కుంట లక్ష్మణ్, జి వీరారెడ్డి, చెరుకుపల్లి నరసింహ రెడ్డిలతోపాటు రైతులు బుచ్చిరెడ్డి, హన్మంత్ రెడ్డి, మురళి రెడ్డి, భిక్షపతి రెడ్డి, బాల్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.

*చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ పోలీసుల నిర్బంధంలో ఉన్న మావోయిస్టు నేతలను తక్షణమే కోర్టులో హాజరుపరచాలని తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు డిమాండ్ చేశారు.*

# అంగన్వాడి, జిపి నూతన భవనాల నిర్మాణంకు నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గంలోని జయశంకర్ భూపా లపల్లి జిల్లాకు సంబంధించి కాటారం, మహా ముత్తారం, మహాదేవపూర్, మల్హర్ రావు, పలిమెల మండలాల్లో 16 అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు, అలాగే 11 గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణం కోసం 4 కోట్ల 12 లక్షల నిధులు మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు ఆయా మండలాల గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదల రాజ్య కోసం పోరాటం

## వెల్పుల బాలమల్లు ప్రథమ వర్ధంతిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్.

**హుస్నాబాద్, జూన్ 07(జనంసాక్షి) :** శ్రమజీవుల రాజ్యం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్త స్థాయి నుండి నాలుగు దశాబ్దాల పాటు అలు పేరుగని ప్రజా పోరాటాలు చేసిన వెల్పుల బాలమల్లు హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించి చిన్నతనం నుండే అనాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు మహ్మదపుర్ మృతవీరులు అనభేరి ప్రభాకర్ రావు, సింగిరెడ్డి భూపతిరెడ్డి పోరాటాల చరిత్ర చదివి ఇందుర్తి శాసన సభ్యులు దేశిని చిన మల్లయ్య చాడ వెంకటరెడ్డి చేసిన ప్రత్యేక్ష ప్రజా ఉద్యమాలకు ఆకర్షనీయులైన వెల్పుల బాల మల్లు విద్యార్థి యువజన వ్యవసాయ కార్మిక సంఘం దళిత హక్కుల పోరాట సమితిలో పనిచేసి సిపిఐలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తు మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ ప్రాంతానికి వరద కాల్వ ద్వారా సాగునీరు అందించేందుకు గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం కొసం 2003లో అప్పటి కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శిగా 2013లో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాదయాత్రతో పల్లే ప్రజలను చైతన్య పరిచిన గొప్ప నాయకుడు వెల్పుల బాలమల్లు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గడిపె మల్లేశ్ అన్నారు. సిపిఐ ప్రజా సంఘాలు చేస్తున్న ప్రజా పోరాటాల్లో నేటి యువత భాగస్వామ్యులై అవినీతి పాలకులు నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ అధికారుల పనితీరుపై పోరు సాగించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ పిలుపునిచ్చారు.

# నేడు సాన్వి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

## సాన్వి విద్యాసంస్థల అధినేత ఎర్రంశెట్టి మునీందర్



**కరీంనగర్ బ్యూరో, జూన్ 07 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని రేకుర్తి లో గల సాన్వి జూనియర్ కళాశాల, సాన్వి డిఫెన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గల బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయి సాన్వి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని శనివారం రోజు సాన్వి విద్యాసంస్థల అధినేత ఎర్రంశెట్టి మునీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆదివారం రోజు (జూన్ నెల 8వ తేదీ) ఉదయం 8 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, బ్యాడ్మింటన్ క్రీడలో ఆసక్తిగల ఇంటర్మీడియట్ విద్యార్థులు అవకాశం వినియోగించు కోవాలన్నారు. బ్యాడ్మింటన్ క్రీడను ప్రోత్సహించేందుకు కేటగిరీలుగా పోటీలు నిర్వహిస్తున్నామని మొదటి కేటగిరి అండర్ 18 విభాగంలో ఓపెన్ కేటగిరీ నందు గెలుపొందిన బ్యాడ్మింటన్ క్రీడాకారులకు విన్నర్ కు 3000 రూపాయలు, రన్నర్ కు 2000 రూపాయలు నగదు పారితోషికం ఇవ్వబడును. అలాగే రెండవ కేటగిరి సీనియర్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఓపెన్ కేటగిరి బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నామని ఇందులో ఎవరైనా పాల్గొనవచ్చు ఇందులో గెలుపొందిన విన్నర్ కు రూ.3,000 నగదు, రన్నర్ కు రూ. 2000 రూపాయల నగదు బహుమతిగా ఇవ్వబడును. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అండర్ 18 బ్యాడ్మింటన్ క్రీడాకారులు, సీనియర్ 35o బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఈ పోటీల్లోపాల్గొనవచ్చని, పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవడం కోసం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రేకుర్తి సాన్వి జూనియర్ కళాశాల ఫోన్ నెంబర్ 9246966660 సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోగలరు. బ్యాడ్మింటన్ పోటీలు నేడు (ఈనెల 8వ తేదీన) ఆదివారం ఉదయం 8 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని బ్యాడ్మింటన్ క్రీడాకారులు అవకాశం వినియోగించుకోవాలని సాన్వి విద్యాసంస్థల అధినేత ఎర్రంశెట్టి మునీందర్ కోరారు.

# శభాష్ గద్వాల్ పోలీస్

## గంటల వ్యవధిలో లారీని దొంగలించిన కేసు చేదించిన గద్వాల్ పోలీసులు


గద్వాల్ రూరల్ జూన్ 7 జనంసాక్షి
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పార్కింగ్ చేసిన లారీని గుర్తు తెలియని దుండగులు దొంగలించారు లారీ చోరీకి గురైనట్లు గమనించిన లారీ యజమాని సాదిక్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ విచారణ చేపట్టారు.ఎత్తుకెళ్లిన లారీని సాంకేతిక విభాగ సిబ్బంది ఆధ్వర్యంలో వనపర్తి పెబ్బేర్ బిజినపల్లి నాగర్ కర్నూల్ బాల్నగర్ మీదుగా లారీ వెళ్తున్నట్లు గుర్తించి బాల్ నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద లారీని పోలీసులు స్వాధీనం చేసుకొని గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.దాదాపు 8 గంటల వ్యవధిలోనే చోరీకి గురైన లారీ కేసును




ఛేదించరు,లారీ విలువ 10 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.కేసు చేదనలో సాంకేత విభాగ సిబ్బంది చంద్రయ్య, కిరణ్,రాజు యాదవ్ ల కృషి అభినందనీయమన్నారు.స్వాధీనం చేసుకున్న లారీని బాధితులకు ఇవ్వనున్నట్లు గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ తెలిపారు.

# రూ.31 కోట్లతో ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణం

- కొత్తపల్లిలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన రోడ్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి
- సీఆర్ఐఎఫ్ నిధులతో 1314 కి.మీల పరిధిలో రోడ్లను విస్తరించాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి



**కరీంనగర్ బ్యూరో, జూన్ 07 (జనంసాక్షి) :** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయా లకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.31 కోట్ల 12 లక్షల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. శనివారం రోజు ఉదయం కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ లో 9 లక్షల 50 రూపాయల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించనున్న మార్కెట్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... "కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొత్తం పెద్ద ఎత్తున పనులు కొనసాగుతున్నాయని ప్రధానంగా రోడ్లను నిర్మిస్తున్నామని ఈసారి ఈ పథకం కింద దాదాపు 31 కోట్ల 12 లక్షల రూపాయల పనులు జరుగుతున్నాయన్నారు. కొత్తపల్లి మండలంలో రోడ్ల నిర్మాణం కోసం ఈ ఏడాది 74 లక్షల రూపాయలను విడుదల చేశారని, అందులో భాగంగా ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి (సిఆర్ ఐ ఎఫ్) కింద రూ. 291 కోట్లను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు రోడ్లను నిర్మించామన్నారు. తెలంగాణలోనే అత్యధికంగా సిఆర్ ఐఎఫ్ నిధులను తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్లను నిర్మించగలగడం సంతోషంగా ఉందన్నారు. ఇవిగాకుండా ప్రధానమంత్రి సడక్ యోజన కింద వందల కోట్లను ఖర్చు చేసి మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. "కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే "జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లు ఖర్చు చేసినం, కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అతి త్వరలోనే కరీంనగర్ - జగిత్యాల రోడ్డ నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నం"అని పేర్కొన్నారు.
ప్రయాణీకులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నేషనల్ హైవే నిధులతో రాజీవ్ రహదారిని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు. అయితే ప్రస్తుతం స్టేట్ హైవేగా ఉన్న ఈరోడ్డు మెయింటెనెన్స్‌కు సంబంధించి కాంట్రాక్ట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడుకుని సమస్యను సెటిల్ చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపితే వెంటనే రాజీవ్ రహదారిని విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ మాజీ మంత్రి నీరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో జూన్ 07 జనంసాక్షి :** విశ్వాసం,నమ్మకం,పరోపకారానికి, త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ అని, మాజీ మంత్రి నీరంజన్ రెడ్డి అన్నారు.బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.శనివారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో ముస్లిం పెద్దలు,పార్టీ మైనార్టీ నాయకులకు,ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తమాకోసమేగాక,తమ పరివరంకోసమేగాక తమ పరిసరాలు తమ చుట్టూ ఉన్న ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సహాయకారిగా, చేయుతగా ఉండడం,అవసరమైనప్పుడు త్యాగ నిరతి ప్రదర్శించడం ఈ బక్రీద్ పండుగ స్ఫూర్తి అని కొనియాడారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, నాగన్న యాదవ్, చంద్ర శేఖర్, కిషోర్ కుమార్ రెడ్డి, చిట్యాల రాము, శిరీవాటి శంకర్, వెంకటయ్య, తోట శ్రీను ఉన్నారు.

# సఫారీల చేతిలో ఆసీస్‌కు ఓటమి తప్పదు: డివిలియర్స్



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు ఇంకా నాలుగు రోజులే సమయం ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా మరోసారి టెస్టు గదను సొంతం చేసుకోవాలని చూస్తుండగా, దక్షిణాఫ్రికా ఐసీసీ టైటిల్ కోసం గట్టిగా పోరాడేందుకు సిద్ధమైంది. జూన్ 11న లార్డ్స్ మైదానంలో జరిగే ఈ హై-వోల్టేజ్ ఫైనల్ మ్యాచ్ హోరాహోరీ గా సాగడం ఖాయమని అందరూ భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈసారి దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియాను ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశాడు. "మా జట్టుకు దేశమంతా మద్దతు ఇస్తోంది. ఐసీసీ ఫైనల్స్‌లో ఓటములతో 'చోకర్స్' అనే ముద్ర పడింది. ఇప్పుడు ఆ ముద్రను చెరిపివేసే సమయం వచ్చింది. ఈ ఫైనల్ కోసం నేను ఆతృతగా ఎదురుచూస్తున్నాను. మా జట్టు అన్ని విభాగాల్లో సమతూకంగా ఉంది. ఆస్ట్రేలియాకు సమఉజ్జీలా ఉన్న మా ఆటగాళ్లు ఈసారి ఆసీస్‌ను ఓడించి టైటిల్ సాధిస్తారని నాకు బలంగా అనిపిస్తోంది," అని డివిలియర్స్ పేర్కొన్నాడు."ఆస్ట్రేలియా నిస్సందేహంగా ఫేవరెట్ జట్టు. వారి ఆటగాళ్లలో చాలామందికి మెగా టోర్నీ ఫైనల్స్ ఆడిన అనుభవం ఉంది. వారి జట్టు కూర్పు కూడా బలంగా ఉంది. అయినప్పటికీ, దక్షిణాఫ్రికా ఆటగాళ్లు సమిష్టిగా రాణిస్తే, ఆసీస్‌ను ఓడించడం అసాధ్యం కాదు. ఇప్పుడు ప్రపంచ వేదికపై మా సత్తా చాటాల్సిన సమయం ఆసన్నమైంది. జట్టు మొత్తం ఒక్కతాటిపై ఆడితే ఐసీసీ ట్రోఫీ మా సొంతమవు తుంది," అని డివిలియర్స్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

# సబలెంకపై అద్భుత విజయం

అమెరికా సంచనలం కొకొ గాఫ్ తొలిసారి ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్‌గా అవతరించింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్‌లో అరీనా సబలెంకపై అద్భుత విజయంతో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఉత్కం ఠ పోరులో పట్టువదలకుండా చెలరేగిన తను ప్రత్యర్థికి చెక్ పెట్టింది. తొలి సెట్ కోల్పోయినప్పటికీ తన మార్క్ ఆటతో విరుచుకుపడ్డ గాఫ్.. చివరి రెండు సెట్లు గెలుపొందిన తన కలను సాకారం చేసుకుంది.యూఎస్ ఓపెన్ విజేతగా చరిత్ర సృష్టించిన గాఫ్ ఈసారి మట్టి కోర్టులో గర్జించింది. తొలి రౌండ్ నుంచి అదరగొట్టిన ఈ టీనేజర్ ఫైనల్లోనూ అదే జోరు చూపించింది. కానీ, టైటిల్ పోరులో అరీనా సబలెంక నుంచి ఆమెకు గట్టి పోటీ ఎదురైంది. పైగా తొలి సెట్‌ను 6-7తో కోల్పోయిందీ యంగ్‌స్టర్. అయినా సరే తను పట్టువిడవలేదు. అసమాన పోరాటపటిమను కనబరిచిన గాఫ్.. బెలారస్ భామకు ముచ్చెమటలు పట్టించింది. రెండో సెట్‌ను 6-2తో అలవోకగా గెలుచుకున్న ఈ యవకెరటం.. మూడో సెట్‌లోనూ సబలెంకపై పైచేయి సాధించింది. బ్రేక్ పాయింట్లు సాధిస్తూ.. పదునైన షాట్లతో ఆమెను నిలువరించిన గాఫ్ 6-4తో గెలుపొంది తన ఫ్రెంచ్ ట్రోఫీ కలను నిజం చేసుకుంది. ఆఖరి పాయింట్ సాధించిన తర్వాత భావోద్వేగానికి లోనైన తను కోర్టులోనే కూలబడింది. ఆ తర్వాత సబలెంకతో షేక్ హ్యాండ్ అయ్యాక.. ప్రేక్షకుల గ్యాలరీలోని తన తల్లిదండ్రులతో గెలుపు సంబురాలు చేసుకుంది.సెరెనా విలియమ్స్, వీనస్ విలియమ్స్ తర్వాత అమెరికా టెన్నిస్‌లో సంచలనంగా మారిన గాఫ్.. 2023లో యూఎస్ ఓపెన్ విజేతగా చరిత్ర సృష్టించింది. తన ఆటతో అదరగొడుతున్న ఈ టీనేజరర్ ఇప్పటివరకూ 7 డబ్ల్యూటీఏ టూర్ సింగిల్స్ ట్రోఫీలు కొల్లగొట్టింది.

# శ్రేయస్ అయ్యర్‌కు జాక్‌పాట్!

ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్ ఓడినా.. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఉన్నతాధికారులు ఫిదా అయినట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో టీమిండియా కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ పేరును కూడా పరిశీలించాలని బీసీసీఐ అధికారులు చర్చించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అతి త్వరలోనే శ్రేయస్ అయ్యర్‌కు టెస్ట్ టీమ్‌లో కూడా చోటు దక్కుతుందని, భవిష్యత్తులో మూడు ఫార్మాట్లలో టీమిండియా కెప్టెన్‌గా అతను వ్యవహరించే అవకాశం ఉందని క్రికెట్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది.ఇప్పటికే చాలా మంది మాజీ క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్‌కు టీమిండియాను నడిపించే సత్తా ఉందని అభిప్రాయపడ్డారు. ఐపీఎల్‌లో మూడు వేర్వేరు జట్లను ఫైనల్ చేర్చిన ఏకైక సారథి శ్రేయస్ అయ్యర్. ఢిల్లీ క్యాపిటల్స్‌తో పాటు కేకేఆర్, పంజాబ్ కింగ్స్‌ను అయ్యర్ ఫైనల్ చేర్చాడు. కేకేఆర్‌కు టైటిల్ కూడా అందించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలం ముంగిట కేకేఆర్‌ను అయ్యర్ వదిలేయడంతో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. కెప్టెన్‌గా అవకాశం ఇచ్చింది. రికీ పాంటింగ్ పర్యవేక్షణలో శ్రేయస్ అయ్యర్ దుమ్మురే పాడు. అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా సత్తా చాటాడు. ఐదుగురు అనామక ఆటగాళ్లతో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చా డు. దురదృష్టవశాత్తు ఫైనల్లో శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌లో విఫలమవ్వడంతో పంజాబ్‌కు ఓటమి తప్పలేదు. అయినా ఆఖరి బంతి వరకు ఆ జట్టు పోరాడి 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఫైనల్లోనూ అయ్యర్ కెప్టెన్సీ అందర్నీ ఆకట్టుకుంది. ముఖ్యంగా జోష్‌లో ఉన్న ఆర్‌సీబీ బ్యాటర్లను కట్టడి చేసిన విధానం అందరికీ నచ్చింది. ఈ క్రమంలోనే శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీపై జోరుగా చర్చ సాగుతోంది. ఇంగ్లండ్ పర్యటనలో శుభ్‌మన్ గిల్ తేలిపోతే.. అయ్యర్‌కు అవకాశం దక్కనుంది. ప్రస్తుతం భారత్.. మూడు ఫార్మాట్లకు వేర్వేరు కెప్టెన్లను నియమించింది. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్, వన్డేల్లో రోహిత్ శర్మ, టెస్ట్‌ల్లో శుభ్‌మన్ గిల్ భారత జట్టును నడిపిస్తున్నారు. వాస్తవానికి భారత్ జట్టు మూడు ఫార్మాట్లకు వేర్వేరు కెప్టెన్ల విధానానికి వ్యతిరేకంగా ఉంటుంది. రోహిత్ శర్మ పూర్తిగా రిటైర్మెంట్ ప్రకటించకపోవడంతో వేర్వేరు కెప్టెన్లను నియమిం చింది. భవిష్యత్తులో ఒక్కడే మూడు ఫార్మాట్లను నడిపించే ఛాన్స్ ఉంది. అది శ్రేయస్ అయ్యర్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ఇప్పటికే అయ్యర్.. తన కెప్టెన్సీతో యువ ఆటగా ళ్లను ఆకట్టుకుంటున్నాడు. ప్లేయర్ల కెప్టెన్‌గా ప్రశంసలు అందుకున్నాడు.






# స్వర్ణ 'జ్యోతి'

## తిరుగులేని పరుగుల రాణి..

### 10 రోజుల వ్యవధిలోనే జ్యోతికి రెండో స్వర్ణం

### గోల్డ్ మెడల్ సాధించిన తెలుగు తేజం

భారత అథ్లెటిక్స్‌లో సంచలనంగా మారిన తెలుగు తేజం జ్యోతి యర్రాజీ మరోసారి తన సత్తా చాటింది. కేవలం 10 రోజుల క్రితం దక్షిణ కొరియాలో జరిగిన ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో 100 మీటర్ల హర్డిల్స్‌లో స్వర్ణం సాధించిన ఈ స్ప్రింటర్, తాజాగా తైవాన్ ఓపెన్‌లోనూ పసిడి పతకంతో మెరిసింది. శనివారం జరిగిన ఫైనల్లో చిరుతలా పరుగెత్తిన జ్యోతి, 12.99 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకొని మరోసారి భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించింది.

ఫేవరెట్‌గా బరిలోకి దిగిన జ్యోతి, ప్రత్యర్థులను వెనక్కి నెట్టి రాకెట్‌లా దూసుకెళ్లి అగ్రస్థానంలో నిలిచింది. జపాన్ అథ్లెట్లు సుకా తెరడా (13.04 సెకన్లు), చిసాటో కియోయమ (13.10 సెకన్లు) వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో మే 29న 12.96 సెకన్లలో పరుగు పూర్తి చేసి ఛాంపియన్‌షిప్ రికార్డు సృష్టించిన జ్యోతి, తైవాన్ ఓపెన్‌లోనూ అదే జోష్‌తో స్వర్ణం సాధించింది. ఇదే పోటీలో మహిళల 1500 మీటర్ల రేసులో పూజా స్వర్ణ పతకం సాధించగా, పురుషుల ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబాకర్ కూడా పసిడితో దేశ కీర్తిని చాటాడు. అబ్దుల్లా 16.21 మీటర్ల దూరం దుమికి అత్యుత్తమ ప్రదర్శనతో మొదటి స్థానంలో నిలిచాడు. గతంలో అతని బెస్ట్ 17.19 మీటర్లుగా ఉంది. ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో 1500 మీటర్లలో రజతంతో సరిపెట్టుకున్న పూజా, తైవాన్ ఓపెన్‌లో అద్భుత ప్రదర్శనతో స్వర్ణం సాధించింది. 4 నిమిషాల 11.63 సెకన్లలో అలుపెరగకుండా పరుగెత్తి, అందరికంటే ముందు ఫినిషింగ్ లైన్ దాటింది. ఈ విజయాలతో భారత అథ్లెట్లు విశ్వ వేదికపై తమ సత్తా చాటుతూ దేశాన్ని గర్వపడేలా చేశారు.

***భారత అథ్లెటిక్స్‌లో సంచలనం జ్యోతి యర్రాజీ మరోసారి రాణించింది. 10 రోజుల క్రితం ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో 100 మీ. హర్డిల్స్‌లో స్వర్ణం సాధించిన ఈ తెలుగు తేజం, తైవాన్ ఓపెన్‌లోనూ పసిడి గెలిచింది. శనివారం జరిగిన ఫైనల్‌లో 12.99 సెకన్లలో లక్ష్యం చేరి, భారత జెండాను రెపరెపలాడించింది. ఫేవరెట్‌గా బరిలోకి దిగిన జ్యోతి, జపాన్ అథ్లెట్లు సుకా తెరడా (13.04 సె.), చిసాటో కియోయమ (13.10 సె.)లను వెనక్కి నెట్టి అగ్రస్థానం దక్కించుకుంది. మే 29న ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో 12.96 సెకన్లలో రికార్డు సృష్టించిన జ్యోతి, తైవాన్‌లోనూ జోష్ చాటింది. ఇదే వేదికపై పూజా 1500 మీ. రేసులో 4 నిమిషాల 11.63 సెకన్లలో స్వర్ణం గెలిచింది. అబ్దుల్లా అబూబాకర్ ట్రిపుల్ జంప్‌లో 16.21 మీ. దూరంతో పసిడి సాధించాడు. ఈ విజయాలతో భారత అథ్లెట్లు విశ్వ వేదికపై దేశ కీర్తిని చాటారు***

## ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం అంటే నాకెంతో గౌరవం

ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిషెల్ స్టార్క్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ కు దుమ్మా కొట్టడంపై ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిషెల్ స్టార్క్ మనసులోని మాటలను బయట పెట్టాడు. తన నిర్ణయాన్ని సమర్థించుకున్నాడు. గతనెల రెండో వారంలో భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో వారం రోజులపాటు ఐపీఎల్ ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. వారం తర్వాత అంటే మే 18 నుంచి ఐపీఎల్ స్టార్ట్ కాగా, చాలామంది విదేశీ ప్లేయర్లు తాము ప్రాతినిథ్యం వహిస్తున్న ఆయా జట్ల ట్రైనింగ్ సెషన్లకి చేరుకున్నారు. అయితే కొంతమంది విదేశీ ప్లేయర్లు మాత్రం బ్రేక్ తర్వాత ఇండియాకు రాలేదు. తమ స్వదేశంలోనే ఉండిపోయారు. అలాంటి వారిలో ఆస్ట్రేలియాకు చెందిన స్టార్క్ తోపాటు జాక్ ఫ్రేజర్ మెక్ గర్క్ తదితరులు ఉన్నారు. తాజాగా ఐపీఎల్ రీ స్టార్ట్ కు తను రాకపోవడం వెనకాల కారణాన్ని స్టార్క్ బయట పెట్టాడు. ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఉండటంతో తన మనసు రెడ్ బాల్ పైకి మళ్ళిందని, అందుకే ఇండియాకు తిరిగి రాలేదని చెప్పుకొచ్చాడు.



## వింటేజ్ బైక్‌పై మళ్లీ రైడ్ చేస్తున్న ధోనీ

ఐపీఎల్ 18వ సీజన్ ముగిసిన తర్వాత మహేంద్ర సింగ్ ధోనీ విశ్రాంతి మోడ్‌లోకి వెళ్లాడు. చివరి లీగ్ మ్యాచ్ తర్వాత చెప్పినట్లుగానే, మహీ తనకు ఇష్టమైన బైక్ రైడింగ్‌ను ఆస్వాదిస్తూ రిలాక్స్ మూడ్‌లో కనిపిస్తున్నాడు. వచ్చే సీజన్ గురించి తర్వాత ఆలోచిద్దామన్నట్లు, ప్రస్తుతం బైక్ నడపడంలోనే పూర్తిగా లీనమై ఉన్నాడు ఈ మాజీ కెప్టెన్. శనివారం, నీలం రంగు 'కవాసకీ' బైక్‌పై ధోనీ రైడ్ చేస్తున్న ఫొటోను చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ ఎక్స్‌లో షేర్ చేసింది. ఆ ఫొటోలో ధోనీ బూడిద రంగు టీ-షర్ట్, నలుపు ట్రాక్ ప్యాంట్, స్పోర్ట్స్ షూ ధరించి, హెల్మెట్ పెట్టుకొని, వీపున బ్యాక్‌ప్యాక్‌తో జాలీగా బైక్ నడుపుతూ కనిపించాడు. ఈ ఫొటో చూసిన అభిమానులు 'తలా సూపర్' అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

ధోనీకి బైక్‌లంటే అమితమైన ఇష్టం. కెరీర్ ఆరంభంలో భారత జట్టుకు ఎంపికైన సమయంలో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా బహుమతిగా వచ్చిన బైక్‌ను మైదానంలో నడిపి ఆనందించిన సందర్భాలు ఉన్నాయి. ముఖ్యంగా వింటేజ్ బైక్‌లపై ధోనీకి ప్రత్యేక మోజు. వాటిని సేకరించడం, నడపడం అంటే ఆయనకు ఎంతో ఆనందం. యమహా ఆర్డీ 350, హార్లీ డేవిడ్‌సన్, కాన్ఫెడరేట్ ఎక్స్ 132 హెల్‌కాట్, డుకాటి వంటి హై-పవర్డ్ సూపర్ బైక్‌లు ధోనీ గ్యారేజ్‌లో ప్రత్యేక స్థానం సంపాదించాయి.

# యూకేకు చేరుకున్న టీమిండియా


ఇంగ్లండ్‌తో జరిగే 5 వన్డేల సిరీస్ కోసం శనివారం టీమిండియా యూకేకు చేరుకుంది. తొలి మ్యాచ్ జూన్ 20న లీడ్స్‌లో జరగనుంది. రెండు నెలల పాటు ఈ సిరీస్ కొనసాగనుంది. సిరీస్ కోసం శుక్రవారం రాత్రి ముంబయి నుంచి భారత ప్లేయర్లు యూకేకు బయలుదేరారు. ఆటగాళ్లు యూకేకు చేరుకున్న వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ సిరీస్ 2025-27 ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో జరగనుంది.శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా భారీలోకి దిగుతోంది. టెస్ట్ ఫార్మాట్?కు రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఇద్దరు దిగ్గజాలు లేకుండా తొలిసారి టీమిండియా టెస్ట్ సిరీస్ ఆడబోతోంది. దీంతో యువ ఆటగాళ్లు ఎలా ఆడతారో అన్న ఉత్కంఠ క్రికెట్ అభిమానుల్లో నెలకొంది. అయితే రోహిత్, కోహ్లీ ఫ్యాన్స్ మాత్రం తమ ఇష్టమైన ప్లేయర్ లేకపోవడంతో నిరాశకు గురవుతున్నారు.

**సిరీస్ షెడ్యూల్ ఇవే!**

మొదటి టెస్ట్ - జూన్ 20, వేదిక హెడింగ్లీ, లీడ్స్
రెండో టెస్ట్ - జూలై 2-6, వేదిక ఎడ్జ్‌బస్టన్, బర్మింగ్‌హామ్
మూడో టెస్ట్ - జూలై 10-14, వేదిక లార్డ్స్, లండన్
నాలుగో టెస్ట్ - జూలై 23-27, వేదిక ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్
ఐదో టెస్ట్ - జూలై 31- ఆగస్ట్ 4 వేదిక కెన్నింగ్టన్ ఓవల్,లండన్

స్పెయిన్ యువ టెన్నిస్ సంచలనం కార్లోస్ అల్‌కరాజ్ 2025 ఫ్రెంచ్ ఓపెన్ (రోలాండ్ గ్యారోస్) ఫైనల్‌కు చేరాడు. శుక్రవారం జరిగిన సెమీఫైనల్‌లో అతడు ఇటలీ ఆటగాడు లోరెంజో ముసెట్టీపై విజయం సాధించాడు. అయితే ఈ మ్యాచ్ నాటకీయంగా ముగిసింది %-% ముసెట్టీ గాయం కారణంగా మధ్యలోనే ఆటను వదిలివేశాడు.

# నార్వే చెస్ టోర్నీ ఛాంపియన్‌గా కార్ల్‌సన్



నార్వే చెస్ 2025 టోర్నమెంట్‌లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ చివరి రౌండ్‌లో ఊహించని రీతిలో ఓటమి చెందడం వల్ల మూడో స్థానానికే పరిమితయ్యాడు. దీంతో ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్ తన చివరి రౌండ్‌లో గెలిచిన టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఉత్కంఠగా జరిగిన పదో రౌండ్‌లో గుకేశ్‌కు తీవ్ర నిరాశనే మిగిల్చింది. తొమ్మిదో రౌండ్ వరకు గుకేశ్ 14.5 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. టైటిల్ రేసులో ఉన్న గుకేశ్ పదో రౌండ్‌లో ఫాబియానో కరువానా (అమెరికా)తో తలపడ్డాడు. నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ రౌండ్‌లో చివరి క్షణాల్లో గుకేశ్ ఓడిపోయాడు. దీంతో మూడో స్థానానికి పరిమితమయ్యాడు. అగ్రస్థానంలో ఉన్న కార్ల్‌సన్ చేతిలో అర్జున్ ఓడిపోయాడు.ఇక మహిళల విభాగంలో కోనేరు హంపి కూడా మూడో స్థానంతోనే టోర్నీని ముగించింది. తొమ్మిదో రౌండ్‌లో లీ టింగ్‌జీ (చైనా) చేతిలో ఓడి 13.5 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. చివరి రౌండ్‌లో వెన్‌జున్ (చైనా)తో హంపి క్లాసికల్ గేమ్‌ను డ్రా చేసుకుంది. అయితే ఆర్మగెడినో విభాగంలో హంపి విజయం సాధించింది. దీంతో హంపి ఖాతాలో 15 పాయింట్లు వచ్చి చేరాయి. అగ్రస్థానంలో ఉన్న అనా ముజ్‌చుక్ (ఉక్రెయిన్, 16.5), వైశాలితో జరిగిన క్లాసికల్ గేమ్‌ను డ్రా చేసుకోవడం వల్ల టైటిల్‌ను సొంతం చేసుకుంది. చివరి రౌండ్‌లో పుంజుకున్న చైనా క్రీడాకారిణి లీ టింగ్‌జీ (16) రెండో స్థానం సాధించింది.






# అతిపెద్ద జైన వ్యాపార సమ్మేళనానికి రంగం సిద్ధం

- అక్టోబర్ 3 నుంచి 5వ తేదీ వరకు 'జితో కనెక్ట్ 2025'
- ఘనంగా కర్టెన్ రైజర్ ఈవెంట్
- ఆకట్టుకున్న ఫ్యాషన్ షో, బ్రైడల్ స్టోరీ ఎగ్జిబిషన్

**హైదరాబాద్, జూన్ 07 (జనంసాక్షి) :**
భారతదేశంలో అతిపెద్ద జైన వ్యాపార సమ్మేళనానికి రంగం సిద్ధమైంది. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జేఐటీఈ) అధ్వర్యంలో 'జితో కనెక్ట్ 2025' పేరుతో హైటెక్స్, హెచ్ఐసీసీలో అక్టోబర్ 3 నుంచి 5వ తేదీ వరకు ఈ సమ్మేళనం జరగనుంది. అందులో భాగంగా ఈరోజు మాదాపూర్ లో గల నోవాటల్ లో కర్టెన్ రైజర్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాషన్ షోతో పాటు 'బ్రైడల్ స్టోరీ' నిర్వహించారు. ఫ్యాషన్ షోకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. మోడల్స్ ర్యాంప్ పై చేసిన వాక్ ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ వేడుకలో జితో బిజినెస్ నెట్‌వర్క్ కింద బిజ్ కనెక్ట్, జితో గోల్ఫ్ కప్, జైన్ పెవిలియన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాళ్ల బుకింగ్‌లు, స్పాన్సర్‌షిప్ అవకాశాలను అధికారికంగా ప్రారంభించారు. జితో హైదరాబాద్ చాప్టర్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రాజెక్ట్ 'ది బ్రైడల్ స్టోరీ'ని ప్రారంభించారు. జితో లేడీస్ వింగ్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక వివాహ ప్రదర్శన ప్రపంచవ్యాప్తంగా పర్యటించనుంది. ఇందులో డిజైనర్లు దీప్తి రెడ్డి, వ్రికీ అంగ్రిష్, రోజీ అహ్లువాలియా, పల్లవి జైపూర్ తమ డిజైన్‌లను ప్రదర్శిస్తున్నారు. జితో కనెక్ట్ గేమ్-చేంజింగ్ వేడుకగా నిలవనుంది. ఈ కార్యక్రమానికి హాలిడే బజార్ టైటిల్ స్పాన్సర్‌గా, శివరాజ్ లక్ష్మీచంద్ జువెల్లర్స్ జువెలర్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నాయి. ఈ సమ్మేళనం యువత, ఆవిష్కరణ, భవిష్యత్తు అనే థీమ్ ఆధారంగా నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జితో) చైర్మన్ పృథ్వీరాజ్ ఎస్ కొఠారి మాట్లాడుతూ ఎనిమిది లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ సమ్మేళనం జరగనుందన్నారు. వెయ్యికి పైగా వ్యాపార స్టాల్స్ ఉంటాయన్నారు. రెండు లక్షలకు పైగా సందర్శకులు విచ్చేయనున్నారన్నారు. యాభై వేలకు పైగా చేంజ్‌మేకర్స్ పాల్గొననున్నారని వివరించారు. అంతర్జాతీయ స్థాయి స్పీకర్లు, స్టార్టప్ ప్రదర్శనలు, నెట్‌వర్కింగ్ ఫోరమ్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సమ్మేళనాన్ని ప్రత్యేకంగా మలిచేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆర్థిక సుస్థిరత, విద్య, సేవ అనే మూడు విభాగాలపై దృష్టి సారిస్తున్నామన్నారు.

వ్యాపార వృద్ధికి, ఆర్థిక బలోపేతానికి కొత్త ప్రమాణాలు సృష్టించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. పురుషులు, మహిళలు, యువత ఇలా ప్రతిభ కలిగిన అందరికి జితో నెట్‌వర్కింగ్ ద్వారా అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. వ్యాపార విజయానికి కావాల్సిన నూతన ఆవిష్కరణలు, సహకారం, చక్కటి ఫలితాల దిశగా పురోగమించేలా ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ ఈవెంట్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్టార్టప్‌లు (జేఐఐఎఫ్, జేఐటీఈఎం), విభాగాలవారీగా ఫోకస్ జోన్లు ముఖ్య ఆకర్షణగా ఉండనున్నాయని చెప్పారు.

# మృత్యువు పిలుచుకుంది గోదావరి తీరము వైపు





- గోదావరిలో 6 యువకుల గల్లంతు.
- మృతులంతా 20 ఏళ్ల లోపు వారే
- రోదనాలతో నిండిపోయిన మేడిగడ్డ ప్రాజెక్టు తీరం.

**మహదేవపూర్, జూన్ 07, (జనంసాక్షి):**
మేడిగడ్డ అంబటిపల్లి గోదావరిలో విషాదం నెలకొంది. స్నానానికి వెళ్లి ఆరుగురు యువకులు గల్లంతు కావడంతో విషాద వాతావరణం నెలకొంది. మహాదేవపూర్ మండలం అంబటిపల్లిగ్రామంలో ఎనిమిది మంది యువకులు స్నానం కోసం మేడిగడ్డ బ్యారేజ్ కు వెళ్లారు. అక్కడ గోదారి నదిలో స్నానానికి దిగినారు. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణం కోసంపెద్ద గోతులు తవ్వడంతో లోతు ఎక్కువగా ఉండడంతో ఆరుగురు గల్లంతయ్యారు, ఇద్దరు సురక్షితంగా బయటకు వచ్చారు. గల్లంతయిన వారిలోఅంబటిపల్లి గ్రామానికి చెందిన పట్టి పట్టిమధుసూదన్ (18), పట్టి శివ మనోజ్ (15) తొగరి రక్షిత్ (13) కర్నాల సాగర్ (16), మరో ఇద్దరు మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన పండు (18), రాహుల్ (19) ఉన్నారు. యువకుల గల్లంతు సమాచారాన్ని అందుకున్న ఎస్సై పవన్ వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి, సింగరేణి రెస్క్యూ టీం, గజ ఈతగాళ్లు, గ్రామస్తుల, సహాయంతో మృతదేహాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

**రోదనలతో నిండిపోయిన తీరం.**

మేడిగడ్డ ప్రాజెక్టుకు పర్యాటకుల తో ఉల్లాసంగా ఉండే తీరం, యువకుల కుటుంబ సభ్యుల రోదనాలతో ఆ గ్రామాలే కదిలిన గోదావరి తీరం వైపు నిండిపోయాయి. ఘటన విషయాన్ని తెలుసుకున్న యువకుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మేడిగడ్డ బ్యారేజ్ చేరుకున్నారు. కన్న కొడుకులను కోల్పోయిన వారి గుండెల వీసెలా రోధిస్తున్నారు. వారిని సముదాయించడం ఎవరితరం కావట్లేదు, వారిరోధనలతో అక్కడ విషాద వాతావరణం నెలకొంది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
8 జూన్ 2025



# పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయండి



## ప్రజల అభిప్రాయాలను పరిగణించి గౌరవించండి

గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ గ్రామంలో ఎలాంటి గ్రామసభలు పెట్టకుండా గాయత్రి రెన్యువబుల్, ఫ్యూయల్, ఆలివ్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ గతేడాది అక్టోబర్‌లో ఇథనాల్ ఫ్యాక్టరీకి ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఈ విషయాన్ని గమనించిన పెద్దధన్వాడ సహా చుట్టుపక్కల సమీప గ్రామాలు ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించబోమని తేల్చిచెప్పాయి. ఈ నేపథ్యంలోనే దిలావర్‌పూర్‌లో పెద్దఎత్తున ప్రజాగ్రహం వ్యక్తమై ప్రభుత్వం రద్దు చేస్తూ ప్రకటన చేసింది. గత బీఆర్‌ఎస్ సర్కారు ఇచ్చిన అనుమతుల ప్రతులను సీఎం రేవంత్ సర్కార్ బయటపెట్టింది. ఫ్యూయల్ సాకుతో పెట్టుబడిదారుల అనుకూల నిర్ణయాలు ఇచ్చారని, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా కంపెనీలు అడ్డదారులు అనుసరించాయని సర్కార్ కుండబద్దలు కొట్టింది. ఓ సందర్భంలో కాలుష్య పరిశ్రమలను తెలంగాణలో అనుమతించబోమని సీఎం రేవంత్ రెడ్డి సైతం అఖిలపక్ష నేతలకు హామీనిచ్చారు. దీంతో పెద్దధన్వాడవాసుల్లోనూ తమ గ్రామంలోని ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దవుతుందని భావించినప్పటికీ.. ఫ్యాక్టరీ యాజమాన్యం ద్వంద్వం వైఖరి వల్ల గత బుధవారం జనాగ్రహం పెల్లుబికింది.

*కాలుష్యం వెదజల్లే ఇథనాల్ భూతంపై సర్వత్రా వ్యతిరేకతలు కొనసాగుతున్నాయి. తెలంగాణవ్యాప్తంగా గతంలో, ఇటీవల ఇథనాల్ ఫ్యాక్టరీలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నిరసనలు, ఆందోళనా కార్యక్రమాలు కొనసాగిన దరిమిలా పెద్దధన్వాడలో కూడా ప్రజల నుంచి ప్రతిఘటన తప్పలేదు. పచ్చని పల్లెల్లో చిచ్చుపెడితే ఊరుకునేది లేదని ముందునుంచీ భీష్మించిన స్థానిక జనం.. ఎలాంటి ఒత్తిళ్లకూ, ప్రలోభాలకూ వెనక్కి తగ్గలేదు. నీరూ, నేల, గాలి, భూములు కలుషితమైపోతాయని మూకుమ్మడిగా కొట్లాడుతూనే ఉన్నారు. అయితే ఇథనాల్ ఫ్యాక్టరీల విషయంలో ప్రజాపాలనలో న్యాయం జరుగుతుందని భావించిన పెద్దధన్వాడ, చుట్టుపక్కల గ్రామాలవాసులకు నిరాశ తప్పలేదు. దిలావర్‌పూర్ మాదిరి ప్రకటన వస్తుందేమోనని ఆశించినవారిపై ఫ్యాక్టరీ యాజమాన్యం బలప్రయోగం చేయడం పట్ల ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.*

హైదరాబాద్, జూన్ 7 (జనంసాక్షి) :

- ఇథనాల్ పాలసీ విషయంలో ప్రభుత్వం సమీక్షించాలి
- రైతులపై హత్యాయత్నం కేసులు సహా అన్ని కేసులను ఉపసంహరించాలి
- ప్రజాస్వామికవాదులు, జర్నలిస్టులు, పలు ప్రజాసంఘాల డిమాండ్

### ఫ్యాక్టరీని నిలిపేసేలా ఆదేశాలివ్వాలి

**- ప్రొఫెసర్ హరగోపాల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇథనాల్ పాలసీ విషయంలో సమీక్షించాలి. రాష్ట్రంలో ఇథనాల్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి. స్థానికులతో చర్చించకుండా, వారి ఆమోదం లేకుండా ఫ్యాక్టరీ పెట్టడం అప్రజాస్వామికం. బలవంతంగా నిర్మాణానికి దిగడం వల్ల రైతులు తిరగబడ్డారు. వారిపై పెట్టిన కేసులన్నీ ఉపసంహరించుకోవాలి. హత్యాయత్నం కేసులు సహా అన్ని సెక్షన్లను ఎత్తివేయాలి.

### పోలీసు దూకుడు చర్యలను ఖండిస్తున్నాం

**- విరాహత్ అలీ, టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర అధ్యక్షులు**



ఇథనాల్ యాజమాన్యం తన పెట్టుబడిదారీ స్వభావాన్ని అక్రమ కేసుల ద్వారా నిరూపించుకుంటుంది. దీన్ని పూర్తిగా జర్నలిస్టులే కాదు ప్రజాస్వామికవాదులు, పౌర సమాజం ఖండించాలి. పోలీసుల దూకుడు వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం. పోలీసులు యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ ఇలాంటి దోరణిని అవలంభిస్తున్నట్టు అర్థమవుతోంది. ఏకపక్షంగా ఈ కేసును నిర్వహించడం సహించరానిది. సమాజానికి ఇలాంటి సంకేతాలు మంచివి కావు. మా సంఘం ఇప్పటికే పలు జిల్లాల్లో ఉద్యమాలు చేపడుతోంది. దీన్ని రాష్ట్రస్థాయిలో ఉధృతం చేస్తాం. రైతులకు అండగా ఉండటంతో పాటు జనంసాక్షి ఎడిటర్ రహమాన్‌కు పూర్తిగా అండగా ఉంటాం.

### హత్యాయత్నం కేసు సమంజసం కాదు

**- అల్లం నారాయణ, టీజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు**



ఘటనా స్థలంలో లేనివారిపై కేసులు నమోదు చేయడం దుర్మార్గం. జనంసాక్షి ఎడిటర్ ప్రజల ఆందోళన కొనసాగుతున్నప్పుడు అక్కడ లేకపోయినప్పటికీ ఆయనపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం సమంజసం కాదు. దీన్ని ప్రజాస్వామికవాదులు సహా ప్రతి ఒక్కరూ ఖండించాలి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని కేసు ఉపసంహరించేలా చర్యలు చేపట్టాలి.

### లేనివారిపై కేసు నమోదు విచిత్రం

**- విజయ్‌కుమార్ రెడ్డి, సాక్షి రెసిడెంట్ ఎడిటర్**



సంఘటనా స్థలంలో లేనివ్యక్తులపై కేసు పెట్టడం విచిత్రం. ఇది భయభ్రాంతులకు గురి చేయడం తప్ప మరొకటి కాదు. ఇలాంటి చర్యలు తెలంగాణ సమాజానికి మంచిది కాదు. వెంటనే కేసులు విత్ డ్రా చేసుకోవాలి. తప్పుడు కేసులు పెట్టిన పోలీసులపై యాక్షన్ తీసుకోవాలి.

### గ్రామసభ లేదూ.. ప్రజామోదం లేదు..



భూసేకరణ మొదలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించాలనుకునే ఫ్యాక్టరీలకు కచ్చితంగా గ్రామసభ ఆమోదం తెలపాలి. కానీ పెద్దధన్వాడలో అలాంటి చర్యలేవీ జరగలేదు. ప్రజామోదం లేకుండా ఫ్యాక్టరీ పనులకు దిగడం, ప్రైవేటు సైన్యంతో రెచ్చగొట్టడం మూలంగా నేడు 40మంది రైతులు, ఘటనా స్థలంలో లేనివ్యక్తులు కూడా యాజమాన్యం తప్పుడు ఫిర్యాదుతో కేసులెదుర్కొంటున్నారు. యాజమాన్యం వ్యక్తులపైగానీ, వారి ప్రైవేటు సైన్యంపైగానీ ప్రజలు దాడి చేసి గాయపరచకపోయినా పోలీసులు హత్యాయత్నం కేసులు నమోదు చేయడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికే 12 మంది జైలు పాలవగా.. గ్రామస్తులను కొందరు పోలీసులు అత్యుత్సాహంతో భయాందోళనకు గురిచేస్తున్నట్టు ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ వైఖరిని ప్రజాస్వామికవాదులు, పలు ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. తెలంగాణలో ఇథనాల్ పాలసీని సమీక్షించడంతో పాటు రైతులపై కేసులన్నీ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

### ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- మామిడి సోమయ్య, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు**



పర్యావరణానికి నష్టం కలిగించే ఇథనాల్ ఫ్యాక్టరీ విషయంలో యాజమాన్యంపై కఠినంగా చర్యలు తీసుకోవాలి. వారి తప్పుడు ఫిర్యాదు కారణంగా రైతులపై, జనంసాక్షి ఎడిటర్‌పై పోలీసులు కేసులు పెట్టారు. యాజమాన్యం మనుషులకుగానీ, వారి సిబ్బందికిగానీ ఎలాంటి హానితలపెట్టకపోయినా హత్యాయత్నం కేసు నమోదు చేయడాన్ని ఖండిస్తున్నాం. బాధ్యతాయుతమైన పత్రికా ఎడిటర్ కేసు పెట్టడం అన్యాయం. ఈ అక్రమ కేసులు ఎత్తివేయాలని టీడబ్ల్యూజేఎఫ్ తరఫున డిమాండ్ చేస్తున్నాం.

### సర్కారు, కంపెనీ యాజమాన్యం బాధ్యత వహించాలి

**- ఎన్ వేణుగోపాల్, వీక్షణం ఎడిటర్**



ఎనిమిది నెలల శాంతియుత పోరాటం, అనేక విజ్ఞప్తులు, రాజకీయ నేతల జోక్యంతో వచ్చిన హామీల తర్వాత ప్రజాగ్రహం వ్యక్తమైంది. దీనికి సర్కారు, కంపెనీ యాజమాన్యం బాధ్యత వహించాలి. ఇలాంటి సందర్భంలో కేసులు పెట్టడం అన్యాయం. జర్నలిస్టుపై నమోదు చేయడం మరీ దారుణం. ఈ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రభుత్వమని నిరూపితమైంది. జర్నలిస్టులు ప్రజాగ్రహాన్ని, ప్రజామద్దతును వార్తల రూపంలో మాత్రమే తెలియజేస్తారు. ఉద్యమ నాయకుడిపై ఏ2గా కేసు చూపెట్టడం అక్రమం. వెంటనే ఉపసంహరించుకోవాలి. జర్నలిస్టులపై ఇలాంటి చర్యలు చేయబోమని సర్కారు వాగ్దానం చేయాలి.

# జైలర్ నాగరాజుపై దుష్ప్రచారం ఆపండి

- స్వగ్రామంపై అభిమానం చూపడం నేరమా..?
- అహోరాత్రులు శ్రమించి ఉద్యోగం సాధించిన బడుగుజీవిపై అక్కసు
- విషపూరిత ఫ్యాక్టరీని ప్రజలంతా వ్యతిరేకిస్తున్నది నిజం కాదా?
- పెద్దధన్వాడ ఘటనను ప్రేరేపించారనే నెపంతో ఇబ్బందులు పెట్టడం సరికాదు
- ప్రైవేటు సైన్యంతో గ్రామస్తులపై మొదట యుద్ధం ప్రకటించింది ఎవరూ..?




**హైదరాబాద్/జోగులాంబ గద్వాల జిల్లా, జూన్ 07 (జనంసాక్షి) :** పుట్టిన గడ్డ, పెరిగిన ఊరి రుణం తీర్చుకోవాలని ఏస్థాయి వ్యక్తికైనా అభిమానం ఉంటుంది. అందుకే శ్రీమంతుడు చిత్రం చూసి ఎంతోమంది ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు సైతం సొంతూరి కోసం ముందుకొచ్చారు. ఊరి అభివృద్ధిలో భాగస్వాములై తోచిన సహాయసహకారాలందించారు. స్వగ్రామంపై మమకారం ఉంటుందనడానికి ఇలాంటి ఎన్నో సందర్భాలు ప్రతి ఒక్కరి జీవితంలోనూ ప్రస్ఫుటిస్తాయి. కానీ, ప్రజలకు విషపూరితమైన వాయువులను వెదజల్లే ఓ కాలుష్య కారక పరిశ్రమకు వ్యతిరేకంగా నిలిచాడనే నెపంతో బలహీనవర్గానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగిని వేధిస్తుండటం పట్ల సర్వత్రా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. బీసీ బోయ కులానికి చెందినవాడు ఉన్నతోద్యోగం చేస్తున్నాడనే అక్కసుతో గిట్టనివారు దుష్ప్రచారానికి ఒడిగట్టడం దుర్మార్గమని స్థానిక ప్రజలు ఆగ్రహిస్తున్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ పట్ల ప్రజాగ్రహం పెల్లుబికిన విషయం విదితమే. గత పది నెలలుగా చుట్టుపక్కల 12 గ్రామాలు ఫ్యాక్టరీ వద్దంటే వద్దంటూ ఉద్యమిస్తున్నారు. ఈయేడు జనవరిలో రిలేదీక్షలు కూడా చేపట్టారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు సందర్భాల్లో వినతులు కూడా అందించారు. చివరకు కాంగ్రెస్ నేతలు, అధికారుల హామీ మేరకు రిలే దీక్షలు విరమించిన ప్రజలు.. ఇటీవల ఫ్యాక్టరీ యాజమాన్యం పనులు పూనుకోవడంతో తీవ్రంగా ప్రతిఘటించారు. మంగళవారం అర్ధరాత్రి తెల్లవారుజామున ప్రైవేటు సైన్యాన్ని రంగంలోకి దింపిన యాజమాన్యం.. కంటైనర్లు, ఫ్యాక్టరీ కోసం సామాగ్రిని అక్కడకు తీసుకొచ్చింది. అదేరోజు విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్దఎత్తున మరోసారి ఆందోళనకు దిగారు. ఫ్యాక్టరీ పెట్టబోమని మాటిచ్చి తప్పారని రైతులంతా మండిపడ్డారు. అయితే ఫ్యాక్టరీ తెచ్చిన ప్రైవేటు సైన్యం గిరిగీసి రావాలని సవాల్ చేయడం, అక్కడ ఏర్పాట్లకు పూనుకోవడంతో మరింత ఆగ్రహించిన ప్రజలు మరుసటి రోజు బుధవారం నాడు ఉదయం ఐదారు గ్రామాల ప్రజలు సుమారు రెండువేల మంది తరలివచ్చారు. ఈ క్రమంలో ఫ్యాక్టరీ ప్రైవేటు సైన్యం ఓ మహిళ తలపై కర్రలతో దాడిచేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రజాగ్రహం పెల్లుబికడంతో అక్కడున్న సామాగ్రిని ధ్వంసం చేసి కంటైనర్‌కు నిప్పుపెట్టారు. మా పల్లెలను పాడుచేసే పరిశ్రమ వద్దంటూ పెద్దఎత్తున నినదించారు. ఈ ఘటన నేపథ్యంలో 40 మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు.. నాగర్‌కర్నూల్ జైల్ సూపరింటెండెంట్ నాగరాజు ప్రజలను ప్రేరేపించాడని ఆయనను ఏ3 నిందితుడిగా చేర్చారు. దొరికిందే అదనుగా బోయ కులానికి చెందినవాడని గిట్టనివారు దుష్ప్రచారం మొదలుపెట్టారు.

**ప్రజాగ్రహం చెబితే వచ్చింది కాదు..!**

పెద్దధన్వాడకు చెందిన జైలర్ నాగరాజు బీసీ బోయ కులానికి చెందినవాడు. అహో రాత్రులు శ్రమించి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాడు. ఎన్నో కష్టాలను అధిగమించి సర్కారు కొలువు పొంది ఊరి ప్రజల మెప్పు పొందాడు. అయితే ఇథనాల్ ఫ్యాక్టరీ విషయంలో ప్రజలను ప్రేరేపించాడని కొన్ని మీడియా సంస్థలు చౌకబారు వార్తలను ప్రచురణ చేయడం, పోలీసులు సైతం అదే కోణంలో ఆయనను నిందితుడిగా చేర్చడం పట్ల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. గత పది నెలలుగా 12 గ్రామాల ప్రజలు పోరాడుతున్నది నిజం కాదా? గ్రామం, గ్రామస్తులపై అభిమానం చూపితే ప్రేరేపించడం ఎలా అవుతుంది? ఎవరో కొందరు వ్యక్తులు చెబితే ఇంత పెద్దఎత్తున ప్రజాగ్రహం వస్తుందా అని ప్రశ్నిస్తున్నారు. ఊరిలో పుట్టిపెరిగి, విధి నిర్వహణలో నిబద్ధత, నిక్కచ్చిగా ఉండే నాగరాజుపై లేనిపోని అబాంఢాలు మోపితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు. ప్రజలపై మొదట యుద్ధం ప్రకటించి, ప్రైవేటు సైన్యాన్ని తీసుకొచ్చిన యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నాగరాజు విషయంలో పోలీసులు పునరాలోచన చేసి ఆయనపై కేసు ఎత్తివేయాలని, ఒకవేళ ఆయనపై చర్యలు చేపడితే ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.



## ఆందోళనలో పాల్గొనని వారిపై కేసులా?

- జిల్లా ఎస్పీ విచారణ చేపట్టాలి : ఎమ్మార్పీఎస్

**రాజోలి, జూన్ 7 (జనంసాక్షి) :** పెద్దధన్వాడలో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గత పది నెలలుగా 12 గ్రామాల ప్రజలు పోరాడూనే ఉన్నారని, ఎన్నో సంఘాలు, ప్రజాప్రతినిధులు మద్దతుగా నిలిచారని ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ ఐజ రాజు మాదిగ తెలిపారు. అయితే అధికారుల మాటను కాదని ఫ్యాక్టరీ యాజమాన్యం పనులు చేపట్టిందని, దీనివెనుక కుట్రదారులు ఎవరో తేల్చాలని డిమాండ్ చేశారు. స్థానిక నాయకులు ప్రజల పక్షాన ఉంటే సీఎంను కలిసి సమస్యను ఎందుకు వివరించలేదని ప్రశ్నించారు. ఆందోళనలో పాల్గొనని వారిపై, ప్రభుత్వ ఉద్యోగిపై కేసు నమోదు చేయడమేంటని ప్రశ్నించారు. పనులు చేయబోమని చెప్పి ప్రారంభించడంతోనే ఈ ఘటన చోటుచేసుకుందని, అమాయక రైతులపై కేసులు పెట్టి జైలు పంపారని అన్నారు. రాత్రికి రాత్రే ప్రైవేటు సైన్యంతో దిగడం దేనికి సంకేతమని నిలదీశారు. అసలు ఈ ఘటనకు కారణమైన కుట్రదారులను తేల్చాలని, జిల్లా ఎస్పీ కూడా విచారణ చేపట్టాలని కోరారు. ప్రజలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, ఫ్యాక్టరీ నిలుపుదల చేసేలా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బండారి ఏసన్న మాదిగ, బిఎస్పీ నాయకులు బండారి ఎస్ రాజు, ఐజ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు సుందర్ రాజు మాదిగ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370